




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY — నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 06 ఆదివారం | జులై 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 291

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







## టెక్సాస్‌కు భారీ వర్షాల షాక్..



◆ 24 మంది దుర్మరణం
◆ మరో 20 మందికి పైనే బాలికలు గల్లంతు

2


## ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు



◆ ట్రేడ్ డీల్‌పై రాహుల్ గాంధీ విమర్శ
◆ ట్రంప్ విధించిన అదనపు సుంకాలు - భారత్‌పై ప్రభావం

3

## ఆపరేషన్ సిందూర్ పాక్‌కు రెండు దేశాల సాయం



- ఆర్మీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్
- భారత సైన్యం ముగ్గురు శత్రువులతో పోరాడింది

3

## సుంకాలపై ట్రంప్ సంతకం..



ఆ 12 దేశాల జాబితాలో భారత్ ఉందా?

2


## అమరావతికి మరో 20 వేల ఎకరాలు



సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్
సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం

2

## మైసూరులో ప్రేమోన్మాది ఘాతుకం



యువతి మృతి

ప్రేమను నిరాకరించిందని యువతిపై కత్తితో దాడి రక్తపు మడుగులో పడివున్న యువతికి తాళి కట్టి సెల్ఫీ

2

# ఇక రోజుకు 10 గంటల పని

- ఉద్యోగుల పనివేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది
- ఉద్యోగులు రోజుకు 10 గంటల వరకు పని చేయవచ్చని ప్రభుత్వం స్పష్టం
- వారానికి 48 గంటల పని పరిమితిని మించరాదని నిబంధన
- 6 గం. పని తర్వాత అరగంట విరామం తప్పనిసరి
- ఓటీ చెల్లింపులు తప్పనిసరి అని ప్రభుత్వం ఆదేశం
- ఒక రోజులో 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని నిబంధన

2



**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వాణిజ్య సంస్థల ఉద్యోగుల పనివేళలను సవరిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం.. ఉద్యోగులు రోజుకు పది గంటల వరకు పని చేసేందుకు అనుమతించబడతారు. అయితే వారంలో మొత్తం పనివేళలు 48 గంటలు మించకూడదని కూడా పేర్కొన్నారు. వారం పరిమితిని దాటినట్లయితే.. యాజమాన్యాలు తప్పనిసరిగా ఉద్యోగులకు ఓవర్‌టైమ్ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

ఇది ఉద్యోగుల శ్రమకు తగిన ప్రతిఫలం లభించేలా చూస్తుంది. అంతేకాకుండా.. రోజులో ఆరు గంటల పని తర్వాత కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వడం తప్పనిసరిగా పేర్కొన్నారు. విశ్రాంతి సమయంతో కలిపి, ఒక ఉద్యోగిని పన్నెండు గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలు ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వారి పని జీవిత సమతుల్యతకు భరోసా కల్పిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పనివేళల సవరణ, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా వచ్చింది. ఇది పెట్టుబడులను ఆకర్షించడానికి, వ్యాపార విస్తరణకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి దోహదపడుతుంది. గతంలో.. పనివేళలపై ఉన్న కొన్ని కఠిన నిబంధనలు వ్యాపారాలకు ఇబ్బందికరంగా మారేవని, ఈ సవరణల ద్వారా ఆ అడ్డంకులు తొలగిపోతాయని వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి. కార్మికుల ప్రయోజనాల కోసం..

అయితే.. ఈ మార్పులు ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించకుండా, వారి శ్రేయస్సును కాపాడేలా పటిష్టమైన

# పేదలకు ఇళ్ల పంపిణీ ముహూర్తం ఖరారు

- శ్రావణ మాసంలో గృహప్రవేశాలకు ప్రభుత్వం సిద్ధం
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం
- 3 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా
- ఒక్కో ఇంటికి 1.5 లక్షల కేంద్ర సహాయం
- ఉపాధి హామీ కింద అదనంగా రూ.30,000
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.1,000 అదనపు మద్దతు
- ఎస్సీ, బీసీ, ఎస్టీ, గిరిజనులకు అదనపు ఆర్థిక సహాయం

2



**అమరావతి-నవభూమి ప్రతినిధి**

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్ల మంజూరు కు ముహూర్తం ఖరారు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పేదల ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించింది. ఇందుకు సంబంధించి అధికారులకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. పంపిణీ ముహూర్తం లోగా లక్ష్యంగా మేరకు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించింది. దీంతో, సుదీర్ఘ కాలంగా వేచి చూస్తున్న లబ్ధిదారులు గృహప్రవేశాలు చేయనున్నారు శ్రావణ మాసంలో ఏపీ ప్రభుత్వం పేదలకు వచ్చే శ్రావణ మాసంలో పేదలతో గృహప్రవేశాలు చేయించాలని నిర్ణ యించింది. సీఎం చంద్రబాబు పేదల ఇళ్లను ప్రారంభించనున్నారు. అప్పటిలోగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఎన్నికల సమయం లో పేదలకు ఇంటి నిర్మాణం పైన ప్రభుత్వం హామీ ఇచ్చింది. గత 13 నెలల్లో 2.30 లక్షల గృహనిర్మాణాలు పూర్తయ్యాయి. రూఫ్‌స్థాయిలో 87,000 ఇళ్లు ఉన్నాయి. లింటెల్ స్థాయిలో 1.2 లక్షల ఇళ్లు ఉండగా, బేస్‌మెంట్‌స్థాయిలో ఏమో 50,000 ఇళ్లు ఉన్నాయి. మిగతా వాటికి పునాదు లు కూడా వేయలేదు. వాటిని కూడా పూర్తి చేయించడానికి అధికారులు ప్రణాళిక రూపొందించారు. దీంతో, ఇప్పుడు ముహూర్తం ఖరారు చేయటంతో అధికారులు నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు. ఒక్కో ఇంటి కోసం కేంద్ర ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణం కోసం ఒక్కో ఇంటికి రూ. 1.50 లక్షల చొప్పున అంది ది. గ్రామీణ ప్రాంతాల్లో వారికి ఉపాధి హామీ పథకం కింద మరో రూ. 30 వేలు ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 1000 చెల్లిస్తోంది. ఇదికాకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, బీసీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, ఆదివాసీ గిరిజను రూ.లక్ష అదనపు సహాయం అందిస్తున్నారు. ఇప్పటికే సుమారుగా లక్ష మంది

# టీజీఆర్టీసీలో కొత్త నియామకాలు

- మంత్రి పొన్నం కీలక ప్రకటన
- మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆర్టీసీకి జీవం
- పెరిగిన రద్దీకి కొత్త బస్సుల కొనుగోలు
- ఉచిత ప్రయాణం మహిళల సాధికారతకు చిహ్నం
- 200 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణించిన రికార్డు
- డ్రైవర్లు, కండక్టర్ల సేవలు కీలకమని మంత్రి ప్రశంస

2



**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

తెలంగాణలో తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) టీజీఆర్టీసీకి కొత్త జీవం పోసిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. మంత్రి సీతక్కతో కలిసి 151 మండల మహిళా సంఘాల గ్రూప్‌లకు (అద్దె బస్సుల యజమానులకు) రూ. 1.05 కోట్ల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించిన తర్వాత రాష్ట్రంలోని మహిళలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇది మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం వేస్తున్న కీలక అడుగు అని చెప్పారు. చేతి గుర్తుకు ఓటేసినందుకు మహిళలు చెయ్యెత్తితే చాలు ఆర్టీసీ బస్సు ఆపుతున్నారని అన్నారు. తాము సగౌరవంగా బస్సెక్కుతున్నామని మహిళలు చెబుతున్నారని పొన్నం గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని.. ఈ పథకం వల్ల ఆర్టీసీ మరోసారి బతికిందని పొన్నం

# ఆ 9 మంది ఏమైనట్లు?

- సిగాచీ పేలుడులో మృతుల సంఖ్య 39కి చేరిక
- 9 మంది ఆచూకీ లభించక 5రోజులు దాటింది
- శిథిలాల తొలగింపు చివరి దశకు చేరింది
- 11 మంది డీఎన్ఏ పరీక్షల కోసం ఎదురుచూపులు
- పరస్పర విరుద్ధ ప్రకటనలతో బాధిత కుటుంబాల్లో కలవరం
- ప్రభుత్వం హైలెవెల్ కమిటీతో పరిశీలన
- అధికారుల నిర్లక్ష్యంపై విచారణకు డిమాండ్

2



**సంగారెడ్డి -నవభూమి బ్యూరో**

: సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన భారీ పేలుడు ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 39కి చేరింది. మహారాష్ట్రకు చెందిన భీమ్‌రావు పటాన్‌చెరులోని ధ్రువ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం ప్రాణాలు విడిచారు. ఇప్పటి వరకు 34 మంది మృతదేహాలను మాత్రమే గుర్తించారు. మరో ఐదుగురి డెడ్?బాడీలు గుర్తించాల్సి ఉంది.

# ఏపీకి వర్షాలపై మేఘ సందేశం

- నైరుతి రుతుపవనాలతో ఏపీకి భారీ వర్ష సూచన
- అరేబియా సముద్రం నుండి బంగాళాఖాతం దాకా ద్రోణి ప్రభావం
- ఉత్తర గుజరాత్ నుంచి గంగా తీరాల వరకు ఉపరితల ఆవర్తనం
- ఉత్తర కోస్తా, యానంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో వర్షాల హెచ్చరిక
- పార్వతీపురం, అల్లూరి, తూర్పు గోదావరి జిల్లాల్లో జల్లులు
- రాయలసీమలో ఉరుములు మెరుపులతో వర్ష సూచన

2



**అమరావతి-నవభూమి ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో నైరుతి రుతుపవనాలకి తోడు ఈశాన్య అరేబియా సముద్రం నుండి వాయువ్య బంగాళాఖాతం వరకు ద్రోణి విస్తరించి ఉండటంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం ఉత్తర గుజరాత్ నుంచి పశ్చిమ బెంగాల్ గంగా తీరంలోని ఉత్తర ప్రాంతాల మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాలు కురుస్తున్నాయి.

ఏపీలో వర్షాలు..మధ్యప్రదేశ్, ఛత్తీస్గడ్, జార?ండ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ద్రోణి విస్తరించి కొనసాగుతున్న నేపథ్యంలో ఉత్తర కోస్తా, యానంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం

# జపాన్‌లో భారీ భూకంపం

- సౌత్ వెస్టర్న్ జపాన్‌లో ప్రకంపనలు, సునామీ ప్రమాదం లేదన్న అధికారులు
- టోకారా దీవులు తరచూ భూకంపాలకు కేంద్రంగా మారిన ప్రాంతం
- జపాన్ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తోన్న బాబా వంగా జోస్యం

2




**టోక్యో -నవభూమి ప్రతినిధి**

జపాన్‌లోని టోకారా దీవుల్లో భారీ భూకంపం సంభవించింది. శనివారంన 5.3 తీవ్రతతో ఈ భూకంపం నమోదైంది. భూకంపం ధాటికి సౌత్ వెస్టర్న్ జపాన్ లో ప్రకంపనలు సంభవించాయి. జపాన్ లోని టోకారో దీవులు గత కొద్ది రోజులుగా భూకంపాలను నిలయంగా మారాయి. ఈ ప్రాంతాల్లో తరచూ భూకంపాలు వస్తుంటాయి. తాజాగా మరోసారి జులై 5 ఉదయం ఈ దీవుల్లో భూకంపం సంభవించింది. బాబా వంగా పేరుతో ఫేమస్ అయిన రియో టాట్సుకి అంచనా జపాన్ వాసులను భయబ్రాంతులకుగురిచేస్తోంది. బాబా వెంగా రాసిన 'ది ఫ్యూచర్ ఐ సా' పుస్తకంలో జపాన్ దేశంలో జూలై నెలలో భారీ విపత్తు సంభవిస్తుందని.. భూకంపాలు, వరదలు విజృంభిస్తాయని పేర్కొంది. ఈ విధ్వంసం కారణంగా చాలా పెద్ద మార్పులు సంభవిస్తాయని పుస్తకంలో ఉంది. దీంతో జపాన్ ప్రజలు జులై 5 అంటేనే భయంతో వణికిపోతున్నారు. ఈ క్రమంలో ఇదే రోజు జపాన్ లో భూకంపం

# నీరవ్ మోదీ సోదరుడు నేహాల్ మోదీ అమెరికాలో అరెస్ట్?

- ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసుతో అరెస్ట్
- పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కాంలో నేహాల్ కీలక నిందితుడు
- నీరవ్ మోదీ ఆస్తుల స్వాధీనం చేసిన ఈడీ
- నీరవ్ మోదీ బ్రిటన్‌లో అరెస్ట్, అప్పగింత దశలో
- నేహాల్ మోదీ కేసు తదుపరి విచారణ జూలై 17

2



**అమెరికా-నవభూమి ప్రతినిధి**

పంజాబ్ నేషనల్ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడు వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ సోదరుడు నేహాల్ దీపక్ మోదీ అరెస్ట్ అయ్యాడు. అమెరికాలో అతడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విజ్ఞప్తి మేరకు ఇంటర్ పోల్ జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసు ఆధారంగా నేహల్ మోదీని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. డైమండ్ వ్యాపారి నీరవ్‌మోదీకి బిగ్ షాక్ తగిలింది. అతని తమ్ముడు నేహల్ దీపక్ మోదీని అమెరికాలో పోలీసులు అరెస్ట్ చేశారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విజ్ఞప్తి మేరకు ఇంటర్ పోల్ జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసుల ఆధారంగా నేహల్ మోదీని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. భారత్‌లో జరిగిన అతిపెద్ద బ్యాంకింగ్ స్కాంలో ఒకటిగా పీఎన్‌బి స్కామ్ ఉంది. ఈ కేసులో నేహాల్ మోదీ కీలక నిందితుడిగా ఉన్నాడు. బెల్జియం పౌరుడైన నేహాల్ మోదీ

# తెలంగాణ ప్రభుత్వం భారీ శుభవార్త

- త్వరలోనే వారికి రూ. 6 వేల పెన్షన్
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో దూసుకెళ్తోంది
- అర్హులైన కవులు, కళాకారులకు రూ.6 వేల పెన్షన్ హామీ
- ఉద్యమంలో పాల్గొన్న కళాకారుల సేవలకు గుర్తింపు
- జూపల్లి కృష్ణారావు కీలక ప్రకటన

2



**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తూ వస్తోంది. అయితే రాష్ట్రంలో అర్హులైన కవులు, కళాకారులకు రూ. 6వేలు పింఛన్ అందిస్తామని తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయంతెలిసిందే. అయితే తాజాగా ఈ విషయంపై రాష్ట్ర సర్కార్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లు. ఉద్యమ సమయంలో ఎంతోమంది కవులు, కళాకారులు తెలంగాణ సంస్కృతిని తమ ఆట, పాటలతో ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ క్రమంలో అలాంటి

# సీతక్కకు బెదిరింపు లేఖ.. మావోయిస్టుల కొత్త ట్విస్ట్!

నవ వార్త





**హైదరాబాద్-నవభూమి:**రాష్ట్ర మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ కొన్ని రోజుల క్రితం విడుదలైన మావోయిస్టుల లేఖ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన విషయం విదితమే. అయితే, ఈ వ్యవహారంలో తాజాగా కీలక మలుపు చోటుచేసుకుంది.

ఆ లేఖను తాము విడుదల చేయలేదని మావోయిస్టు పార్టీయే స్వయంగా ప్రకటించింది.

వారం క్రితం మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టుల పేరుతో ఒక లేఖ వెలుగులోకి వచ్చింది. ఇది మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ప్రచారమైంది. ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమైంది. అయితే, ఈ లేఖపై మొదటి నుంచి కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో మావోయిస్టు పార్టీయే దీనిపై స్పష్టత ఇచ్చింది.

సీతక్కను ఉద్దేశించి తాము ఎలాంటి లేఖ రాయలేదని తేల్చిచెబుతూ మావోయిస్టు పార్టీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీయే స్వయంగా ఖండించడంతో ఆ మొదటి లేఖను ఎవరు సృష్టించారు? వారి ఉద్దేశం ఏంటి? అనే దానిపై చర్చ జరుగుతోంది.

## టెక్సాస్‌కు భారీ వర్షాల షాక్.. 24 మంది దుర్మరణం



**వాషింగ్టన్‌డిసి-నవభూమి:** ప్రపంచాన్ని తన చెప్పు చేతుల్లో పెట్టుకున్నట్లుగా.. తరచూ పరిమితుల పేరుతో ఒక ఆట ఆడుకుంటున్న అగ్రరాజ్యం అమెరికాకు అడ్డే లేదన్నట్లుగా పరిస్థితులు ఉంటాయి. అయితే.. ఆ కొరతను ప్రకృతి తీర్చేస్తుంటుంది. అప్పుడప్పుడు ఆ దేశానికి ప్రకృతి విసిరే సవాళ్లకు ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉంటుంది. ఆ మధ్యలో కార్చిచ్చు ఎంతలా ఇబ్బంది పెట్టిందో తెలిసిందే. కట్ చేస్తే.. తాజాగా టెక్సాస్ రాష్ట్రాన్ని మాయదారి వర్షాలు ముంచెత్తుతున్నాయి భారీగా కురుస్తున్న వర్షాలకు ఆ రాష్ట్రం ఆగమాగం అవుతోంది. వర్షాల కారణంగా ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోతే.. మరో 20 మందికి పైనే బాలికలు గల్లంతైన వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. వీరిని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో టెక్సాస్ లోని హంట్ ప్రాంతంలో గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ఇళ్లు వరద నీటిలో మునిగిపోయాయి. రోడ్ల మీదకు పెద్ద ఎత్తున వరద నీరు చేరటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరదలతో చిక్కుకుపోయిన దాదాపు 200 మందిని సేవ్ చేశారు. ఇదిలా ఉంటే గ్వాడాలుపే నదీ తీరంలో ఒక ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్ లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. దీనికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనూహ్య వరదల కారణంగా 25 మంది వరకు బాలికలు మిస్ అయినట్లుగా అధికారులు గుర్తించారు. దీంతో వీరి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వీరి ఆచూకీ కోసం సోషల్ మీడియాలోనూ పెద్ద డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అధికారులు పడవలు.. హెలికాఫ్టర్లను రంగంలోకి దించారు. వీరి ఆచూకీ కోసం పెద్ద ఎత్తున సహాయక టీంలను ఏర్పాటు చేశారు. అయినా ఇప్పటికి సానుకూల ఫలితం ఏదీ వెలువడలేదు.

## సుంకాలపై ట్రంప్ సంతకం..



### ఆ 12 దేశాల జాబితాలో భారత్ ?

**వాషింగ్టన్‌డిసి-నవభూమి ప్రతినిధి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. సుమారు 12 దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై కొత్తగా సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన లేఖలపై ఆయన సంతకాలు చేశారు. దీంతో ఆ జాబితాలో భారత్ ఉందా లేదా అనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు.ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. "నేను కొన్ని లేఖలపై సంతకాలు చేశాను. అవి సోమవారం వెల్లడవుతాయి. బహుశా 12 దేశాలకు వేర్వేరు మొత్తాల్లో డబ్బు, వేర్వేరు సుంకాలు ఉంటాయి" అని తెలిపారు. ఆయా దేశాల పేర్లను మాత్రం ఆయన సోమవారమే వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఈ కొత్త సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రావచ్చని, కొన్ని దేశాలపై ఇది 70 శాతం వరకు కూడా ఉండే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.మరోవైపు అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు వెళ్లిన భారత ఉన్నతస్థాయి అధికారుల బృందం చర్చలు ముగించుకుని వెనక్కి వచ్చింది. అమెరికా కోరుతున్న వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల మార్కెట్ ప్రవేశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. భారత ప్రతినిధి బృందానికి ముఖ్య సంధానకర్త రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహించారు.జులై 9లోగా సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు ఇరు దేశాల మధ్య రాజకీయ స్థాయిలో చివరి నిమిషంలో ఒప్పందం కుదరవచ్చని ఇంకా ఆశలు మిగిలే ఉన్నాయి. అయితే, ఏ గడువుకూ లోబడి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోమని భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ ఇప్పటికే స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యత అని ఆయన తేల్చిచెప్పారు.అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో విస్తృత మార్కెట్ కల్పించాలన్నది ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ అంశం దేశంలోని చిన్న రైతుల జీవనోపాధితో ముడిపడి ఉండటంతో భారత్ దీనిని సున్నితమైన విషయంగా పరిగణిస్తోంది. అదే సమయంలో భారత్ నుంచి ఎగుమతయ్యే టెక్స్‌టైల్స్, లెదర్, పాదరక్షలు వంటి వాటిపై సుంకాల రాయితీలు కోరుతోంది. దీంతో జులై 9 గడువు సమీపిస్తున్న వేళ ఏం జరగనుందనేది ఆసక్తికరంగా మారింది.


## అమరావతికి మరో 20 వేల ఎకరాలు... సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

**అమరావతి-నవభూమి:** రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు.అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు.కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు.

## బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చనివారు..

# పార్టీని వీడినా నష్టం లేదు

**పరోక్షంగా రాజాసింగ్ రాజీనామాను ప్రస్తావించిన రామచంద్రరావు**



**హైదరాబాద్-నవభూమి:** బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు ఆయన చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు.

**రాజాసింగ్‌ను వదిలించుకోనున్న బీజేపీ!?**

పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు తెలిసింది.పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు 'నమస్తే తెలంగాణ'తో ధ్రువీకరించారు.

**గోషామహల్‌లో కూడా ఉప ఎన్నిక?**

ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తో పాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజక వర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

## హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**హైదరాబాద్-నవభూమి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నందీనగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. రొటీన్ హెల్త్ చెకప్‌లో భాగంగా గురువారం సాయంత్రం (ఈ నెల 3న) కేసీఆర్ యశోదా హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. బ్లడ్ షుగర్, సోడియం లెవెల్స్ మానిటర్ చేయడం కోసం ఒకటి, రెండు రోజులు హాస్పిటల్‌లో చేరాల్సిందిగా డాక్టర్లు సూచించారు. ఆరోగ్యపరంగా కేసీఆర్‌కు పెద్దగా ఇబ్బందులేమీ లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల అనంతరం శనివారం ఉదయం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు.'కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన నీటి వాటాపై నేను త్వరలోనే స్పందిస్త.. ప్రజల ముందు వాస్తవాలను పెడుత' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. స్వల్ప అస్వస్థతతో సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో చేరిన కేసీఆర్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. శుక్రవారం తనను కలిసేందుకు వచ్చిన పార్టీ ముఖ్యనేతలతో మాట్లాడారు. ఉదయం, సాయంత్రం పార్టీ నేతలతో ముచ్చటించారు. దవాఖానలో ఉన్నా తనను కలవడానికి వచ్చిన నేతలతో రాష్ట్ర ప్రజలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపైనే ఆయన చర్చించడం గమనార్హం. ముఖ్యంగా రైతుల గురించి ఎక్కువ సమయం నేతలతో మాట్లాడారు.పలకరించేందుకు వచ్చిన నేతలతో కేసీఆర్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో పంటలెట్ల ఉన్నయి? వానలు పడుతున్నాయా? నీళ్లు అందుతున్నాయా?' అంటూ విచారించారు. యూరియా అందడం లేదని చాలాచోట్ల రైతులు చెప్తున్నారని పలువురు నేతలు కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. అనేక ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం దాదాపు చేతులెత్తేసిందని నేతలు తమ తమ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితుల గురించి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఏనాడూ ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి రాలేదని రైతులే చెప్తున్నారని, ఈసారి విత్తనాలు, ఎరువుల కొరత తీవ్రంగా ఉన్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని కొంత మంది నేతలు చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా గురించి ప్రభుత్వం చేస్తున్న వితండ, అర్థం, పర్థంలేని వాదన గురించి చర్చకు రాగా దీనిపై త్వరలోనే తాను స్పందిస్తానని, ప్రజల ముందు వాస్తవాలను పెడ్తానని కేసీఆర్ చెప్పారు. తెలంగాణ ఉద్యమం, కొత్త రాష్ట్రం ఏర్పాటు.. తర్వాత ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లు వంటివాటిని నాయకుల వద్ద కేసీఆర్ గుర్తు చేశారు.

# ఆ 9 మంది ఏమైనట్లు?

**(1వపేజీ తరువాయి)**పలు హాస్పిటల్స్?లో మరో 22 మంది చికిత్స పొందుతున్నారు. అయితే, గల్లంతైన 9 మంది ఆచూకీ ఐదు రోజులు గడిచినప్పటికీ ఇప్పటికీ లభించలేదు. ఈ పరిణామం బాధిత కుటుంబాల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది.చివరి దశకు శిథిలాల తొలగింపు ప్రక్రియ : శిథిలాల తొలగింపు ప్రక్రియ చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో తమ వారు ఎక్కడంటూ బాధిత కుటుంబ సభ్యులు ఇప్పటికీ అధికారులను వేడుకుంటున్నారు. శుక్రవారం అక్కడకు వచ్చిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కాళ్లపై పడ్డారు. వారిలో (బాధిత కుటుంబ సభ్యులు) రోజురోజుకూ ఆశలు సన్నగిల్లుతున్నాయి. బ్లడ్? శాంపిల్స్?ను అందించిన 11 మంది డీఎన్ఏ పరీక్షల ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు సహాయక చర్యలపై వస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనలు బాధితులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రక్రియ ముగిసిందని పోలీస్ శాఖ సోషల్ మీడియాలో ప్రకటించగా, రెవెన్యూ అధికారులు మాత్రం ఆపరేషన్ కొనసాగుతోందని పేర్కొనడం గమనార్హం.దుర్ఘటనకు కారణాలను తెలుసుకునేందుకు శుక్రవారం ప్రభుత్వ సీఎస్? రామకృష్ణారావు నేతృత్వంలోని హైలెవల్ కమిటీ పరిశ్రమను పరిశీలించింది. కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు సైతం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. 'పేలుడు జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారాన్ని ప్రకటించినప్పటికీ, ఇంతటితో సరిపెట్టకుండా 39 మంది కార్మికుల ప్రాణాలు పోవడానికి కారకులెవరో తేల్చాలి. తనిఖీల సందర్భంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికార యంత్రాంగంపైనా చర్యలు చేపట్టాలి' అని ఆయన డిమాండ్ చేశారు.వలస కార్మికుల మృతదేహాలకు కనీస గౌరవం ఇవ్వరా? : సిగాచీ ఇండస్ట్రీ ప్రమాదంలో చనిపోయిన కార్మికుల మృతదేహాలను అట్టపెట్టెల్లో తరలించడం దారుణమని బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పరాయి రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రానికి వచ్చి, చనిపోయిన వలస కార్మికుల మృతదేహాలకు కనీస గౌరవం ఇవ్వలేరా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కొవిడ్ సమయంలో దేశంలోని ఏ రాష్ట్రం కూడా వలస కార్మికులను పట్టించుకోకపోతే, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వాళ్లను అక్కున చేర్చుకున్నారని కేటీఆర్? గుర్తుచేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుడు తర్వాత సర్కారు తక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందని దుయ్యబట్టారు. ప్రమాద ఘటన జరిగినప్పుడు ఎంత మంది కార్మికులు పని చేస్తున్నారన్న దానిపై కచ్చితమైన సమాచారం లేదని కేటీఆర్? అన్నారు.తప్పుడు ప్రచారం వద్దు! : సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనా స్థలం నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం సేకరించిన నమూనాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది సరికాదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు. అవి మృతదేహాలతో కూడిన బాక్సులు కాదని, కేవలం పరీక్షల కోసం సేకరించిన శాంపిల్స్? ప్యాక్ చేసిన బాక్సులని మంత్రి వివరణ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యుల మనోభావాలను గౌరవిస్తూ, మృతదేహాల అప్పగింతలో అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆయన వెల్లడించారు. ఘటనా స్థలంలో దొరికిన ప్రతి మృతదేహం, శరీర భాగాల నుంచి శాంపిళ్లను సేకరించి, వాటిని పరీక్షల నిమిత్తం నగరంలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తున్నారని, పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్?లో మృతదేహాలను ఫ్రీజర్లలో భద్రపరిచి, డీఎన్ఏ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నట్లుగా రాజనర్సింహ వివరించారు. రూ.కోటి పరిహారాన్ని కంపెనీ అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం భారీ శుభవార్త

**(1వపేజీ తరువాయి)**కళాకారులను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే విష యంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక విషయాలు వెల్లడిం చారు. తెలంగాణలోని కవులు, కళాకారులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉంద న్నారు.తెలంగాణ ఉద్యమంలో తమ ఆట, పాటలతో రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు చాటి చెప్పిన కవులు, కళాకారులకు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. వారి సంక్షేమానికి ప్రభు త్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అర్హులైన వృద్ధ కళాకారులకు పెన్షన్ లు ఇచ్చి ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు.అన్నారు. అర్హులైన కళాకారులందరికీ రూ.6 వేల చొప్పున పెన్షన్ ఇచ్చే అంశాన్ని సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలి పారు.తమకు పింఛన్ తో పాటు ఆరోగ్య బీమా సదుపాయం, ప్రత్యేక హెల్త్ కార్డులు,గుర్తింపు కార్డులు జారీ చేయాలని కళాకారులు తాజాగా మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి విజ్ఞప్తి చేయడం తో ఆయన ఈ విషయంపై పాజిటివ్ గా స్పందించారు. ఈ మేరకు అర్హులైన వృద్ధ కళాకారు లందరికీ పింఛన్లు ఇచ్చే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. ఇదే విషయంపై ముఖ్య మంత్రితో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. కళా రంగానికి, కళాకారులకు తమ ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్ కార్యాలయంలోనే మహిళపై అత్యాచారం

**ఆగ్రా-నవభూమి:**ఆస్తి గొడవల పరిష్కారం కోసం ఓ మహిళకు ఎదురైన దారుణ అనుభవం కలచివేస్తోంది. తన సోదరుడితో ఉన్న ఆస్తి వివాదం విషయంలో న్యాయం పొందాలని భావించిన బాధితు రాలు, అడ్వకేట్ జలాలుద్దీన్‌ను ఆశ్రయిం చింది. కేసు విన్న జలాలుద్దీన్, కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆమె కొంత ధైర్యం తెచ్చుకుంది. అయితే, ఈ హామీ వెనుక దాగున్న కుట్రను ఆమె ఊహించలేకపోయింది. న్యాయవాది అప్పటి నుంచి తన ఇంటికి తరచుగా రావడం మొదలుపెట్టాడని, ఒక రోజు ఆరోగ్యం బాలేనప్పుడు బలవంతంగా బయటకు తీసుకెళ్లాడని బాధితురాలు తెలిపింది.

## టీజీఆర్టీసీలో కొత్త నియామకాలు

**(1వపేజీ తరువాయి)**ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే దాదాపు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసిన రికార్డు నమోదు కాబోతుందని తెలిపారు. ఇప్పటివరకు రూ.6500 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం నమోదైందని, ఈ డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని స్పష్టం చేశారు.మహాలక్ష్మి పథకం విజయవంతం కావడం కోసం డ్రైవర్లు, కండక్టర్లు ఎంతో కష్టపడుతున్నారని వారి సేవలను కొనియాడారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల బాట పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని.. కొత్త నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ ఉచిత బస్సులను వాడుకుంటున్నారని, ఇది ఆర్టీసీకి ఆదాయాన్ని పెంచుతుందని అన్నారు. ఈ అంశంపై తెలంగాణ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సంబరాలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పథకం కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదని, మహిళల స్వేచ్ఛకు, ఆర్థిక భద్రతకు ఒక చిహ్నంగా మారిందని పేర్కొన్నారు.

## పేదలకు ఇళ్ల పంపిణీ ముహూర్తం ఖరారు

**(1వపేజీ తరువాయి)**లబ్ధిదారులకు రూ.300 కోట్ల వరకు మంజూరు చేసింది. వారిలో 50 వేల మంది ఇళ్ల నిర్మాణాన్ని పునఃప్రారం చినట్లు అధికారులు గుర్తించారు.ప్రభుత్వం అదనపు సహాయం అందించినప్పటికీ నిర్మాణం ఎందుకు చేపట్టలేదో మిగిలిన వారి నుంచి ఆరా తీస్తున్నారు. నిబంధనలు అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున భూమిని అందించే అంశంపై ఇప్పటికే ప్రభుత్వం మార్గదర్శకాలు ఖరారు చేసింది. కేయించిన ప్లాట్లకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ జారీ చేస్తుందని ఉత్తర్వులో వెల్లడించారు. ఈ కన్వేయన్స్ డీడ్ 10 సంవత్సరాల వ్యవధితో ఫ్రీ హోల్డ్ హక్కులను అందిస్తుందని స్పష్టం చేశారు. జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉచిత ఇళ్ల పట్టా ఇచ్చేలా విధివిధానాలను రూపొందిం రు. ఇంటి పట్టా ఇచ్చిన రెండు సంవత్సరాల లోగా గృహ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. బీపీఎల్ కుటుంబాలకు దిగువ ఉన్నవారికి మాత్రమే ఇంటి స్థలం ఇవ్వనున్నారు.

## ఇక రోజుకు10 గంటలు పని

**(1వపేజీ తరువాయి)**అమలు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. పనివేళల పరిమితి, ఓవర్‌టైమ్ చెల్లింపు, విశ్రాంతి సమయాలపై పారదర్శకత, పర్యవేక్షణ చాలా అవసరం. ఈ నూతన నిబంధనలు తెలంగాణలో పారిశ్రామిక, వాణిజ్య రంగాల వృద్ధికి దోహదపడతాయని, అదే సమయంలో కార్మికుల ప్రయోజనాలను కూడా కాపాడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ సంస్కరణలు రాష్ట్రంలో ఉద్యోగుల హక్కులు, వ్యాపార వృద్ధి మధ్య సమతుల్యతను సాధించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

## జపాన్‌లో భారీ భూకంపం

**(1వపేజీ తరువాయి)**సంభవించడం సర్వత్రా ఆందోళనకరంగా మారింది. జపాన్ లోని టోకారా దీవుల్లో తాజాగా భారీ భూకంపం సంభవించింది. జులై 5, శనివారం రోజున 5.3 తీవ్రతతో ఈ భూకంపం నమోదైంది. భూకంపం ధాటికి సౌత్ వెస్టర్న్ జపాన్ లో ప్రకంపనలు సంభవించాయి. ఈ విషయాన్ని జపాన్ మెటిరియోలాజికల్ ఏజెన్సీ ధ్రువీకరించింది. టొకారో దీవుల్లో ఉదయం 6 గంటల 29 నిమిషాల సమయంలో భూకంపం సంభవించినట్లు తెలిపింది. భూకంపం 20 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతం అయినట్లు అధికారులు వెల్లడించారు. అయితే సునామీ అంచనాలు ఏమీ లేవని తెలిపారు. అయితే బాబా వెంగా చెప్పిన జోస్యం ప్రకారమే 2011లో ఓసారి జపాన్ ను సునామీ ముంచెత్తింది. ఈ ప్రళయంలో భారీ ఆస్తి నష్టంతో పాటు 20 వేల మందికి పైగా ప్రజలు మరణించారు. ఇది జపాన్ చరిత్రలోనే భారీ సునామీగా పేరొందింది. ఈ క్రమంలో తాజాగా జపాన్ ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఇక జూన్ 21 నుంచి ఇప్పటివరకు టొకారో దీవుల్లో 1000 కు పైగా భూకంపాలు సంభవించాయి. జులై 3 న కూడా 5.5 తీవ్రతతో ఈ ప్రాంతంలో భూకంపం సంభవించింది.

## ఏపీకి వర్షాలపై మేఘ సందేశం

**(1వపేజీ తరువాయి)**ఉందని కూడా వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.అయితే నేడు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల మేరకు నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరిసీతారామరాజు, ఏలూరు,తూర్పుగోదావరి జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

రాయలసీమలోనూ వర్షాలు

గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. అంతేకాదు రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం కూడా ఉందని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వాతావరణ శాఖ సూచించింది. ఇక దేశవ్యాప్తంగా రానున్న మూడు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఓటరు జాబితా నుంచి మాజీ ఎమ్మెల్యే పేరు తొలగింపు.. ?

**వేములవాడ-నవభూమి:** తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన చెన్నమనేని రమేష్ తన ఓటు హక్కును కోల్పోయారు. ఆయన భారత పౌరుడు కాదని ఇటీవల హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో అధికారులు ఆయన పేరును వేములవాడ ఓటరు జాబితా నుంచి తొలగించారు.ఈ మేరకు ఎన్నికల అధికారులు చెన్నమనేని రమేష్ నివాసానికి నోటీసులు అంటించారు. ఆయన పౌరసత్వం చెల్లదని, అందువల్ల ఓటరుగా కొనసాగే అర్హత లేదని ఆ నోటీసులో పేర్కొన్నారు. దీనిపై చెన్నమనేని వైపు నుంచి సమాధానం రావాల్సి ఉంది. ఓటరు జాబితాలో పేరు తొలగింపుపై గతంలో: అధికారులు నోటీసులు జారీ చేశారు. సమాధానం రాకపోవడంతో ఓటరు జాబితా నుంచి ఆయన పేరును తొలగించారు.చెన్నమనేని పౌరసత్వంపై ప్రస్తుత వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సుదీర్ఘకాలంగా న్యాయపోరాటం చేసిన విషయం విదితమే. ఈ పోరాటం ఫలితంగానే హైకోర్టు తీర్పు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్
ఆదివారం
06 । జూలై । 2025

# హైస్పీడ్‌లో గోడను ఢీకొన్న బొలెరో.. వరుడితో పాటు 8 మంది మృతి



**సంభల్-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో ఘోర ప్రమాదం జరిగింది. బొలెరో వాహనం ఓ గోడను ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న 8 మంది మరణించారు. వాళ్లు అంతా ఒకే కుటుంబానికి చెందినవారు. పెళ్లి కోసం వెళుతున్న సమయంలో.. అదుపు తప్పి వాహనం గోడను ఢీకొన్నది. మృతుల్లో 24 ఏళ్ల పెళ్లి కుమారుడు ఉన్నాడు. ఉదయం 6.30 ప్రాంతంలో జునావై గ్రామంలో ఘటన చోటుచేసుకున్నది. హై స్పీడ్‌లో వెళ్తున్న వాహనం.. జనతా ఇంటర్ కాలేజీ వద్ద అదుపు తప్పింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ఆ వాహనంలో మొత్తం 10 మంది ఉన్నారు. వధువు సూరజ్ కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. సంభల్‌లోని హర్ గోవిందపూర్ గ్రామం నుంచి వధువుకు చెందిన సిర్తౌల్ గ్రామానికి వెళ్తున్న సమయంలో ఘటన జరిగింది. ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు చికిత్స సమయంలో ప్రాణాలు విడిచారు. ఇద్దరు ప్రయాణికులు ప్రస్తుతం క్రిటికల్ దశలో ఉన్నారు. బొలెరో వాహనంలో సామర్థ్యానికి మించి ప్యాసింజెర్లు ఉన్నారు. జనతా ఇంటర్ కాలేజ్ గోడను ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగినట్లు ఎస్పీ అనూక్ష్ శర్మ తెలిపారు. ప్రమాదం పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. పీఎంవో సోషల్ మీడియా అకౌంట్‌లో సంతాపం తెలిపారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడ్డవారికి 50వేలు ఇవ్వనున్నారు.

## ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..

### యూఎస్-భారత్ ట్రేడ్ డీల్‌పై రాహుల్ గాంధీ విమర్శ



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ లో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ విషయంలో ప్రధాని మోదీ.. అధ్యక్షుడు ట్రంప్ ముందు లొంగిపోతారని వ్యాఖ్యానించారు. 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరు. నా మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోండి' అని రాహుల్ వ్యాఖ్యానించారు. భారత ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం గతంలోనే ప్రకటించింది. అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు. అంతలోపే వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరు దేశాలూ భావిస్తున్నాయి. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది. మధ్యంతర వాణిజ్య ఒప్పందంపైఇరు దేశాలూ తీవ్రంగా చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చలు చివరి దశకు వచ్చినట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. వాణిజ్య ఒప్పందంలో ఇరు దేశాలూ వ్యవసాయం, ఆటోమొబైల్స్, ఇండస్ట్రియల్ గూడ్స్, లేబర్ ఇంటెన్సివ్ ప్రొడక్ట్‌లపైనే ఎక్కువగా దృష్టి పెట్టాయి. దేశంలో అధిక ఉపాధి కల్పించే తమ ఎగుమతులపై సుంకాలను గణనీయంగా తగ్గించాలని భారత్ ప్రతిపాదిస్తోంది. ముఖ్యంగా వస్త్రాలు, పాదరక్షలు, తోలు ఉత్పత్తుల ఎగుమతులపై అర్థవంతమైన రాయితీల కోసం భారత్ ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. వ్యవసాయం, డెయిరీ రంగాల్లోనూ తమ ఉత్పత్తులకు పూర్తిస్థాయి మార్కెట్ ప్రవేశం కల్పించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. కానీ, దేశంలోని గ్రామీణ జీవనోపాధి, ఆహార భద్రత దృష్ట్యా ఈ రెండు కీలక రంగాలను ఒప్పందం పరిధి నుంచి దూరంగా ఉంచాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 9వ తేదీలోగా.. ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఓ కొలిక్కి రానుంది. అయితే, రెండు దేశాలకూ ప్రయోజనకరంగా ఉంటేనే వాణిజ్య ఒప్పందాన్ని భారత్ అంగీకరిస్తుందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వెల్లడించిన విషయం తెలిసిందే.

## కూలిన బొగ్గు గని.. ఒకరు మృతి



**రామ్‌గఢ్-నవభూమి:** రామ్‌గఢ్ జిల్లాలోని కర్మ ప్రాంతంలోని బొగ్గు గనిలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం తెల్లవారుజామున సమయంలో కొందరు స్థానికులు అక్కడ అక్రమంగా బొగ్గు తవ్వకాల్లో పాల్గొన్నట్లు కుజు పోలీస్ అవుట్‌పోస్ట్ ఇన్‌ఛార్జి అశుతోష్ కుమార్ సింగ్ తెలిపారు. ఆ సమయంలో గనిలోని కొంత భాగం కుప్పకూలిపోయినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. చాలా మంది చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక, రక్షణ చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## ఒకదానికొకటి ఢీకొన్న ఐదు బస్సులు.. 36 మంది అమర్‌నాథ్ యాత్రికులకు గాయాలు



**చందర్‌కూట్-నవభూమి:** జమ్ము కశ్మీర్ రాంబన్ జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమర్‌నాథ్ యాత్రికులతో వెళ్తున్న ఐదు బస్సులు ఒకదానికొకటి ఢీ కొన్నాయి ఈ ఘటనలో పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అమర్‌నాథ్ యాత్రికులతో శనివారం ఉదయం జమ్ములోని భగవతి నగర్ నుంచి దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాం బేస్ క్యాంప్‌కు దాదాపు ఐదు బస్సులు బయల్దేరాయి. ఈ క్రమంలో జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారి వెంబడి చందర్‌కూట్ సమీపంలోకి రాగానే బస్సులు ఒకదానికొకటి బలంగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో కనీసం 36 మంది అమర్‌నాథ్ యాత్రికులు గాయపడ్డారు. ఓ బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## పెట్రోల్ పంపులో పోలీసును కొట్టిన సిబ్బంది

**సీతామర్హి-నవభూమి:** బీహార్‌లో ఓ పోలీసు ఆఫీసర్‌పై .. పెట్రోల్ పంపు సిబ్బంది చేయిచేసుకున్నది. ఓ వర్కర్‌ను పోలీసు చెంపదెబ్బ కొట్టడంతో గొడవ పెద్దగా మారింది. తన వాహనంలో రూ. 120 పెట్రోల్ పోయాలని పోలీసు అడగ్గా, ఆ వర్కర్ రూ.720 పెట్రోల్ పోశాడు. దీంతో వాగ్వాదం జరిగింది. బీహార్‌లోని సీతామర్హి జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకున్నది. 120 పెట్రోల్ పోయమంటే, వర్కర్ పొరపాటును 720 పెట్రోల్ పోశాడు. ఆ నేపథ్యంలో కోపంతో వర్కర్‌పై పోలీసు చేయి చేసుకున్నాడు. కానీ ఆ తర్వాత జరిగిన ఘటన అతన్ని షాక్‌లోకి నెట్టేసింది. పెట్రోల్ పంపులోని స్టాఫ్ సభ్యులు, మేనేజర్ కలిసి ఆ పోలీసును చితకబాదారు. ఈ ఘటనకు చెందిన దృశ్యాలు సీసీకెమెరాకు చిక్కాయి. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## మొన్నేమో 90 డిగ్రీల బ్రిడ్జి, ఇప్పుడేమో పాములా మెలికలు తిరిగిన వంతెన




**భోపాల్-నవభూమి:** మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నగరం తన మౌలిక సదుపాయాల లోపాలతో మరోసారి వార్తల్లో నిలిచింది. ఇప్పటికే తీవ్ర విమర్శలపాలైన 90 డిగ్రీల వంపున్న ఫ్లైఓవర్ వివాదం సద్దుమణగక ముందే.. ఇప్పుడు అదే రాష్ట్రంలోని మరో నగరంలో నిర్మించిన 'పాము లాంటి వంతెన' (స్నేక్-లైక్ బ్రిడ్జ్) భద్రతా ప్రమాణాలపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది. ముఖ్యంగా ఈ వంతెనపై ఇప్పటికే అనేక ప్రమాదాలు కూడా జరగ్గా.. ప్రజలంతా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ నిర్మాణంలో ఇంజనీరింగ్ లోపాలను కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం సుమారు 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ 'పాము వంతెన' అధికారికంగా సుభాష్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిగా పిలువబడుతోంది. మైదా మిల్లు, ప్రభాత్ పెట్రోల్ పంప్ మధ్య కీలక అనుసంధాన మార్గంగా ఇది పని చేస్తోంది. భోపాల్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులకు కూడా ఇది ఉపయుక్తంగా ఉంది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో సహాయపడినప్పటికీ.. మెలికలు తిరిగిన డిజైన్ కారణంగా వాహనదారులు తక్కువ దూరంలోనే అనేక మలుపులు తిరగాల్సి వస్తోంది. ఈ వింత నిర్మాణ శైలి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వంతెనపై రాత్రిపూట ప్రయాణం చేయడం అత్యంత ప్రమాదకరమని చెబుతున్నారు. వాహనదారులు నెమ్మదిగా వెళ్తున్నప్పటికీ.. మలుపుల వద్ద నియంత్రణ కోల్పోతున్నట్లు వెల్లడిస్తున్నారు. దీని వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. వంతెనపై సరైన డివైడర్లు లేకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణంగా నిలుస్తుట్లు చెబుతున్నారు. ఇటీవల ఎనిమిది గంటల వ్యవధిలోనే రెండు ప్రమాదాలు జరిగాయని నివేదించబడటంతో దీని భద్రతపై ప్రశ్నలు మరింత పెరిగాయి. ఇంతకుముందు భోపాల్‌లో నిర్మించిన 90 డిగ్రీల ఫ్లైఓవర్ కూడా తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఐష్‌బాగ్ రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్‌ను తగ్గించడానికి నిర్మించిన ఈ ఫ్లైఓవర్.. రోజుకు సుమారు మూడు లక్షల మంది ప్రయాణికులకు ప్రయోజనం చేకూర్చింది. అయితే దాని తీవ్రమైన 90 డిగ్రీల మలుపు కూడా ప్రమాదాలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరించారు. తక్కువ స్థలం అందుబాటులో ఉండటం వల్లనే అలాంటి డిజైన్ ఎంచుకోవాల్సి వచ్చిందని, చిన్న వాహనాలను మాత్రమే దానిపై అనుమతిస్తామని అధికారులు గతంలో పేర్కొన్నారు. భోపాల్‌లో వరుసగా ఇలాంటి డిజైన్ లోపాలున్న వంతెనలు నిర్మించడం నగర మౌలిక సదుపాయాల ప్రణాళికపై, ఇంజనీరింగ్ నాణ్యతపై తీవ్ర సందేహాలను లేవనెత్తుతోంది. ప్రజల భద్రతను పణంగా పెట్టి, అసమర్థమైన నిర్మాణాలను చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఈ ప్రమాదకరమైన వంతెనలపై తక్షణమే దృష్టి సారించి, భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఇంజినీర్ల పనితనంపై కూడా విమర్శలు చేస్తున్నారు.

## పొలంలోకి దిగి గొర్రు కొట్టిన ముఖ్యమంత్రి.. నాటు కూడా వేస్తూ



**ఖతిమా-నవభూమి:** అన్నదాతల కష్టాన్ని, త్యాగాన్ని, అంకితభావాన్ని సత్కరిస్తూ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి శనివారం తన స్వంత వ్యవసాయ భూమిలో స్వయంగా వరి నాటు వేశారు. అంతకు ముందే అదే పొలంలోకి కాడెద్దులతో దిగి గొర్రు కొట్టారు. నీళ్లతో ఉన్న బురద భూమిని చదునుగా చేసి ఆపై రైతులతో కలిసి నాటు వేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. వరుస సమావేశాలు, అధికార సమీక్షలతో ఎప్పుడూ బిజీ బిజీగా ఉండే ముఖ్యమంత్రి నేరుగా పొలంలోకి దిగి రైతుగా మారగా.. అంతా ఆశ్చర్య పోతున్నారు. రైతన్నలకు మీరిచ్చిన గౌరవం ఇదంటూ కామెంట్లు చేస్తున్నారు. ఉత్తరాఖండ్ ఖతిమాలోని నగ్రా తెరాయ్ ప్రాంతంలో ఉన్న.. తన సొంత వ్యవసాయ భూమిలో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి ఈ పనులు చేశారు. సామాన్య రైతులు చేసే పద్ధతిలో పనులు చేస్తూ.. వరి నాటారు. కాడెద్దులతో పొలంలోకి దిగి గొర్రు కొట్టి.. ఆపై అక్కడి రైతులతో కలిసి మరీ నాటు వేశారు. అంతకు ముందే.. అక్కడి సంస్కృతి, కట్టుబాట్లను గౌరవిస్తూ సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. ఆపైనే పనులు ప్రారంభించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ధామి మాట్లాడుతూ.. "పొలంలో వరి నాటడం నాకు నా చిన్ననాటి రోజులను గుర్తు చేసింది. ఈ అనుభూతి చాలా గొప్పది" అని తెలిపారు. రైతులు కేవలం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక మాత్రమే కాదని, వారు దేశ సంస్కృతికి, సంప్రదాయాలకు వాహకులని ఆయన నొక్కి చెప్పారు. వారి శ్రమ, నిస్వార్థ సేవకు నివాళులర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం గుర్తు చేశారు. ఆ తర్వాత సీఎం ధామి సంప్రదాయ జానపద కళారూపం "హుడ్కియా బౌల్"లో కూడా పాల్గొన్నారు. ఈ ప్రత్యేకమైన ఆచారంలో.. భక్తి పాటలను హుడ్కీ (ఒక రకమైన డ్రమ్) వాయిస్తూ పాడుతారు. ధామి.. భూమి దేవత అయిన భూమియాకు, వర్షానికి అధిపతి అయిన ఇంద్రుడికి, మేఘాలకు అధిపతి అయిన మేఘ దేవునికి ప్రార్థనలు చేశారు. మంచి వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చేసిన ఈ పనితో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాఖండ్ రైతులు అయితే.. సీఎం ఉత్తరాఖండ్ గ్రామీణ ప్రాముఖ్యతను గుర్తించినట్లుగా భావిస్తున్నారు. ఇది పాలనకు, సామాన్య ప్రజలకు మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌కు సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో.. మారుతున్న రుతుపవన నమూనాలకు అనుగుణంగా ఇలాంటి కార్యక్రమాలు రైతులను ప్రోత్సహిస్తాయని ఆశిస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు ఆ 2 దేశాల సాయం: ఆర్మీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్



**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావారాలని నాశనం చేసింది. ఆ సమయంలో టర్కీ పాకిస్థాన్‌కు బహాటంగానే సాయం చేసింది. దీనిపై భారతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే ఆపరేషన్ సిందూర్‌కి సంబంధించి ఇప్పటికి కూడా ఏదో ఒక వార్త వస్తూనే ఉంటుంది. తాజాగా ఆర్మీ డిప్యూటీ ఛీఫ్ ఆఫ్ స్టాఫ్.. ఆపరేషన్ సిందూర్‌కి సంబంధించి ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ఆసయమంలో పాకిస్థాన్‌కు రెండు దేశాలు సాయం చేశాయని వెల్లడించారు. ఆ వివరాలు..భారత ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ ఆపరేషన్ సిందూర్ గురించి కీలకమైన విషయం వెల్లడించారు. ఢిల్లీలో ఫిక్కీ అనే సంస్థ 'న్యూ ఏజ్ మిలిటరీ టెక్నాలజీస్' గురించి ఒక సెమినార్ నిర్వహించింది. శుక్రవారం జరిగిన ఈ సెమినార్‌లో లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ మాట్లాడారు. ఆ సమయంలో పాకిస్థాన్‌కు రెండు దేశాలు సాయం చేశాయని తెలిపారు. చైనా , టర్కీ ఆయుధాలు ఇచ్చి సహాయం చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. అలానే ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల వద్ద శత్రు దేశాల సమాచారాన్ని టెక్నాలజీ, హ్యూమన్ ఇంటెలిజెన్స్ ద్వారా సేకరించామని ఆయన చెప్పారు. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ.. దీనికి ముందు మొత్తం 21 టార్గెట్లను గుర్తించాం. వాటిలో చివరి క్షణంలో తొమ్మిదింటిని లక్ష్యంగా చేసుకున్నాం అని తెలిపారు. చైనా, టర్కీ దేశాల నుండిచి ఆయుధాలు వచ్చాయని ఆయన తెలిపారు. అంటే, భారత సైన్యం సరిహద్దులో ముగ్గురు శత్రువులతో పోరాడిందని ఆయన చెప్పుకొచ్చారు. భారత్, పాక్ మధ్య ఉన్న సమస్యను చైనా ఒక ప్రయోగశాలలా వాడుకుంటోందని రాహుల్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌తో సంబంధాలను చైనా ప్రయోగాలు చేయడానికి ఒక అవకాశంగా చూస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే చైనా పాక్‌కు అత్యాధునిక ఆయుధాలను పంపుతోంది. ఇతర దేశాల ఆయుధాలపై చైనా తన వెపన్స్‌ని పరీక్షించుకుంటోంది అని ఆయన వివరించారు. భారత్ గురించి పాకిస్థాన్‌కు చైనా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తోందని రాహుల్ సింగ్ తెలిపారు. శాటిలైట్ల ద్వారా భారత సైన్యం కదలికలను చైనా గుర్తించి పాక్‌కు చేరవేస్తోందన్నారు. భారత్‌కు ఇబ్బంది కలిగించడానికి చైనా పాకిస్థాన్‌ను వాడుకుంటోందని ఆయన చెప్పారు. కాబట్టి మనకు బలమైన ఎయిర్ డిఫెన్స్ సిస్టం అవసరమని ఆయన సూచించారు. టర్కీ కూడా పాకిస్థాన్‌కు ఆయుధాలు ఇచ్చి సహాయం చేస్తోందని చెప్పుకొచ్చారు. స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్ స్టిట్యూట్ (సిప్రి) ప్రకారం, చైనా 2015 నుండి పాకిస్థాన్కు రూ.70 వేల కోట్ల విలువైన ఆయుధాలను అమ్మినట్లు తెలిసింది. 2020 నుంచి 2024 మధ్య ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుగా చైనా నిలిచిందని సిప్రి వెల్లడించింది. పాక్ ఆయుధాల్లో 81 శాతం ఆయుధాలు చైనావే అని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ తెలిపారు.

# దలైలామా వారసుడి వివాదం...

## జాగ్రత్తగా ఉండాలంటూ భారత్‌కి చైనా వార్నింగ్!



**న్యూఢిల్లీ-నవభూమి:** దలైలామా వారసుడి ఎంపికపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలను చైనా తీవ్రంగా ఖండించింది. ఈ విషయంలో భారత్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. దలైలామా వారసత్వంపై మూడో వ్యక్తి జోక్యం చేసుకోరాదని రిజిజు స్పష్టం చేశారు. దీనిపై చైనా స్పందిస్తూ టిబెట్ విషయంలో చేసుకున్న ఒప్పందాలను గౌరవించాలని కోరింది. అయితే, మత స్వేచ్ఛను తాము గౌరవిస్తామని భారత్ బదులిచ్చింది. ఈ అంశం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత దిగజార్చే అవకాశం ఉంది.

దలైలామా వారసుడి విషయంలో కేంద్ర మైనారిటీల వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై పొరుగు దేశం చైనా తీవ్రంగా స్పందించింది. దలైలామా వారసత్వంపై భారత మంత్రి వ్యాఖ్యలు తమ స్థిర విధానాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించిన చైనా.. ఈ విషయంలో భారతదేశం జాగ్రత్తగా వ్యవహరించాలని బీజింగ్ హెచ్చరిక జారీ చేసింది. ధర్మశాలలో గురువారం జరిగిన దలైలామా పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడానికి వెళ్లే ముందు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ.. "దలైలామా వారసుడిని ఎవరిని ఎంపిక చేయాలనేది ఆయనకే లేదా బౌద్ధుల సంస్థ గడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకే హక్కు ఉంది. మూడో పక్షం జోక్యం చేసుకోజాలదు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ శుక్రవారం స్పందించారు. "దలైలామా విభజనవాద కార్యకలాపాలకు ప్రతీక. భారత్‌కి ఇది స్పష్టంగా తెలుసుండాలి... టిబెట్ విషయంలో చేసుకున్న ఒప్పందాలను భారత్ గౌరవించాలి. ఇలాంటి వ్యాఖ్యలు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి" అని వ్యాఖ్యానించారు. ఇక, దలైలామా సైతం తన వారసుడు చైనా వెలుపల పుట్టే ఉంటాడని వ్యాఖ్యానించారు. కాగా, చైనా వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ 'మత సంబంధమైన నమ్మకాలు, సంప్రదాయాలపై భారత ప్రభుత్వం ఎలాంటి వ్యాఖ్యలు చేయదు.. భారతదేశం ఎల్లప్పుడూ మత స్వేచ్ఛను గౌరవించింది, గౌరవిస్తూనే ఉంటుంది" అంటూ కౌంటర్ ఇచ్చింది.

**దలైలామా ఏమన్నారు?**

బౌద్ధుల గురువు, 14వ దలైలామా 1959లో చైనా పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి భారత్‌కు ప్రవాసం వచ్చి అప్పటి నుంచి ధర్మశాలలో నివసిస్తున్నారు. ఇటీవల వారసుడి గురించి ఆయన మాట్లాడుతూ.. 'నా మరణానంతరం పునర్జన్మ ద్వారా వచ్చే దలైలామాను గడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టే గుర్తిస్తుంది. ఆ వ్యక్తి చైనా వెలుపల జన్మించవచ్చు' అని అన్నారు. అయితే, చైనా మాత్రం దలైలామా వారసత్వం చైనా చట్టాలు, చారిత్రక సంప్రదాయాలు, బంగారు కలశం ప్రక్రియ ఆధారంగా మాత్రమే నిర్ధారించాలని వాదిస్తోంది. ప్రస్తుత 14వ దలైలామా కూడా అదే ప్రక్రియ ద్వారా నియమితులయ్యారని చెబుతోంది.

**భారత్‌లో దలైలామా పునర్జన్మ**


2020 గల్వాన్ లోయ ఘటన తర్వాత భారత్, చైనాల మధ్య సంబంధాలు దిగజారాయి. కానీ 2024లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సమావేశంలో మోదీ- జిన్‌పింగ్ సమావేశం, తదనంతరం పై స్థాయి చర్చలతో సంబంధాల పునరుద్ధరణకు సుగమం అయ్యింది. ఈ క్రమంలో ఇటీవల ఆరేళ్ల తర్వాత కైలాస మానససరోవర యాత్ర పునఃప్రారంభం చైనా-భారత్ నడుమ ఒక సానుకూల సంకేతం. ఈ క్రమంలోనే దలైలామా వారసుడి ఎంపిక అంశం భారత్-చైనా సంబంధాల్లో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందని సూచిస్తోంది.

## జనాభా సంక్షోభం : మూడో బిడ్డను కంటే రూ.12 లక్షలు



**బీజింగ్-నవభూమి:** ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా పేరొందిన చైనా.. ప్రస్తుతం ఊహించని జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. జనాభా విస్ఫోటకాన్ని నియంత్రించేందుకు దశాబ్దాల క్రితం అమలు చేసిన "వన్ చైల్డ్ పాలసీ" ఇప్పుడు చైనాకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ విధానం వల్ల వృద్ధుల సంఖ్య పెరిగిపోవడం, యువత తగ్గిపోవడం, పనిచేసే వయసున్న ప్రజల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో దేశ ఆర్థిక వ్యవస్థకు పెను ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చైనాలో గత కొన్నేళ్లుగా పెళ్లి చేసుకునే యువత సంఖ్య గణనీయంగా తగ్గింది. ఉద్యోగాల కొరత, పెళ్లి వ్యవస్థ పట్ల నిరాసక్తత, ఆధునిక జీవనశైలిలో వచ్చిన మార్పులు వంటివి యువతను వివాహానికి దూరం చేస్తున్నాయి. దీని ఫలితంగా జననాల రేటు ఆందోళనకరంగా పడిపోయింది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు, 2024 జనవరి 1 తర్వాత పుట్టే శిశువుల సంఖ్యను పెంచేందుకు చైనా ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలను ప్రకటించింది. జనాభా వృద్ధిని ప్రోత్సహించేందుకు చైనా సరికొత్త పథకాలను ప్రవేశపెట్టింది. ప్రతి పుట్టిన శిశువుకు మూడేళ్ల పాటు సంవత్సరానికి 3,600 యువాన్లు (దాదాపు ?43,000) అందించనున్నట్లు ప్రకటించింది. మంగోలియా ప్రాంతంలో అయితే రెండవ బిడ్డకు ?6 లక్షల వరకు .. మూడవ బిడ్డకు ఏకంగా ?12 లక్షల వరకు ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతీయ ప్రభుత్వాలు గృహనిర్మాణ సబ్సిడీలను కూడా అందజేస్తున్నాయి. ఈ స్థితికి కారణం ఏమిటి? గత దశాబ్దాలుగా చైనాలో అమలు చేసిన కఠినమైన కుటుంబ నియంత్రణ విధానాలు, యువతలో పెరుగుతున్న అనిశ్చితి, అధిక నిరుద్యోగం, ఆర్థిక భయాలు.. ఇవన్నీ కలిసి జాతీయ స్థాయిలో జననాల రేటును గణనీయంగా తగ్గించాయి. నిపుణుల అంచనాల ప్రకారం, ఇదే పరిస్థితి కొనసాగితే 2100 నాటికి చైనా జనాభా 80 కోట్లకు తగ్గే అవకాశం ఉంది. ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టాన్ని కలిగించవచ్చు. -వృద్ధుల పెరుగుదల.. యువత తగ్గుదల ప్రభావం జననాల తగ్గుదలతో పాటు వృద్ధుల సంఖ్య అధికమవుతోంది. అదే సమయంలో పనిచేసే వయసు గల జనాభా తగ్గిపోతోంది. ఇది దేశంలోని వ్యవసాయ ఉత్పత్తి, తయారీ పరిశ్రమలు, సేవా రంగాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. శ్రామిక శక్తి కొరత వల్ల ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంది. -కొత్త పథకాలు ఉపయోగపడతాయా? ప్రభుత్వం ఆశలు పెట్టుకున్న ఈ నగదు ప్రోత్సాహకాలు, గృహ సబ్సిడీలు యువతను పెళ్లి చేసుకొని పిల్లలు కనడానికి ఎంతవరకు ప్రోత్సహిస్తాయో కాలమే నిర్ణయించాలి. ఎందుకంటే, ఒక బిడ్డను పెంచడానికి అయ్యే ఖర్చులు, జీవన నాణ్యతపై యువత ఆలోచనలు ఇవన్నీ కూడా ఈ విధానాలపై ప్రభావం చూపవచ్చు. కేవలం నగదు ప్రోత్సాహకాలతో పాటు, ఉద్యోగ భద్రత, మెరుగైన సామాజిక సేవలు, కుటుంబ వ్యవస్థ పట్ల నమ్మకం పెరిగినప్పుడే జనాభా వృద్ధికి సమగ్ర మార్గం ఏర్పడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## బీహార్ బరిలో కేజ్రీవాల్ : బీజేపీ నెత్తిన పాలు పోస్తారా ?



**పాట్నా-నవభూమి:** బీహార్‌లో మరి కొద్ది నెలలలో అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మళ్ళీ గెలవాలని అక్కడ బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి భావిస్తోంది. ఈసారి గెలుపు బీజేపీకి చాలా ముఖ్యం. బీహార్ లో అధిక సంఖ్యలో ఎంపీ సీట్లు ఉన్నాయి. అలాగే ఉత్తరాదిన బీహార్ చాలా కీలకమైన రాష్ట్రం. అక్కడ కనుక ప్రతిపక్షం పాగా వేస్తే 2029 లోక్ సభ ఎన్నికల నాటికి వారి రాజకీయ విస్తరణకు బాటలు పడతాయని బీజేపీ ఆలోచిస్తోంది. అందుకే ఎట్టి పరిస్థితుల్లో అవకాశమే ఇవ్వకూడదని పట్టుదలతో పనిచేస్తోంది. బీజేపీ జేడీయూ ఘట బంధన్ బీహార్ లో బలంగా ఉందని నమ్ముతోంది. మరో వైపు చూస్తే జన సూరజ్ పార్టీతో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అలియాస్ పీకే బరిలో ఉంటున్నారు. ఆయన పార్టీ పోటీ వల్ల ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోతుందని కూడా లెక్క వేసుకుంటోంది. ప్రతీ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో మజ్లిస్ పోటీ చేస్తోంది. ఆ విధంగా ఆ పార్టీ ఇండియా కూటమి ఓట్లను లాగేసుకుంటోంది. దాంతో కూటమికి అది ఇబ్బందిగా మారి ఎన్డీయే భారీగా రాజకీయ లాభం పొందుతోంది. బీహార్ లో చూస్తే ఎక్కువ ముస్లిం డామినేషన్ అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. మరి ఈసారి కూడా మజ్లిస్ సొంతంగా పోటీకి దిగుతుందా అంటే అలా కాదు అని ఆ పార్టీ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెబుతున్నారు. బీజేపీని ఓడించడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన చెబుతున్నారు. అందువల్ల తాము కూటమితో పొత్తులకు వెళ్తామని అంటున్నారు. తమకు బలం ఉన్న సీట్లను ఇండియా కూటమి ఇస్తే కనుక కలసి పోటీ చేసి బీహార్ లో ఎన్ డీయే ప్రభుత్వం రానీయకుండా చేస్తామని శపథమే చేస్తున్నారు. మహారాష్ట్రతో పాటు చాలా చోట్ల మజ్లిస్ ఒంటరి పోరు బీజేపీకి కలసి వచ్చింది. ఈసారి మాత్రం అసదుద్దీన్ కొత్త వ్యూహం అనుసరిస్తామని చెప్పడంతో బీహార్ లో బీజేపీకి ఇబ్బందే అని అంతా అనుకుంటున్నారు. అయితే అదే సమయంలో ఆప్ బీజేపీకి అనుకోని వరాన్ని ఇస్తున్నట్లుగా పరిస్థితి కనిపిస్తోంది. బీహార్ ఎన్నికల్లో తాము ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ అధినేత కేజ్రీవాల్ తాజాగా ప్రకటించారు. బీహార్ లో కాంగ్రెస్‌తో కానీ ఇండియా కూటమితో కానీ తమకు ఎటువంటి పొత్తులు ఉండవని ఆయన తెగేసి చెబుతున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## అర్జెంటీనా చేరుకున్న మోదీ.. 57 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధాని తొలి ద్వైపాక్షిక పర్యటన



ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇవాళ అర్జెంటీనా చేరుకున్నారు. బ్యూనస్ ఎయిర్స్‌లో ల్యాండ్ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానికి అక్కడ ఘన స్వాగతం లభించింది. భారతీయ సంప్రదాయ నృత్యాలతో స్వాగతించారు. అనంతరం అల్వియర్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్న ప్రధానికి అక్కడి ప్రవాస భారతీయులు బ్రహ్మరథం పట్టారు. 'మోదీ.. మోదీ..', 'జై హింద్', 'భారత్ మాతా కీ జై' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
దాదాపు 57 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధాని ఒకరు అర్జెంటీనాలో ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం. 'అర్జెంటీనాతో సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో బ్యూనస్ ఎయిర్స్‌లో అడుగుపెట్టాను. అధ్యక్షుడు జేవియర్ మిలీ (%ఱుజఱవతీ వీఱశ్రీవఱ%)ని కలిపి, విస్తృతంగా చర్చలు జరపడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అంటూ ప్రధాని ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. ఈ మేరకు కొన్ని ఫొటోలు పంచుకున్నారు. రెండు రోజులపాటూ ప్రధాని అర్జెంటీలోనాలో పర్యటించనున్నారు.



## ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు నైతికతకూ, ఒప్పందాలకూ తూట్లు

మనిషి నాగరికత అనేది ఒక శ్రమతో కూడిన ప్రయాణం. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ప్రయాణంలో సత్యం, న్యాయం, శాంతి అనే విలువలే ఆధారస్థంభాలుగా ఉండేలా ప్రయత్నించారు అనేక తాత్వికులు, నాయకులు, సామాజిక ఉద్యమకారులు. కానీ, ఈ యుగంలో మనం చూస్తున్న దృశ్యాలు, వినిపిస్తున్న వార్తలు, ఎదురవుతున్న వాస్తవాలు అక్షరాలా ఆ విలువలపై దాడిగా నిలుస్తున్నాయి. ప్రపంచం అస్థిరతతో ఊగిసలాడుతోంది. ప్రతిదీ విచిత్రంగా మారిపోయింది. ఒకప్పుడు 'అంతర్జాతీయ సమాఖ్య' అనే పేరు వినగానే సురక్షితత, న్యాయం, సమానత్వం అనే భావనలు కలుగుతాయి. ఇప్పుడు ఆ పదాలకే శవకట్టు ఏర్పడినట్లు అనిపిస్తోంది. వాస్తవికంగా చెప్పాలంటే, ఇప్పటి ప్రపంచం ఒక కలహాశీల కల్లోల ప్రపంచం. ఇదే పత్రికలలో చదువుతున్నాం ౦ ఓ దేశం మరో దేశంపై అనూహ్యంగా బాంబులు వేసింది. ప్రజలెవరూ అడ్డుపడలేదు, మౌనంగా చూశారు. ఏకపక్ష నిర్ణయాలతో జరుపబడుతున్న దాడులు సర్వసాధారణ సంఘటనల్లా మారాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులు చేసింది. అమెరికా మద్దతు తెలిపింది. ఈ దాడికి కారణం ఏమిటి? ఇరాన్ అణ్వాయుధాలు అభివృద్ధి చేస్తోందని అనుమానం. కానీ ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవు. ఐఏఈఏ అనే అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ నివేదిక ప్రకారం, యురేనియం శుద్ధి పెరిగిందనే తప్ప ఆయుధం ఉన్నట్టు నిర్ధారణ లేని ఈ సమయంలో, ఇజ్రాయెల్ చర్య ఏ నైతికతకూ తలొగ్గదు. ఇది ఒక అంతర్జాతీయ ఒప్పందం అయిన ఎన్‌పీటీకి తూట్లు పొడిచిన చర్యగా నిలుస్తుంది. ఇజ్రాయెల్ ఎన్‌పీటీపై సంతకం చేయని దేశం. కానీ ఇరాన్ ఆ ఒప్పందానికి కట్టుబడిన దేశం. అయినా, ఎన్‌పీటీకి లోబడి ఉండే దేశంపై ఎన్‌పీటీ వెలుపల ఉన్న దేశం దాడి చేస్తే ౦ అంతర్జాతీయ వ్యవస్థ నిష్ప్రభంగా ఎందుకు నిలబడుతోంది? ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలోని శాశ్వత సభ్య దేశాలు ఈ దాడిపై ఎలాంటి బలమైన నిర్ణయం తీసుకోలేదు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ప్రకటన జారీ చేయడమే పరమావధిగా మిగిలింది. ఇది ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే చర్య. ఇదే కొనసాగితే ప్రపంచ ప్రజల విశ్వాసం అంతర్జాతీయ వ్యవస్థలపై గల్లంతవుతుంది. ఈ దాడుల వెనకున్న ధ్వని ఏమిటంటే ౦ శక్తివంతమైనవాడే నిర్ణయం తీసుకుంటాడు. ఆయనే న్యాయంగా చెప్పుకుంటాడు. మిగతా ప్రపంచం మూగబోయే శాస్త్రాన్ని వహిస్తుంది. ఇది ఖచ్చితంగా శాంతికి శత్రువు. ఈ విధమైన చర్యలతో ప్రపంచంలో పరస్పర నమ్మకం, శ్రద్ధ, సంయమనం అనే భావనలు నశించిపోతున్నాయి. యుద్ధం ఒక రాజకీయ పద్ధతి అవుతోంది. దాని వ్యాప్తి అణుపరమాణు కేంద్రాలను వదిలిపెట్టడం లేదు. అటు ఇరాన్‌కు చెందిన అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు చేయడం ౦ వాస్తవానికి ఒక గంభీరమైన ప్రమాదానికి ఆహ్వానం పలికినట్లే. ఈ దాడుల వల్ల యురేనియం లేదా ఇతర ప్రమాదకర రసాయనాలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించే అవకాశాలు కలవు? అణు ద్రవ్యాల లీకేజీల వల్ల పర్యావరణం, జీవ వైవిధ్యం దెబ్బతినదా? ఇవన్నీ ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. ఐఏఈఏ వంటి సంస్థలు తమ బాధ్యతను నిర్వర్తించలేకపోతున్నాయి. అవి శక్తివంతమైన దేశాల ముందు లొంగిపోతున్నట్లుగా కనిపిస్తోంది. వాటి విశ్వసనీయత కూడా తగ్గిపోతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే, మిగతా దేశాలు అంతర్జాతీయ ఒప్పందాలపై ఎంత మేరకు విశ్వాసం ఉంచగలవు? ఈ విపత్కర పరిస్థితిలో మరో ప్రమాదం కూడా ఎదురయ్యే అవకాశం ఉంది ౦ వాతావరణ మార్పు. ఇది మనకు తెలియని విషయం కాదు. కానీ దాని తీవ్రతను ఎదుర్కొనడంలో మనం విఫలమవుతున్నాం. యుద్ధాల మోజులో నిమగ్నమైన దేశాలు వాతావరణ సమస్యలను విస్మరిస్తున్నాయి. ఈ మార్పు కారణంగా భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. హిమనదులు కరిగిపోతున్నాయి. తుపానులు, భూకంపాలు, వరదలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇది భౌతిక వినాశం మాత్రమే కాదు ౦ జీవన విధానాల నాశనం కూడా. ఈ నేపథ్యాన్ని చూస్తే, నేటి ప్రపంచంలో వాతావరణ మార్పు అనే మహాసంక్షోభాన్ని ఎదుర్కొనడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారం అసాధ్యంగా అనిపిస్తోంది. ఎందుకంటే, ప్రస్తుతం ప్రపంచ వ్యవస్థ వ్యర్థమవుతోంది. ఒకదాన్ని జాతి వలె ముద్రించి మరొకదాన్ని శత్రువుగా చూడడం ఇది కేవలం రాజకీయ ధోరణి కాదు, అది మానవత్వాన్ని కూడా హింసిస్తోంది. అలాంటి లోకంలో సహకారం ఎలా సాధ్యం? ఇప్పటికైనా ప్రపంచ నాయకత్వం మేలుకోవాలి. శాంతికి మార్గం వేయాలంటే, న్యాయం పునరుద్ధరించాలి. అణ్వాయుధాల వ్యాప్తిని నియంత్రించాలంటే, అణ్వస్త్ర సామర్థ్యమున్న దేశాలు తమ బలాన్ని నియంత్రించుకోవాలి. శక్తివంతమైనవాడు చట్టాలకు లోబడతాడు అనే సంకేతాన్ని ఇవ్వాలి. అంతర్జాతీయ ఒడంబడికలపై నమ్మకాన్ని స్థాపించాలి. ఐక్యరాజ్యసమితి, ఐఏఈఏ, ఇతర సంస్థలు తమ పాత్రను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలి. వాటి కర్తవ్యాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకూడదు. వాటికి చురుకైన చర్యలు అవసరం. అలాగే మీడియా కూడా తన పాత్రను మరువకూడదు. సత్యాన్ని వెలుగులోకి తేవాలి. ప్రజలను మేల్కొలపాలి. శాంతి కోసం చర్చలకు వేదికలు ఏర్పరచాలి. ప్రజాస్వామ్య చైతన్యం ప్రజలలో, ప్రభుత్వాలలో, అంతర్జాతీయ సంస్థలలో ఉంటేనే ఈ అసహ్యమైన కలహాశీలతను అరికట్టవచ్చు. ఈ కాలం మనిషి చరిత్రలో ఒక అంధకార కాలంగా మిగిలే ప్రమాదం ఉంది. హింసను అణచి శాంతిని స్థాపించలేకపోతే, ఈ యుగం మనిషి వికాసాన్ని పునఃపరిశీలించే యుగంగా మిగులుతుంది. రాజకీయ అధికారాలను మానవతా విలువలకు లోబడి వినియోగించకపోతే, ఈ యుగం మనిషి పరాజయంగా చరిత్రలో నిలిచిపోతుంది.

ఈ కలహాశీల కల్లోల ప్రపంచంలో మనం మన స్థానాన్ని అర్థం చేసుకోవాలి. మౌనంగా చూసే ప్రవృత్తిని విడచి, శాంతికి గొంతువివ్వాలి. మన భవిష్యత్తు ౦ మానవతా విలువలపై ఆధారపడి ఉంటుంది. అణ్వస్త్రాలపై కాదు, ప్రేమపూరిత సామూహిక కృషిపై ఉంటుంది. అణు ధ్వంసాన్ని కాదు, జీవ సంరక్షణను కలిగించేది శ్రద్ధగల శక్తులే కావాలి. కాలాన్ని కొత్త దిశగా మలచే శక్తి మన మనస్సుల్లోనే ఉంది. మనిషి చరిత్రకు కొత్త దిశ చూపే బాధ్యత మన భుజాలపై ఉంది. దానికి మొగ్గ చూపకపోతే, నాసిరకం ఆశయాల చీకటి మళ్లీ మన భవిష్యత్తుని మింగేస్తుంది.

# జంట నగరాల్లో ఆషాఢ బోనాల జాతర




గోల్కొండ బోనాలతో ప్రారంభం జంట నగరాలకు పండగ శోభ భక్తులకు చల్లని తల్లి ఉజ్జయిని మహంకాళి అమ్మవారి లష్కర్ బోనాలు

తెలంగాణ సాంస్కృతిక వారసత్వంగా వస్తున్న ఆషాఢ బోనాల జాతరకు హైదరాబాద్ జంట నగరాలు, శివారు ప్రాంతంలో ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు . ప్రతి కుటుంబం ను అమ్మవారు మొక్కుతో చల్లని దీవెనలు తీసుకోవాలని ఆడపడుచుల పరుసు పసుపు కుంకుమలు చల్లంగా ఉండాలని దీవెనలు తీసుకునే బోనాల జాతర జూన్ జూలై మాసంలో వేడుకలకు రంగం సిద్ధమైంది. 26 జూన్ 2025 న బోనాల జాతర గోల్కొండ జగదాంబిక మైసమ్మ బోనాలతో ప్రారంభమవుతుంది . అదే రోజు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర కోసం ఎదుర్కొల్లు ప్రారంభమవుతాయి 1 జూలై న బల్కం పేట లోని ప్రతిష్ఠాత్మకమైన ఎల్లమ్మ ఆషాఢ బోనాలు నిర్వహిస్తారు, సికింద్రాబాద్ లోని మరో ప్రతిష్ఠాత్మకమైన లస్కర్ బోనాల జాతర 13 జూలై , రంగం జులై 14న నిర్వహిస్తారు . లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20 న, 21న రంగం నిర్వహిస్తారు . రెండు నెలలపాటు జంట నగరాలు శివారు ప్రాంతంలో ఇంటింటా వాడవాడనా ఆషాఢ బోనాల జాతర జరుగుతుంది .

**సికింద్రాబాద్ లస్కర్ బోనాల జాతర**

సికింద్రాబాద్ లో అంగరంగ వైభవముగా జరిగే ఉజ్జయిని మహకాళీ లష్కర్ బోనాల ఉత్సవం తెలంగాణ ప్రజానీకానికి చిరస్మరణీయమైనది. శతాబ్దాల చరిత్ర కలిగిన సికింద్రాబాద్ (లష్కర్)లోని ఉజ్జయిని మహాకాళి దేవాలయంలో జరిగే ఆషాఢమాస బోనాలు ఉత్సవానికి జంట నగరాల నుండే కాకుండా తెలంగాణ జిల్లాల నుండి కూడా పెద్దఎత్తున భక్తులు తరలివస్తారు. నెలరోజులపాటు జరిగే బోనాలు ఉత్సవాల్లో చివరి రెండు రోజులు కీలకమైనవి. జాతరలో బోనాల సమర్పణ, పలహారం బండ్లు, తొట్టెల సమర్పణ, పోతురాజుల విన్యాసాలు ప్రజలను ఆకట్టుకుంటాయి. బోనాలు జాతర ఆదివారం జూలై 13 న, సోమవారం జూలై 14 న రంగం కార్యక్రమం జరుగుతుంది. రంగం కార్యక్రమంలో అవివాహిత యువతి దేవాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మట్టితో తయారుచేసిన పచ్చికుండపై నిలబడి 'భవిష్యవాణి ' చెప్పు తుంది సంవత్సరాంతంలో జరిగే రాజకీయ, ఆర్థిక, సామాజిక కాలమాన పరిస్థితులను ఆమె వివరిస్తుంది. సాయంత్రం జరిగే గజాధిరోహణ ఊరేగింపుతో మహాకాళీ అమ్మవారి బోనాలు జాతర ముగుస్తుంది. జాతర సందర్భంగా ప్రభుత్వం భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటుచేస్తుంది. రంగం కార్యక్రమం తర్వాత ఆలయంలో ప్రతిరోజూ పూజలు యధావిధిగా సాగుతాయి.

ఆలయ చరిత్ర:సికింద్రాబాద్ నాటి కంటోన్మెంట్ ప్రాంతమైన పాత బోయిగూడ నివాసి అయిన సురిటి



అప్పయ్య మిలట్రీలో ఉద్యోగం చేసేవారు. 1813 సంవత్సరంలో ఉద్యోగ రీత్యా ఆయనను మధ్యప్రదేశ్లోని ఉజ్జయిని కంటోన్మెంట్ ప్రాంతానికి బదిలీ చేశారు. బదిలీ జరిగిన కొద్ది రోజులకే ఉజ్జయినిలో ' కలరా వ్యాధి ' సోకి వేలాది మంది ప్రజలు మృత్యువాత పడ్డారు. అదే సమయంలో మిలట్రీలో ఉద్యోగం చేస్తున్న సురిటి అప్పయ్య మిత్రులు కలిసి ఉజ్జయినిలోని మహాకాళి ఆలయాన్ని దర్శించి ప్రజలను కలరా వ్యాధి నుండి కాపాడారని, పరిస్థితులు అనుకూలిస్తే తమ స్వగ్రామమైన సికింద్రాబాద్ (లష్కర్) లో మహంకాళీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయిస్తామని వేడుకున్నారు. కొద్దిరోజులకే కలరా వ్యాధికి గురైన వారు అమ్మవారి కరుణతో కోలుకున్నారు. మహంకాళి అమ్మవారి "మహిమ" వల్లనే కలరా వ్యాధి తగ్గిందని సురిటి అప్పయ్య మిత్రులు విశ్వసించారు. 1815 లో ఉజ్జయినీ నుండి సికింద్రాబాద్ కు వచ్చిన సురిటి అప్పయ్య ఉజ్జయినిలో జరిగిన కలరా వ్యాధి, మొక్కుబడి గురించి వారి కుటుంబ సభ్యులకు, ఇరుగుపొరుగు వారికి వివరించారు. సమిష్టి నిర్ణయంతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయాలని నిర్ణయించారు. సికింద్రాబాద్ ప్రస్తుతం ఉన్న గుడి స్థలంలో చిన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయానికి శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయంగా నామకరణ చేశారు. ఆలయ ప్రాంతం చెట్లు చేమలతో నిండివుండేది. ఆలయానికి వచ్చే భక్తులకు నీటి సౌకర్యం కోసమని పక్కనే ఉన్న పాడుబడ్డ బావిని పునరుద్ధరిస్తుంటే బావిలో మాణిక్యాల అమ్మవారి విగ్రహం లభించింది. మహాకాళీ అమ్మవారి విగ్రహం ప్రక్కనే మాణిక్యాల అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించారు. ఆనాటినుండి ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో బోనాల జాతర నిర్వహించాలని నిర్ణయించారు. సికింద్రాబాద్లో జరిగే బోనాల జాతరకు లష్కర్ బోనాల జాతర అని నామకరణం జరిగింది. తెలంగాణ పల్లెవాసులు జంట నగరాల ప్రజలలు లక్షల్లో హాజరై అమ్మవారి దీవెనలను తీసుకుంటారు. ప్రజలు బోనాల జాతరను ప్రతిష్ఠాత్మకంగా జరుపుకుంటారు.

**ఘటం ఎదుర్కోలు - బోనాల జాతర**

సికింద్రాబాద్లోని చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహాకాళి అమ్మవారు ఎంతో మహిమ కలిగిన దేవత అని భక్తులు విశ్వసిస్తారు. ఆషాఢమాసం ప్రారంభం రోజున









ముందుగా 29 జూన్ ఆదివారం ఘటాన్ని ఎదుర్కోలుతో జాతరను ప్రారంభిస్తారు. రెండు వారాల పాటు సికింద్రాబాద్ పురవీధుల్లో ఘటాన్ని, ఊరేగిస్తారు. జాతర రోజున అమ్మవారిని దర్శించుకోలేని వృద్ధులు, మహిళలు, వికలాంగులు, పిల్లలు తమ వద్దకు వచ్చే ఘటాన్ని దర్శించి పూజలు నిర్వహిస్తారు. ఘటం ఎదుర్కోలు 13 జూలై వరకు సాగుతుంది. ఎదుర్కోలుతో బో నాల జాతర ప్రారంభం అవుతున్నట్లుగా బోనాలు జాతర తెలుస్తోంది. 13 జూలై ఆదివారం నాడు జరిగే ఆషాఢ జాతరను జంట నగరాల వాసులు పర్వదినంగా భావిస్తారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు ఆలయానికి వచ్చి పూజలు నిర్వహిస్తారు. స్త్రీలు. ఉదయాన్నే తలారా స్నానం చేసి పరిశుభ్రమైన వస్త్రాలు కొత్తవస్త్రాలు ధరించి మడితో మొక్కుకున్న ప్రకారం వేకువజామునే బోనం లో బియ్యంలో పసుపు బెల్లం వేసి కలుపుకొని చల్లగా ఉండాలని ప్రసాదం తయారుచేసి సున్నం పసుపు కుంకుమల బొట్లతో బోనం కుండ ( సర్వ ) ను అలంకరిస్తారు.

బోనం పైన ఒక పాత్రనందు పెట్టి అగ్నిహోత్రం జ్యోతి వెలిగించి తలపై పెట్టుకుని చేతిలో వేప కొమ్మలు పట్టుకుని ఆలయానికి చేరుకుంటారు. బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని బోనాన్ని సమర్పించి మొక్కు తీర్చుకుంటారు. బోనం ఎత్తుకున్న సమయంలో చేతిలో వేపకొమ్మలు పట్టుకుని పరిశుభ్రమైన నీటిలో పసుపు కలుపుకుని చెంబులో వేసుకుని దారంతా శుద్ధి చేసుకుంటూ ఆలయానికి చేరుకుని మాతంగేశ్వరి ఆలయంలో (సాక) సమర్పించుకుంటారు. సాక సమర్పించుకోవటం ద్వారా అమ్మవారు భక్తులకు చల్లని దీవెనలు వస్తుందని నమ్ముతారు.

**ఫలహారం బండ్లు - తొట్టెల - పోతరాజులు**

పండుగ రోజున భక్తులు తమ కోర్కెలు తీర్చుకోవటం కోసం ఫలహారాన్ని తయారుచేసి ప్రత్యేకంగా అలంకరించిన బండిలో పెట్టుకుని వివిధ ప్రాంతాల నుండి అమ్మవారి ఆలయానికి పోతరాజుల విన్యాసాల మధ్య చేరుకుంటారు. ఫలహారాలను అమ్మవారికి సమర్పించుకుంటారు. కొంతమంది భక్తులు ప్రత్యేకంగా తయారుచేసిన తొట్టెలను ఊరేగింపుగా తీసుకునివచ్చి అమ్మవారికి సమర్పించుకుంటారు. ఫలహారం బండ్ల, తొట్టెల ఊరేగింపులో పోతరాజులు చేసే విన్యాసాలు భక్తులను ఆకట్టుకుంటాయి. ఫలహారం బండ్లు అర్ధరాత్రి వరకు అమ్మవారి ఆలయానికి చేరుకుంటాయి. ఆపదలో అమ్మవారిని మొక్కుకుని, మొక్కు ఫలించడంతో అమ్మవారికి ఫలహారం సమర్పిస్తారు. దానిని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బండిలో ఊరేగింపుగా ఫలహారం బండ్లను అమ్మవారి గుడికి తీసుకువచ్చి ప్రదక్షిణలు చేసి ఫలహారం సమర్పిస్తారు.

తొట్టెల సమర్పణ :సంతానం లేనివారు అమ్మవారిని కొలుస్తారు. సంతానం కల్గిన పిదప సంతానం తొట్టెల్లో ఉంది కనుక అమ్మవారికి భక్తులు తొట్టెలు సమర్పిస్తారు. ఇది తరతరాలుగా భక్తుల నమ్మకంగా భావిస్తున్నారు .

**బలి చల్లటం - రంగం - భవిష్యవాణి**

బోనాలు జాతర ముగిసిన మరుసటి రోజు 14 జూలై సోమవారం తెల్లవారుజామున ముందుగా భక్తుల నుండి మొక్కుబడి ద్వారా వచ్చిన పసుపు అన్నాన్ని బలిగా భావించి చుట్టుపక్కల ప్రాంతాల్లో బలి చల్లి తే దుష్ట శక్తులు రాకుండా ఆనాటి నుండి ఆచారంగా వస్తుంది . బలి తర్వాత రంగం వేడుకలు సుమారు 8:30 తర్వాత అమ్మవారి ఆలయ గుర్భగుడిలో నిర్వహిస్తారు. మాతంగేశ్వరి ఆలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పచ్చి మట్టికుండపైన అవివాహితురాలైన యువతి అమ్మవారికి ఎదురుగా నిలబడి వాయిద్యాల మధ్య అమ్మవారిని అవహించుకుని " భవిష్యవాణి " సంవత్సరాంతంలో జరిగే రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులను వివరిస్తుంది. భక్తులు అడిగే. ప్రశ్నలకు సమాధానం చెబుతుంది. రంగం కార్యక్రమం అనంతరం వంశపారంపర్యంగా వచ్చిన పోతరాజులు ఆలయంలో గంభీర విలయతాండవం చేసి రంగంలో భవిష్యవాణి వివరించే యువతిపై ఆవహించిన అమ్మవారిపై సొరకాయ, గుమ్మడికాయలను బలిచ్చి 'గావు' పట్టి భవిష్యవాణి చెప్పే యువతుని శాంతింప చేస్తారు. దీంతో రంగం కార్యక్రమం ముగుస్తుంది. సాయంత్రం

ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఏనుగు అంబారిపై అమ్మవారి ప్రతిమను ఉంచి పురవీధులు మీదుగా ఊరేగింపును నిర్వహించి సాగనంపుతారు. ఈ కార్యక్రమంతో సికింద్రాబాద్ మహాకాళీ అమ్మవారి జాతర (లష్కర్ బోనాలు) ముగుస్తుంది. తరువాత జంట నగరాల్లో ఆయా ప్రాంతాలు, బస్తీల్లోగల దేవాలయాల్లో ఆషాఢ మాసం ముగిసేంతవరకు జాతర పూజలు నిర్వహిస్తారు. ప్రతి దేవాలయం వద్ద బోనాల జాతరను రంగం కార్యక్రమాలను ఒకే పద్ధతిలో నిర్వహిస్తారు . గోల్కొండ లో ప్రారంభమయ్యే ఆషాఢ బోనాల జాతర ఐదు వారాలపాటు జరుగుతుంది తిరిగి గోల్కొండ బోనాల తోటే ముగుస్తుంది.

-ఆస శ్రీరాములు
సీనియర్ జర్నలిస్ట్
9440037196

# తెలంగాణ సాయుధ పోరాట జ్వాల దొడ్డి కొమురయ్య



నిజాం నిరంకుశత్వాన్ని, దొరల దాష్టీకాలను మరియు భూస్వాముల ఆగడాలను వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ స్థానాన్ని సముపార్జించుకుని నిత్యనూతన చైతన్యస్రవంతిగా వెలుగొందుతూనే ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో 'దున్నేవాడిదే భూమి'అనే నినాదం మార్మోగిపోయింది. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీచేయబడ్డాయి. 'బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా' అన్న పీడిత ప్రజానీకం దొరల,
భూస్వాముల, పెత్తందారుల అరాచకాలను అంతమొందించారు. వేలాది గ్రామాలు వెట్టిచాకిరి నుండి విముక్తి పొందాయి. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర అనగానే మొట్టమొదటగా స్ఫురించే విప్లవ జ్వాలదొడ్డి కొమురయ్య. అందువలన తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం 'భూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం' అనే నినాదాలుగా మారుమోగి ఉద్యమం సాయుధ పోరాటంగామారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణం అని చెప్పవచ్చు. జనగామజిల్లా లోని




కడివెండి గ్రామంలో కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబములోదొడ్డి కొమురయ్య 1927 ఏప్రిల్ 3 నాడు జన్మించాడు. తెలంగాణలో భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య. విస్నూర్ గ్రామంలోని దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి ప్రజల పట్ల అతి క్రూరంగావ్యవహరించేవారు. ఆయన తల్లి జానకమ్మ దొరసాని కడివెండి గ్రామంలో ఉండి ప్రజలచేత 'దొరసాని' అని పిలిపించుకునేది. ఆమె కడివెండి గ్రామాన్ని తన చెప్పుచేతల్లోపెట్టుకొని ప్రజానీకం పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించేవారు. అలాగే నిజాంకు తొత్తులుగాఉన్న దొరలు, భూస్వాములు ప్రజలపై జులుం చెలాయించేవారు. ఈ అణచివేతలని ఎదుర్కోవడానికి 1944 భువనగిరి ఆంధ్ర మహాసభ ఆశాకిరణంగానిలిచింది. దొరలు - భూస్వాములు కొనసాగిస్తున్న దోపిడి - దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆరుట్ల రాంచంద్రారెడ్డి కడివెండి గ్రామ ప్రజలకి చైతన్యాన్ని రగిలించారు. గొల్ల, కురుమలనాయకుడుగాను, ఆంధ్ర మహాసభలో సభ్యుడిగాను ఉన్న తన అన్న దొడ్డి మల్లయ్యప్రభావంతో దొడ్డి కొమురయ్య ఆ సంఘంలో చేరి దొరలకు వ్యతిరేకంగా పోరాడాడు. తెలంగాణ ప్రాంతం అంతా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో సంఘాన్ని ఏర్పరుచుకొని వెట్టిచాకిరి రద్దుకోసం ఉద్యమబాట పట్టింది. దీనిని సహించని దొరలు ఉద్యమాన్ని అణచడం కోసం అనేకపన్నాగాలు పన్నారు. వందలాది మంది ప్రజలు రైతులు సంఘం పిలుపు అందుకొని 1946 జూలై 4సాయంత్రం కడివెండి గ్రామంలో దొడ్డి మల్లయ్య నేతృత్వంలో ఊరేగింపుతో బయలుదేరారు. విస్నూరు రామచంద్రారెడ్డి రౌడీలు 40 మంది ఎలాంటి హెచ్చరికలు లేకుండా కాల్పులుజరిపారు. ఆ కాల్పులలో దొడ్డి కొమురయ్య కడుపులోకి తూటా దిగడంతో ఆయనకుప్పకూలి 'ఆంధ్రమహాసభకు జై', 'కమ్యూనిస్టు పార్టీకి జై' అని నినదిస్తూ వీర మరణంపొందాడు. తెలంగాణ రైతాంగ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తిగా దొడ్డి కొమురయ్యతెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. దొడ్డి కొమురయ్య మరణ వార్తతో చుట్టుపక్కల గల గ్రామాల ప్రజలంతాఆవేశపూరితులై కడివెండి గ్రామానికి చేరుకుని ప్రతీకార చర్యలలో భాగంగా కర్రలు,బడిశెలు, గునపాలు అందుకుని దొర గూండాలను తరిమికొట్టారు. దొడ్డి కొమురయ్య బలిదానం తెలంగాణ సాయుధ పోరాటానికి ఆజ్యం పోసింది. క్రమంగా సంఘం పిలుపుతో ప్రజలుసాయుధ మార్గం దిశగా ఉద్యుక్తులు అయ్యారు. ఆ రకంగా దొడ్డి కొమురయ్య హత్యతోశాంతియుతంగా సాగుతున్న రైతాంగ ఉద్యమం సాయుధ విప్లవోద్యమంగా మారింది. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడుగా ప్రజా హృదయాలలో చిరస్మరణీయమైన స్థానాన్ని పదిలపరచుకున్న దొడ్డి కొమురయ్య జయంతి (ఏప్రిల్ 3) వర్ధంతి(జూలై 4) లను అధికారికంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2నాడు ఉత్తర్వులు జారీ చేసి అందుకు అనుగుణంగా ముందుకు సాగుతుండడాన్ని 'ప్రజాపోరాటాల విజయాలను సమున్నతంగా ఎత్తిపడు తుంది' అని సగర్వంగా చెప్పవచ్చు. అదేవిధంగా జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరుని పెట్టాల్సిన అవసరం నేడు ఎంతైనాఉంది.

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690


భక్తి

# మౌనమే జ్ఞానం



టిబెట్‌కు చెందిన బౌద్ధ గురువుల్లో ప్రసిద్ధి చెందినవాడు మార్ప. ఒకసారి ఒక వ్యక్తి అతని దగ్గరకు వచ్చి… "మీరు చాలా గొప్ప జ్ఞాని అని విన్నాను. మీరు జ్ఞాని అనే విషయాన్ని మాటలు ఉపయోగించకుండా నాకు తెలియజేస్తే సంతోషిస్తాను" అన్నాడు. అప్పుడు మార్ప నవ్వి "సరే! ముందు మాటలు ఉపయోగించకుండా మీరు ప్రశ్నించండి. తరువాత మాటలు వాడకుండా దాన్ని మీకు తెలియజేస్తాను" అన్నాడు. "అదెలా సాధ్యం?" అని అడిగాడు ఆ వ్యక్తి. "అది నా సమస్య కాదు, మీ సమస్య. మీరే బాగా ఆలోచించి, దానికి పరిష్కారాన్ని కనుక్కొని రండి" అన్నాడు మార్ప. 'మాటలు ఉపయోగించ కుండా ప్రశ్నించడం ఎలా?' అని ఆ వ్యక్తి తీవ్రంగా ఆలోచిస్తూ ఇంటికి బయలుదేరాడు. ఏళ్ళ తరబడి అలా ఆలోచిస్తూనే ఉన్నాడు. అలా ఆలోచించి, ఆలోచించి చివరకు అదే అతని మనస్సులో నిలిచిపోయింది. ఒక రోజు తెలియని ఆనందమేదో అతని హృదయంలో పెల్లుబికింది. తను మార్తను ప్రశ్నించినట్టు, తనకు సమాధానం లభించినట్టు అనిపించింది. సరిగ్గా అదే సమయంలో మార్ప వచ్చి ఆ ఇంటి తలుపు తట్టాడు. ఆ వ్యక్తి తలుపు తీశాడు. అతని ఎదురుగా నవ్వుతూ నిలబడిన మార్ప… "మాటలు వాడకుండా మీరు ప్రశ్నించారు. నేనూ మీకు అదే విధంగా బదులు ఇచ్చాను" అన్నాడు. ఇద్దరూ నవ్వుకుంటూ బయటకు నడిచారు. ఆ రోజు నుంచి ఆ వ్యక్తి ఏదీ మాట్లాడకుండా… కేవలం నవ్వుతూ మార్ప వెంట అతని నీడలా ఊరూరూ తిరిగేవాడు. అతణ్ణి చూసినవారు మార్పతో "గురువుగారూ! అతను మాట్లాడకుండా ఎప్పుడూ నవ్వుతూ ఎందుకు ఉంటాడు? మీరు అతణ్ణి ఏం చేశారు?" అని అడిగాడు. "అతను ఒక విషయం గురించి ఏమీ మాట్లాడకుండా ప్రశ్నించాడు. నేనూ ఏమీ మాట్లాడకుండానే అతనికి సమాధానం ఇచ్చాను. అంతే!" అన్నాడు మార్ప. జ్ఞానం పొందడానికి మాటలు అక్కరలేదు. మౌనమే జ్ఞానం పండితులు తమ పాండిత్యాన్ని ప్రదర్శించి ప్రజల నుంచి సన్మానాలను, ప్రశంసలను పొందుతారు. సద్గురువులు, జ్ఞానులు, అవతార పురుషులు… భాషాతీతమైన, భావాతీతమైన శక్తిని (శక్తిపాతం ద్వారా) ప్రసరింపజేసి, ఎదుటివారిలో జ్ఞానాన్ని ప్రజ్వలింపజేస్తారు. వారిని దివ్యమూర్తులుగా తీర్చిదిద్దుతారు. కళాశాల విద్యార్థి అయిన నరేంద్రుణ్ణి కేవలం ఒక స్పర్శతో…. ప్రపంచ ప్రఖ్యాతుడైన వివేకానందస్వామిగా శ్రీరామకృష్ణ పరమహంస ప్రకాశింపజేశారు. బడికి వెళ్ళే ఒక బాలుణ్ణి… ఒక ముద్దుతో మెహర్‌బాబాబాగా, లక్షలాదిమందికి ఆరాధ్యదైవంగా బాబాజాన్ నిలబెట్టింది. మార్ప చేసింది కూడా అలాంటిదే. అందుకే ఆ వ్యక్తిలో నిరంతరం ఆనందం తొణికిసలాడింది. ఆ ఆనందంతో అతని జీవితం నిండిపోయింది.

రువులు, జ్ఞానులు, అవతార పురుషులు… భాషాతీతమైన, భావాతీతమైన శక్తిని (శక్తిపాతం ద్వారా) ప్రసరింపజేసి, ఎదుటివారిలో జ్ఞానాన్ని ప్రజ్వలింపజేస్తారు. వారిని దివ్యమూర్తులుగా తీర్చిదిద్దుతారు. కళాశాల విద్యార్థి అయిన నరేంద్రుణ్ణి కేవలం ఒక స్పర్శతో…. ప్రపంచ ప్రఖ్యాతుడైన వివేకానందస్వామిగా శ్రీరామకృష్ణ పరమహంస ప్రకాశింపజేశారు.



## రైలు ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం



**మైసూర్-నవభూమి:** దేశంలో ఘోర రైలు ప్రమాదం తప్పింది. కర్ణాటకలోని మైసూర్ నుంచి బెంగళూరు మీదుగా ఉదయ్‌పూర్ వెళ్తున్న హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన రైల్వే సిబ్బంది సత్వర చర్యల వల్ల పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు మైసూర్ నుంచి ఉదయ్‌పూర్‌కు వెళ్తోంది. గురువారం ఉదయం 11:20 గంటల సమయంలో రైలు కర్ణాటకలోని రామనగర జిల్లాలోగల చన్నపట్న తాలూకా వద్దకు రాగానే ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి వెంటనే అప్రమత్తమైన రైల్వే సిబ్బంది రైలును ఆపి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే చన్నపట్న నుంచి అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. ఈ ఘటనతో రైలును దాదాపు 30 నిమిషాల పాటూ నిలిపివేయాల్సి వచ్చింది. ఆ తర్వాత ప్రత్యామ్నాయ ఇంజిన్ ఏర్పాటు చేయడంతో.. తిరిగి రైలు తన ప్రయాణాన్ని కొనసాగించినట్లు అధికారులు తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదూ అందలేదని రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తెలిపారు. సాంకేతిక సమస్య కారణంగానే ప్రమాదం సంభవించి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు ఇంజిన్‌లో మంటలు రావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
ఆదివారం
06 । జులై । 2025


## సీఎం పీఠంపై మనసులో మాట.. డీకే ఆసక్తికర వ్యాఖ్యలు



**బెంగుళూరు-నవభూమి:** కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి జోరుగా చర్చ జరుగుతోంది. సీఎం పదవిపై కాంగ్రెస్ ట్రబుల్ షూటర్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గంపెడాశలు పెట్టుకున్నారు. రెండేళ్ల కిందట జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి రావడంతో సీఎం పీఠం కోసం సిద్ధరామయ్య, డీకే మధ్య ఆసక్తికర పోరు కొనసాగింది. అయితే, కాంగ్రెస్ పెద్దలు బుజ్జగించడంతో డీకే డిప్యూటీ సీఎం పదవితో సర్దుకుపోయారు. కానీ, సీఎం కావాలనే కోరిక మాత్రం ఆయనలో అలాగే ఉంది. ముఖ్యమంత్రి పదవిపై తన ప్రయత్నాలు ఎప్పటికైనా ఫలిస్తాయని ఆయన ఆశాభావంతో ఉన్నారు.పొరపాటున కూడా కొందరు బెల్లాన్ని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు, ఎంత దూరంగా ఉంటే అంత మంచిదితాజాగా, డీకే శివకుమార్ తన రాజకీయ ఆకాంక్షల గురించి మనసులో మాట బయటపెట్టారు. మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'ప్రయత్నాలు ఫలించకపోయినా.. నేను బలంగా కోరుకున్న దాని కోసం చేసిన ప్రార్థనలకు సమాధానం దొరక్కుండాపోదు. అయితే రాజకీయాల గురించి చర్చించే సందర్భం ఇది కాదు. రాష్ట్రానికి మంచి జరగాలి' అని ఆయన అన్నారు. నేరుగా చెప్పకుండానే ఆయన తన మనసులోని మాటను బయటపెట్టారు. మల్లికార్జున ఖర్గే తమకు జాతీయ అధ్యక్షుడు అని, ఆయన సూచనల ప్రకారం పార్టీ కోసం పనిచేస్తామని డీకే తెలిపారు.

ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ... రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం అవుతారని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. అయితే, ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. దీంతో ఆ ఊహాగానాలకు తెరపడింది. ఆ సమయంలో డీకే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఆయన (సీఎం)కు అండగా ఉండటం తప్ప నాకు ఇంకో ఆప్షన్ లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్ఠానం ఏం చెబితే అది చేయాలి' అని ఆయన మీడియాతో అన్నారు. అంటే, సీఎంకు మద్దతు ఇవ్వడం తప్ప తనకు వేరే దారి లేదని ఆయన చెప్పకనే చెప్పారు. 2023 మేలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల అనంతరం సీఎం పదవి కోసం కాంగ్రెస్‌లో తీవ్ర చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ రెండున్నరేళ్ల పాటు సీఎంగా ఉంటారని వార్తలు వచ్చాయి. కొన్ని కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని డిమాండ్లు వచ్చాయి. తాను కూడా ఎప్పటికైనా సీఎం అవుతానని డీకే బహిరంగంగానే చెప్పారు. దీంతో కర్ణాటక రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో చూడాలి. దీనిపై ప్రతిపక్ష బీజేపీ తరుచూ విమర్శలు గుప్పిస్తోంది. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ ఐదు హామీలు ఇచ్చిందని, సీఎం మార్పు అనేది ఆరో హామీ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తోంది.

## రేప్.. టెకీ అల్లిన కథే.. పుణే లైంగిక దాడి కేసులో ట్విస్ట్

### ఆమెకు నిందితుడు ముందే తెలుసు

### 'బెదిరింపు మెసేజ్' ఆమే రాసుకుంది!



**ముంబై-నవభూమి :**ఐటీ ప్రొఫెషనల్ (22)పై కొరియర్ ఏజెంట్ లైంగిక దాడి చేసినట్లు నమోదైన కేసు కీలక మలుపు తిరిగింది. పుణే పోలీసు కమిషనర్ అమితేశ్ కుమార్ శుక్రవారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం, కొంధ్వాలోని ఫ్లాట్‌లో నివసిస్తున్న మహిళ ఇచ్చిన ఫిర్యాదులో, కొరియర్ ఏజెంట్‌నని చెప్పుకున్న గుర్తు తెలియని వ్యక్తి తనపై రసాయనాలు జల్లి, అఘాయిత్యం చేశాడని ఆరోపించారు. అయితే, ఆమె చెప్పిన నిందితుడు కూడా అత్యధిక విద్యార్హతలుగల ప్రొఫెషనలేనని వెల్లడైంది. వీరిరువురూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు, సుమారు రెండేళ్ల నుంచి ఇరువురికి పరిచయం ఉంది. ఆమె సాక్ష్యంగా చూపిన సెల్ఫీ కూడా ఆమె తన ఫోన్‌ను ఉపయోగించి తీసుకున్నదే. దీనిలో ఆ వ్యక్తి ముఖం స్పష్టంగా కనిపిస్తున్నది. కానీ ఆమె ఆ ఫొటోను ఎడిట్ చేసింది. అతను ఆమెపై ఎటువంటి రసాయనాలను జల్లలేదు. బెదిరింపు మెసేజ్‌ను కూడా ఆమె స్వయంగా టైప్ చేసుకుంది. ఆమె మానసిక స్థితి ప్రస్తుతం సక్రమంగా లేదు. రేప్ ఆరోపణలపై దర్యాప్తు జరుగుతున్నది.

## మహా రైతుల మృత్యుఘోష.. 3 నెలల్లో 767 మంది ఆత్మహత్య



**ముంబై-నవభూమి:** బీజేపీ పాలిత మహారాష్ట్రలో అన్నదాతల మరణ మృదంగం కొనసాగుతున్నది. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో రాష్ట్రంలో 767 మంది రైతులు ఉసురు తీసుకున్నారని మహారాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అధికారికంగా ప్రకటించింది. అంటే సగటున ప్రతి మూడు గంటలకు ఒకరు దిగుబడి లేక, అప్పుల ఒత్తిడితో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. పెరిగిపోతున్న అప్పులు, కనీస మద్దతు ధర లేకపోవడం, రుణ మాఫీ జరగకపోవడం, సరైన నీటి సౌకర్యాలు లేకపోవడం ఇవన్నీ రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. 2024 ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన సంకల్ప పత్రంలో రైతుల రుణ మాఫీకి స్పష్టమైన హామీ ఇచ్చిన బీజేపీ తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని మర్చిపోయిందని రైతులు, విపక్షాలు మండిపడుతున్నాయి.

**కేవలం 327 కుటుంబాలకే పరిహారం**

రాష్ట్రంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, వారికి పరిహారం అందడంతో విపరీతమైన జాప్యం జరుగుతున్నదంటూ విపక్ష ఎమ్మెల్సీలు ప్రజ్ఞ రాజీవ్ సతావ్, సతేజ్ పాటిల్, భాయ్ జగన్ ప్రతాప్‌లు శాసన మండలిలో ప్రశ్నించారు. దీనికి మంత్రి మకరంద్ జాదవ్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు 767 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అందులో 373 కుటుంబాలు ఆర్థిక సహాయానికి అర్హమైనవి కాగా, 200 కుటుంబాలకు అర్హత లేదని చెప్పారు. మిగిలిన 194 కుటుంబాల గురించిన వివరాల సేకరణ జరుగుతున్నదన్నారు. అర్హత పొందిన వారిలో 327 కుటుంబాలకు లక్ష చొప్పున పరిహారం అందజేశామన్నారు.'రైతు ఆత్మహత్యలు వ్యవసాయ సంక్షోభానికి కారణం కాదు. అవి ఆ సంక్షోభం ఫలితంగా వస్తున్నవే' అని వ్యవసాయ నిపుణుడు, ప్రముఖ పాత్రికేయుడు పీ సాయినాథ్ పేర్కొన్నారు. వ్యవసాయ రుణాన్ని రైతేతరులకు మళ్లించడం, వ్యవసాయ వినియోగ (ఇన్‌పుట్) ఖర్చులు విపరీతంగా పెరగడం, పొలాలపై నియంత్రణ కుటుంబాల నుంచి కార్పొరేట్ నియంత్రణకు మారడం ఇవన్నీ వ్యవసాయ సంక్షోభానికి కారణమేనని ఆయన అన్నారు.

## తుంగభద్రకు పోటెత్తుతున్న వరద..



**బళ్ళారి-నవభూమి:**తుంగభద్రకు వరద పోటు కొనసాగుతోంది. జలాశయానికి అధిక ప్రమాణంలో వరద నీరు చేరుతున్న కారణంగా జలాశయం భద్రతా దృష్ట్యా జలాశయం 21 క్రస్ట్‌గేట్ల నుంచి 62,610 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్రకు వరద పోటు కొనసాగుతోంది. జలాశయానికి అధిక ప్రమాణంలో వరద నీరు చేరుతున్న కారణంగా జలాశయం భద్రతా దృష్ట్యా జలాశయం 21 క్రస్ట్‌గేట్ల నుంచి 62,610 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. జలాశయం పై భాగంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నకారణంగా జలాశయానికి అధిక ప్రమాణంలో వరద నీరు చేరుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం జలాశయం ఎత్తు 1624.73అడుగులకు నీరు చేరుకోగా, శుక్రవారం సాయంత్రం 6గంటల సమాయానికి 74,555 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగునీటి కాలువలకు 2707 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం 21 క్రస్ట్‌గేట్ల నుంచి 65,852 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నట్లు బోర్డు అధికారులు వివరించారు.ఒక్కో క్రస్ట్ గేటు 2.5 అగుడుల చొప్పున పైకి ఎత్తి ప్రతి క్రస్ట్‌గేటు నుంచి 2,820 క్యూసెక్కుల నీరు నదికి విడుదల అవుతోందని బోర్డు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 76.612 టీఎంసీల నీరు నిలువ ఉంది. గత ఏడాది ఇదే సమయానికి జలాశయంలో కేవలం 10.089 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాల్వలకు నీటి విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు జిల్లాల్లో సాగుకు సిద్ధం చేసుకున్న నార్లను పొలాలకు తరలిస్తూ సాగుకు సిద్ధం అవుతున్నారు.

## టీవీకే నుంచి వచ్చే వార్త కోసం వేచిఉన్నాం..

**చెన్నై-నవభూమి:** వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోగా ఎన్‌డీఏలో చేరిక గురించి టీవీకే నుంచి వచ్చే వార్త కోసం వేచిఉన్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ పేర్కొన్నారు.

శుక్రవారం మొగప్పేర్ వెస్ట్‌లోని ఓ దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం నాగేంద్రన్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, హోంశాఖ నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధీనంలో పోలీసుశాఖ లేదని, సచివాలయంలోని కొందరు ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారమే పోలీసులు నడచుకుంటున్నారని ఆరోపించారు.

### ఇంజిన్ భాగాలు మార్చకపోవడం,ఫేక్ రికార్డులు..

## ఎయిరిండియాకు డీజీసీఏ గట్టి వార్నింగ్



**అహ్మదాబాద్-నవభూమి:** గత నెలలో జరిగిన అహ్మదాబాద్ ఎయిరిం డియా విమాన ప్రమాద ఘటన యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదం తర్వాత విమానాల భద్రత విషయంలో అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిర్వహణ విషయంలో ఎయిర్‌లైన్స్ ఉదాసీనంగా వ్యవహరించి, ప్రయాణికుల ప్రాణాలను ఫణంగా పెడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో రికార్డుల్లో తప్పుడు సమాచారం, మోసపూరిత మార్పులపై ఎయిరిండియాకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మార్చిలోనే గట్టి వార్నింగ్ ఇచ్చిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ యూరోపియన్ యూనియన్ విమాన భద్రతా సంస్థ మార్గదర్శకాలను పాటించలేదని గుర్తించిన డీజీసీఏ .. తీవ్రంగా స్పందించింది. ఎయిర్‌బస్ 320లో భాగాలను సమయానికి మార్చకపోవ డం, రిపోర్టుల్లో తప్పుడు సమాచారం నమోదు చేయడం వంటివి చేసినట్టు నిర్ధారించింది. యూరోపియన్ యూనియన్ 2023లో జారీ చేసిన ఎయిర్ వర్తినెస్ డైరెక్టివ్ ప్రకారం.. ఇంజిన్‌లలో కొన్ని భాగాలను తప్పనిసరిగా మార్చాల్సి ఉంది. ఈ భాగాలను మార్చకపోతే విమానం దెబ్బతినే ప్రమాదం ఉండేదని ఈఏఎస్ఏ హెచ్చరించింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన VT-ATD అనే విమానంలో ఈ మార్పులు చేయాల్సి ఉండగా.. కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తన ఆడిట్‌లో అవి చేయలేదని, పైగా రికార్డుల్లో తప్పుడు ఎంట్రీలు చేశారని గుర్తించింది. అయితే, రికార్డుల మైగ్రేషన్ సమయంలో ప్లానింగ్ మిస్ అయిందని అంగీకరించిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, తప్పులను గుర్తించిన వెంటనే భాగాల మార్పు చేపట్టామని తెలిపింది. కానీ, డీజీసీఏ ఆరోపించిన తప్పుడు రికార్డులపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం. దీని బాధ్యులను చేస్తూ క్వాలిటీ మేనేజర్‌ను తొలగించడం, ఎయిర్‌వర్తినెస్ డిప్యూటీ మేనేజర్‌ను సస్పెండ్ చేయడం వంటి చర్యలు తీసుకున్నట్టు తెలిపింది.ఎయిరిండియా విమాన ప్రమాదంలో కీలకమైన బ్లాక్ బాక్స్ విశ్లేషణ ఇంకా కొనసాగుతోన్న విషయం తెలిసిందే. అనే విమానం సాధారణంగా దేశీయ, దుబాయ్, మస్కట్ వంటి అంతర్జాతీయ మార్గాల్లో సేవలు అందిస్తుంది. ఈ సమస్యను 2024 అక్టోబరులో నిర్వహించిన ఆడిట్ సమయంలోనే డీజీసీఏ మొదట గుర్తించింది. ఇంజిన్ విభాగాలు మార్చాల్సిన తేదీ తర్వాత కూడా కొన్ని ప్రయాణాలు చేసినట్టు సమాచారం. భారత విమాన ప్రమాదాల పరిశోధనా విభాగం లీగల్ సెల్ మాజీ అధికారి విభూతి సింగ్ మాట్లాడుతూ.. "ఇలాంటి లోపాలు వెంటనే సరిచేయాలి. సముద్రం పైన గాని, పరిమిత గగనతలంలో గాని విమానాలు నడిచేటప్పుడు ప్రమాద తీవ్రత అధికంగా ఉంటుంది. ఇది చాలా ఘోర తప్పిదం" అని అన్నారు.మొత్తం 23 భద్రతా ఉల్లంఘనలపై హెచ్చరికలు లేదా చర్యలు చేపట్టినట్టు పార్లమెంటులో ప్రభుత్వం 2023లో ప్రకటించింది. ఇందులో 3 కేసులు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, 8 కేసులు ఎయిరిండియాలకు సంబంధించినవే.

## మరోసారి కాల్పుల మోత.. మావోయిస్టు మృతి




**ఛత్తీస్‌గఢ్-నవభూమి:** బీజాపూర్ జిల్లాలో మరోసారి కాల్పుల మోత మోగింది. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. మరికొంతమందికి గాయాలు అయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భీకర కాల్పులు కొనసాగుతున్నాయి. బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ, సుకుమా నాలుగు జిల్లాలకు చెందిన డీఆర్‌జీ బలగాలతో పాటు ఎస్‌టీఎఫ్ బలగాలు ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.కాగా.. ఈ వర్షా కాలంలో మావోయిస్టులను నిదురపోనీయమంటూ గత ఆదివారం నాడు (జూన్ 29) నాడు నిజామాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా శపథం చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ దూకుడుగా కొనసాగుతోంది. గతంలో యాంటీ మావోయిస్టు ఆపరేషన్లు వర్షా కాలంలో నిలిపివేసేవారు. పెద్ద ఎత్తున నదులు, వాగులు, వంకలు పొంగడంతో అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఇబ్బందిగా మారుతుంది. ఈ క్రమంలో వర్షాకాలం నక్సలైట్లకు అనుకూల వాతావరణంగా భావించవచ్చు. కానీ కేంద్రహోంమంత్రి అమిత్ షా నిజామాబాద్‌లో మావోయిస్టులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ వర్షాకాలంలో మావోయిస్టులను నిదరపోయినీయమని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో హోంమంత్రి చెప్పిన విధంగా ఆపరేషన్ కగార్ వర్షాకాలంలో కూడా దూకుడుగా కొనసాగనుంది. ప్రస్తుతం ఇంద్రావతి నదికి పెద్ద ఎత్తున వరదలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నాలుగు జిల్లాలకు చెందిన డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ బలగాలు పెద్ద ఎత్తున ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రస్తుతం అటవీ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది.

## కుక్కను పెంచుకోవాలనుకునే వారికి బ్యాడ్ న్యూస్



**సూరత్-నవభూమి:** పెంపుడు కుక్కలను పెంచుకునే వారికి సూరత్ మహానగర పాలక సంస్థ (ఎస్ఎంసీ) చేదు వార్త చెప్పింది. ముఖ్యంగా కొత్త తీసుకు వచ్చిన ఓ నిబంధన తీవ్ర తలనొప్పిగా మారింది. తమ పెంపుడు కుక్కలను రిజిస్టర్ చేయించుకో వాలంటే.. శునకాన్ని పెంచుకునే యజమానులు ఇప్పుడు కనీసం పది మంది పొరుగువారితో పాటు తమ సొసైటీ అధ్యక్షుడి నుంచి కూడా 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' పొందడం తప్పనిసరి చేసింది. ఈ వివాదాస్పద నిబంధన సూరత్‌లోని పెట్‌లవర్స్‌లో తీవ్ర గందరగోళానికి దారితీసింది.ఎస్ఎంసీ ప్రవేశ పెట్టిన ఈ కొత్త నిబంధనతో.. పెంపుడు జంతువులను పెంచుకునే తమ హక్కు పొరుగువారి ఆమోదంపై ఆధారపడి ఉంటుందని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది తమ జీవితాలను మరింత క్లిష్టతరం చేస్తుందని భయపడుతున్నారు. ఈ నిబంధనపై పెద్ద ఎత్తున నిరసనలు చేస్తున్నారు. అయితే ఎస్ఎంసీ అధికారులు మాత్రం 2008 నాటి ఈ నిబంధనను సమర్థించుకుంటున్నారు. ఇటీవల అహ్మదాబాద్‌లో ఒక రోట్‌వీలర్ కుక్కకు సంబంధించిన ఘటన నేపథ్యంలో.. భవిష్యత్తులో తలెత్తే న్యాయపరమైన వివాదాలను నివారించడానికి ఇది ఒక ముందు జాగ్రత్త చర్య అని వివరిస్తున్నారు. ఈ పాటు యజమానులు తమ ఆధార్ కార్డు కాపీ, మున్సిపల్ పన్ను బిల్లు లేదా అద్దె ఒప్పందం, నోటరీ చేయబడిన అండర్‌టేకింగ్, కుక్క చిత్రం, టీకా రికార్డులు వంటి అనేక పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.సూరత్ జిల్లాలోని జంతువుల పట్ల క్రూరత్వాన్ని నివారించే సొసైటీ (ఎస్.పి.సి.ఎ) కార్యకర్త అషిత్ గాంధీ దీనిపై స్పందిస్తూ.. ఈ నిబంధనను చట్టవిరుద్ధం అని తెలిపారు. ఎన్ఓసీ నిబంధన గేదెల కోసం రూపొందించిన తీర్మానం ఆధారంగా ఉందని.. కుక్కలకు ఇది వర్తించదని వెల్లడిస్తున్నారు. ఈ నిబంధన రిజిస్ట్రేషన్ ప్రక్రియకు పెద్ద అడ్డంకిగా మారుతుందని తెలిపారు. పెంపుడు జంతువులను పెంచుకునే వారికి ముఖ్యంగా వీధి కుక్కలకు ఆహారం పెట్టే వారికి శత్రుత్వాన్ని పెంచుతుందని పెట్ ఓనర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇలాంటి నిబంధన ఏదీ లేదని అధికారులు తెలిపారు. అలాగే వడోదర మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం కుక్కల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తోంది. ఇండియన్ నేషనల్ కెన్నెల్ క్లబ్ కూడా ఎస్ఎంసీ షరతులను అసంబద్ధమైనవిగా అభివర్ణించింది. హౌసింగ్ సొసైటీలకు లేదా పొరుగువారికి ఇలాంటి పక్షపాతాలను విధించే హక్కు లేదని స్పష్టం చేసింది. పెరుగుతున్న అభ్యంతరాల దృష్ట్యా.. సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ నిబంధనను సవరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## తాలిబన్ సర్కారును గుర్తించిన రష్యా



**మాస్కో-నవభూమి:** అఫ్గానిస్థాన్‌లో అధికారం చేపట్టిన నాలుగేళ్ల తర్వాత తాలిబన్ సర్కారుకు గొప్ప విజయం దక్కింది. తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తిస్తున్నట్లు రష్యా తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు తాలిబన్ సర్కారును అధికారికంగా ఏ దేశం గుర్తించకపోవడంతో అంతర్జాతీయ రాజకీయాల్లో సంచలనంగా మారింది.తాలిబన్లు నియమించిన అఫ్గాన్ రాయబారి గుల్ హసన్ హసన్‌ను అనుమతిస్తూ అర్హత పత్రాలు అందజేసినట్లు రష్యా విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'ఇస్లామిక్ ఎమిరేట్స్ అఫ్గాన్ సర్కారుకు అధికారిక గుర్తింపు లభించడంతో ఇరు దేశాల మధ్య వివిధ రంగాల్లో నిర్మాణాత్మక ద్వైపాక్షిక సహకారం పెరుగుతుందని విశ్వసిస్తున్నాం' అని పేర్కొంది.

## అందం కోసం ఇంత రిస్కా.. తారల తళుకుల వెనుక యాంటీ ఏజింగ్ ఇంజెక్షన్లు

**న్యూఢిల్లీ-నవభూమి:**అందంగా ఉండాలని ప్రతీ ఒక్కరికి ఉంటుంది. అయితే ఆడవాళ్లలో ఇది కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఇక గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నవాళ్లకు అయితే.. అందం తప్పనిసరి. అందం లేకపోతే.. ఎంత టాలెంట్ ఉన్నా వారిని పక్కన పెట్టేస్తూ ఉంటారు. అందంగా కనిపించడం కోసం వాళ్లు పడే కష్టాలు అన్నీ ఇన్నీ కాదు. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే.. వయసు ఎంత పెరిగినా.. అందం మాత్రం అలాగే మెయింటైన్ చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. అందుకే చాలా మంది హీరోయిన్లు, గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నవాళ్లు.. అందం కోసం రకరకాల చికిత్సలు చేయించుకుంటారు. అయితే ఇవి చాలా డేంజర్ అని.. డాక్టర్లు పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ.. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఆకస్మిక గుండె పోటు మరణాలు సంభవిస్తున్నాయనేది నిపుణులు చెబుతున్న మాట. ఇటీవల హిందీ బిగ్ బాస్ కంటెస్టెంట్, కాంటా లగా సాంగ్ ఫేమ్, నటి షెఫాలీ జరివాలా అకస్మాత్తుగా చనిపోవడం.. ఆమె ఇంట్లో యాంటీ ఏజింగ్ ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్లు దొరకడం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారింది.

**షెఫాలీ జరివాలా మృతితో సంచలన విషయాలు**

గ్లామర్ ప్రపంచంలో అందం లేకపోతే.. వారు ఇండస్ట్రీకి అంతే త్వరగా దూరం అవుతారు. ఎవరో కొద్ది మంది తప్పితే.. చాలా మంది పరిస్థితి ఇదే. అందుకే చాలా మంది తమ అందాన్ని కాపాడుకునేందుకు అహర్నిషలు కృషి చేస్తూ ఉంటారు. ఇందుకోసం కొన్ని కఠిన నిర్ణయాలకు కూడా తలొగ్గుతారు. ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి అని తెలిసినప్పటికీ.. రకరకాల చికిత్సలు, ఇంజెక్షన్లు, మందులు వాడుతూ.. తమ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు బయటికి వచ్చిన ప్రతీసారి డాక్టర్లు, నిపుణులు హెచ్చరించినా మిగిలిన వాళ్లు వాటిని విస్మరిస్తున్నారు. ఇటీవల షెఫాలీ జరివాలా మృతి తర్వాత.. ఆమె ఇంట్లో జరిపిన సోదాల్లో ఈ యాంటీ ఏజింగ్ ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్లు దొరికినట్లు తెలుస్తోంది. అయితే ఆమె గత కొన్నేళ్లుగా వాటిని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఇక ఆమె ఉపవాసం చేస్తూ.. ఏమీ తినకుండానే ఆ ట్యాబ్లెట్లు వేసుకోవడం వల్ల బీపీ పడిపోయి.. గుండెపోటు వచ్చి ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు.. షెఫాలీ జరివాలా మృతికి సంబంధించిన కారణాలను తెలుసుకునేందుకు.. ఆమె మలవిసర్జకాన్ని కూడా టెస్ట్ చేసేందుకు శాంపిల్స్ పంపించినట్లు తెలుస్తోంది. మృతికి సంబంధించిన సరైన వివరాలు పోస్ట్ మార్టంలో రానప్పుడు ఇలా చేస్తారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.యాంటీ ఏజింగ్ ట్రీట్‌మెంట్ అంటే పెరుగుతున్న వయసును కనిపించకుండా చేసేందుకు తీసుకునే చికిత్స. సాధారణంగా ఎవరికైనా వయసు పెరిగే కొద్దీ మొహం మీద ముడతలు, నుదిటిపైన గీతలు, కళ్ల కింద చర్మం నల్లగా మారుతుంది. ఇలా రాకుండా చేసేందుకు కాస్మొటిక్ సర్జరీలు, ఇంజెక్టబుల్ ఫిల్లర్లు, బొటాక్స్ వంటివి చేస్తూ ఉంటారు. వయసు పెరిగినపుడు వచ్చే మార్పులను తగ్గించడానికి ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్లు వాడతారు. వీటిలో ఎక్కువగా వినిపించే పేరు బొటాక్స్. ఇది చాలా పవర్‌ఫుల్ ఇంజెక్షన్. నుదుటిపై గీతలు, కళ్ల కింద ముడతలు, ముక్కు చుట్టూ చర్మంపై గీతలు వంటి వాటిని తగ్గించేందుకు ఈ బొటాక్స్ ఇంజెక్షన్‌ను ఉపయోగిస్తారు. చర్మం అందంగా మెరిసేందుకు బొటాక్స్ ఇంజెక్షన్ ఉపయోగించేందుకు ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ 20 ఏళ్ల క్రితమే అనుమతులు ఇచ్చింది.ఇక చర్మం లోపల ఇచ్చే ఇంజెక్షన్లను డెర్మల్ ఫిల్లర్లు అంటారు. వయసు పెరిగే కొద్దీ.. చర్మంలో కొల్లాజెన్ తగ్గుతుంది. ఈ కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడానికి ఈ డెర్మల్ ఫిల్లర్లు ఇస్తారు. ఇక మరీ ముఖ్యమైంది గ్లూటాతియోన్ ఇంజెక్షన్. చాలామంది వృద్ధాప్య లక్షణాలను తగ్గించుకునేందుకు ఈ గ్లూటాతియోన్ ఇంజెక్షన్లను వాడుతున్నారు. ఈ గ్లూటాతియోన్.. శరీరంలోని కణాలకు నష్టం జరగకుండా నిరోధించే యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఈ గ్లూటాతియోన్‌ను సాధారణంగా ఇంట్రావీనస్ ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్ల రూపంలో తీసుకుంటారు. సాధారణంగా గ్లుటాతియోన్ మనుషుల శరీరంలో ముందు నుంచే ఉంటుంది. కానీ వయసు పెరిగే కొద్దీ అది ఉత్పత్తి కావడం తగ్గుతుంది. ఈ క్రమంలోనే చర్మం రంగు మంచిగా మారేందుకు.. దీన్ని బయటి నుంచి చాలా మంది తీసుకుంటారు. అయితే గ్లూటాతియోన్ వల్ల సైడ్ ఎఫెక్ట్ ఉండటంతో దీనికి ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదం కల్పించలేదని నిపుణులు చెబుతున్నారు.

**యాంటీ ఏజింగ్ ట్రీట్‌మెంట్‌కు భారీ బిజినెస్**

ప్రస్తుత కలర్‌ఫుల్ ప్రపంచంలో ఈ యాంటీ ఏజింగ్ ట్రీట్‌మెంట్‌కు బాగా డిమాండ్ ఏర్పడింది. హీరోహీరోయిన్లు మాత్రమే కాకుండా ఇతర సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా వీటికి అలవాటు పడుతున్నారు. ఇవి ప్రమాదకరమని తెలిసినప్పటికీ.. వాటిని వాడటం మాత్రం ఆపడం లేదు. అంతేకాకుండా ఇది పెద్ద బిజినెస్‌గా మారిపోయింది. కొన్ని నివేదికల ప్రకారం.. ఈ యాంటీ ఏజింగ్ ట్రీట్‌మెంట్ మార్కెట్ విలువ రూ.2 వేల కోట్లకుపైనే ఉంటుందని అంచనా. ఈ యాంటీ ఏజింగ్ ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్లు అన్నింటినీ డెర్మటాలజిస్ట్‌లు సూచిస్తేనే తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాలా మంది మార్కెట్లలో విచ్చలవిడిగా దొరుకుతున్న ఈ యాంటీ ఏజింగ్ ఇంజెక్షన్లతో చాలా మంది ఎలాంటి డాక్టర్ల సూచనలు లేకుండా వాడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.యాంటీ ఏజింగ్ ట్రీట్‌మెంట్‌పై సెలబ్రిటీల వ్యాఖ్యలు

ఇలాంటి ఇక షెఫాలీ జరివాలా మృతి వేళ.. యాంటీ ఏజింగ్ ట్రీట్‌మెంట్ గురించి పలువురు హీరోయిన్లు స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేసిన బాలీవుడ్ నటి మల్లికా షెరావత్.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని సూచించారు. తాను ఎలాంటి ఫిల్టర్లు వాడలేదని.. మేకప్ వేసుకోలేదని.. జుట్టుకు కూడా ఏం చేయించలేదని తెలిపారు. బొటాక్స్, ఆర్టిఫీషియల్ కాస్మెటిక్ ఫిల్లర్స్ వద్దని పేర్కొన్నారు. ఇక మరో నటి కరీనా కపూర్ కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను బొటాక్స్‌కు వ్యతిరేకమని చెప్పారు. ఆరోగ్యం గురించి తాను శ్రద్ధ తీసుకుంటానని.. ఆరోగ్యంగా ఉండటం, సహజమైన చికిత్సలు తీసుకోవడం వంటివి చేస్తానని తెలిపారు. విశ్రాంతి తీసుకోవడం.. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కొంత సమయం గడుపుతానని వెల్లడించారు. ఇంజెక్షన్లు, సర్జరీల లాంటి వాటి జోలికి వెళ్లకపోవడం మంచిదని కరీనా తెలిపారు.



## వర్షాల్లో పసికందుల సమస్యలు

ఎక్కువ తేమతో కూడిన చల్లని వానాకాలం వాతావరణంలో పసికందుల చర్మం మీద సూక్ష్మజీవులు విస్తృతంగా వృద్ధి చెందుతూ ఉంటాయి. పసికందుల శరీరాల్లో ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించే వ్యవస్థ బలహీనంగా ఉంటుంది కాబట్టి వాతావరణ మార్పులను పసి చర్మాలు తట్టుకోలేవు. కాబట్టి ఈ కాలంలో ఈ కింది జాగ్రత్తలు పాటించాలి.పసిపిల్లలకు తేలికైన కాటన్ దుస్తులు వేయాలి. పొడవాటి చేతుల దుస్తులు వేస్తే, దోమ కాటు నుంచి కూడా రక్షణ దొరుకుతుంది.ప్రతి రెండు గంటలకోసారి డయాపర్ మారుస్తూ ఉండాలి. లేదంటే తడిచిన వెంటనే మారుస్తూ ఉండాలి. ఇలా చేస్తే కటి ప్రాంతంలో తేమను నియంత్రించగలుగుతాం. అలాగే రోజులో 2 నుంచి 4 గంటల పాటు డయాపర్ లేకుండా పిల్లలను వదిలేయాలి.పసి పిల్లలకు కల్తీ లేని తాజా కొబ్బరినూనె పట్టించి, మర్దన చేయాలి. పసికందుల చర్మం లోపలి పొరల్లోకి ఈ నూనె తేలికగా ఇంకిపోతుంది.వానాకాలం వాతావరణం మూలంగా పిల్లల రోగనిరోధకశక్తి బలహీనంగా ఉంటుంది కాబట్టి ఇన్‌ఫెక్షన్లు తేలికగా సోకుతూ ఉంటాయి. కాబట్టి మురికితో కూడిన పరిసరాలకు, ఇన్‌ఫెక్షన్లు సోకిన వారికి పసికందులను దూరంగా ఉంచాలి.దోమల మందులకు బదులుగా దోమ తెరలు వాడుకోవాలి.ఆరోగ్యమైన చర్మం కోసం..ఫ ప్రతి రోజూ స్నానం చేయిస్తూ, చర్మాన్ని శుభ్రంగా ఉంచాలి. స్నానం కోసం సున్నితమైన క్లీన్సర్, గోరువెచ్చని నీళ్లు వాడాలి. స్నానం చేయించిన వెంటనే, చర్మాన్ని రుద్దకుండా, పొడిగా తుడవాలి.ఫ స్నానం తర్వాత కొబ్బరి నూనె పూయడం వల్ల, పిల్లల చర్మం తేమను సంతరించుకుని, దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయి.



# కలలు కూలిపోయాయి..
# స్థైర్యం నిలబెట్టింది!



ఉత్సాహం పరవళ్లు తొక్కడం అంటే ఏంటో మరియాను చూస్తే తెలుస్తుంది. పదిమందికీ సేవ చేయాలంటే వైద్యవిద్య చదవాలని చిన్నప్పుడే నిర్ణయించుకుంది తను. కలల సాకారం దిశగా అడుగులు వేస్తున్న ఆ అమ్మాయిని విధి చక్రాల కుర్చీకి పరిమితం చేసింది. మరియా బెదరలేదు... కష్టాలను ధిక్కరిస్తోంది... విధిని వెక్కిరిస్తోంది...
**కలలు కూలిపోయాయి.. స్థైర్యం నిలబెట్టింది!**

కొచ్చిలో ఓ మధ్యతరగతి కుటుంబం మరియా బిజు వాళ్లది. నాన్న పీటర్ వ్యాపారి. అమ్మ సునీ గృహిణి. పేదలకు అమ్మానాన్నలు చేసే సాయం చూశాక తనూ తోటివారికి తోడ్పడాల నుకుంది. ఇందుకు డాక్టర్ అవ్వడమే మంచి మార్గమని నిర్ణయించుకుం ది. ఇంటర్ తర్వాత మెడిసిన్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి తొడుపుళా అఘర్ మెడికల్ కాలేజీలో చేరింది. ఎప్పుడూ చలాకీగా, ఉత్సాహంగా ఉండే మరియా కొద్ది రోజుల్లోనే 'చాలా చురుకైన అమ్మాయి'గా పేరు తెచ్చుకుంది. రోజులు ఇంతే హాయిగా సాగిపోయి ఉంటే బాగానే ఉండేది. కానీ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న ఆమె జీవితం అనుకోని మలుపు తిరిగింది. ఆ రోజు జూన్ 5, 2016. వర్షం వస్తోందని ఆరేసిన దుస్తులు తెచ్చుకోవడానికి బాల్కనీలోకి వెళ్లింది. అప్పటికే ఆ చోటంతా వర్షపు నీటితో నానిపోయి ఉంది. చీకట్లో అది గమనించలేకపోయింది. రెండో అంతస్తులో ఉన్న ఆ బాల్కనీ నుంచి జారి కింద పడిపోయింది. రక్తపు మడుగులో అచేతనంగా ఉన్న ఆమెని ఆసుపత్రికి తరలించారు. చేతులు, ముఖం, కాళ్లు, వెన్నెముకలకు ఫ్రాక్చర్లు అయ్యాయి. ఐసీయూ నుంచి బయటకు రావడానికే రెండు నెలలు పట్టింది. వెన్నెముక గాయం కారణంగా చక్రాల కుర్చీకే పరిమితమవ్వాలని తెలిసి కుప్ప కూలిపోయింది మరియా. 'నా నడుం కింద నుంచి శరీరం మొత్తం చచ్చుబడి పోయింది. పట్టుమని పదినిమిషాలు కూడా ఒక చోట ఉండటానికి ఇష్టపడని నేను ఇలా కదల్లేని స్థితికొస్తానని అనుకోలేదు. తల్చుకుంటే భరించలేని దుఃఖం ఆవరించేది. అమ్మానాన్న ధైర్యం చెప్పడంతో కోలుకోవడం మొదలు ెట్టా. వరసగా చాలా సర్జరీలు జరిగాయి. ఆసుపత్రి నుంచి బయటకు రావడానికి నాలుగు నెలలు పట్టింది. అప్పటి నా మానసిక స్థితి చూసి వెల్లూరు రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్చారు. తర్వాత పరిస్థితిలో కొద్దిగా మార్పు వచ్చింది. నా అంతట నేను బ్రష్ చేసుకోవడం, చెంచా పట్టుకొని తినడం వంటి పనులన్నీ నేర్చుకున్నా. ఆ సమయంలో అమ్మ, నా తోబుట్టువులు నీడలా నాతోనే ఉండేవారు. నాలో నిండిన నిరుత్సాహం అమ్మ వల్ల కొంచెం కొంచెంగా దూరమైంది. డాక్టరు కావాలనే నా లక్ష్యానికి వైకల్యం అడ్డుకాకూడదనుకున్నా. తిరిగి చదువుకుంటా అంటే ఇంట్లో వాళ్లూ ప్రోత్సహించార'ని గుర్తు చేసుకుంది మరియా.ప్రమాదం జరిగిన ఏడాది తర్వాత కాలేజీలో అడుగుపెట్టింది. చక్రాల కుర్చీలోనే క్లాసులకు వెళ్లేది. ఏదైనా రాద్దామంటే చేతివేళ్లు మొరాయించేవి. వాటిలో కదలిక తీసుకురావడం కోసం ఖాళీ సమయంలో చిత్రలేఖనాలు వేయడం, వయొలిన్ వాయించడం వంటి అభిరుచులతో ప్రయత్నించేది. వీటికి ఫిజియోథెరపీ కూడా తోడయ్యింది. చదువుల్లో తోటి విద్యార్థినులు ఆమెకు అండగా నిలిచారు. దాంతో మొదటి ఏడాది పరీక్షలకు సిద్ధమైంది. స్క్రైబ్ సాయాన్ని తీసుకోమన్నారు కాలేజీ నిర్వాహకులు. 'ఎంబీబీఎస్ పరీక్షలను ఆ కోర్సు చదివే విద్యార్థి మాత్రమే స్క్రైబ్‌గా పనికొస్తారు. అలా కుదరక పోయేసరికి నేనే రాద్దామని నిశ్చయించుకున్నా. కానీ చాలా కష్టమైంది. పెన్ పట్టుకొని రాయడానికి ఎంతో సాధన చేసేదాన్ని. వేళ్లు విపరీతంగా నొప్పి పెట్టేవి. నాలుగైదు గంటలు కష్టపడి సాధన చేసేదాన్ని. నెలరోజుల తర్వాత రాతపై పట్టుసాధించా. అలా ఆ ఏడాది పరీక్షలు రాసి పాసయ్యాను. నాలుగేళ్ల కోర్సును 64 శాతం మార్కులతో పూర్తి చేయగలిగా. నా కల సర్జన్ అవ్వాలని. శస్త్రచికిత్స చేయడానికి నా చేతివేళ్లను ఇంకా సిద్ధం చేసుకోవాలి. ఇటీవలే హౌస్‌సర్జన్‌గా చేరా. ప్రమాదం జరిగినప్పటి నుంచి అమ్మ నా నీడలా ఉంటూ సేవలు చేస్తోంది. తన రుణం తీర్చుకోవాలంటే నేను పేదలకు ఉచితంగా వైద్యం చేయాలి. నన్ను నేను నిరూపించుకుని, నాలాంటి వారికి నేనో ఉదాహరణగా ఉండాలన్నదే నా కల' అని చెప్పే మరియా తనకిష్టమైన బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌లను ఆడటంతోపాటు బొమ్మలూ చాలా చక్కగా వేస్తుంది. తన చిత్రలేఖనాలకు సోషల్‌మీడి యాలో బాగా అమ్ముడు పోతూంటాయి. తన జీవితాన్నే పట్టుదలకు ప్రతిరూపంగా చూపుతూ యువతలో స్ఫూర్తినింపే వక్తగానూ మారింది.

# ఆసక్తి నుంచి ఆశయంగా
# మారిన స్కేటింగ్ తార



ఐస్ రింక్‌పై తొలిసారి స్కేట్లతో నడిచిన ఏడేళ్ల చిన్నారి తార.. ఇప్పుడు ఒలింపిక్స్ వేదికపై దేశాన్ని ప్రాతినిధ్యం వహించాలనే సంకల్పంతో స్కేటింగ్‌ను జీవిత లక్ష్యంగా మలుచుకుంది. అమెరికా పౌరసత్వాన్ని వదిలేసి, భారత్ గర్వపడే అథ్లెట్‌గా మారడానికి ఆమె చేసిన త్యాగాలు, ఎదుర్కొన్న విమర్శలు, సాధించిన విజయాలు ప్రతి యువతికి ప్రేరణగా నిలుస్తున్నాయి.

ఫిగర్ స్కేటింగ్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం కోసం అమెరికా పౌరసత్వాన్ని వదులుకుంది భారత సంతతికి చెందిన తారా ప్రసాద్. జాతీయ పోటీల్లో విజేతగా నిలుస్తూ 2026 వింటర్ ఒలింపిక్స్ మీద గురి పెట్టిన 25 ఏళ్ల తార ప్రస్థానం ఇది.ఏడేళ్ల వయసులో మొదటిసారిగా ఐస్ రింక్ మీద అడుగుపెట్టింది తార. ఆ తర్వాత పదేళ్ల వరకూ ఆ క్రీడను ఒక ఆహ్లాదకరమైన కాలక్షేపంగానే పరిగణించింది. కానీ ప్రపంచంలోని అతి పెద్ద క్రీడా వేదిక మీద భారత్‌కు ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదుగుతానని ఊహించలేదు. అమెరికా అయోవాలో పుట్టిన తార 2019లో భారత్‌కు తిరిగొచ్చింది. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజేతగా నిలిచింది. 'ఇప్పుడు ఈ క్రీడ పట్ల మక్కువ బాగా పెరిగింది. అయితే చిన్నప్పటిలాగే రింక్‌లోకి అడుగుపెట్టి స్కేటింగ్ చేయడంలో ఉండే ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తూనే ఉన్నాను. కానీ ఈ క్రీడ ద్వారా రాబోయే ఒలింపిక్స్‌లో స్వదేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలనే పట్టుదల నాలో పెరిగింది. అందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాను' అంటూ ఒక సందర్భంలో వివరించింది.

**ఆమెది అథ్లెట్ల కుటుంబం**

తారది తమిళనాడుకు చెందిన అథ్లెట్ల కుటుంబం. ఆమె తల్లి కవిత రామస్వామి కూడా ఏడేళ్ల వయసులోనే అథ్లెటిక్స్‌లోకి అడుగు పెట్టారు. కవిత తండ్రి, తార తాతయ్య, 87 ఏళ్ల వి.రామస్వామి ఇప్పటికీ మాస్టర్స్ అథ్లెటిక్స్‌ల్లో పాల్గొంటున్నారు. కవిత కూడా ఇప్పటికీ పరుగు పందేల్లో పాల్గొంటూ ఉంటారు. 'స్కేటింగ్ అంటే రింక్ దగ్గరకు వెళ్లడమే కాదు. ఆ క్రీడకుపోషకాహారం, శరీర దారుఢ్యం, మర్దన చికిత్సల్లాంటివి అవసరం. స్కేటింగ్ పలు రకాల క్రీడల సమాహారం లాంటిది' అంటున్నారు తార తల్లి కవిత. ఈమె గతంలో 1990 బీజింగ్ ఏసియన్ గేమ్స్ క్యాంప్‌లో పరుగుల రాణి పి.టి.ఉషతో కలిసి శిక్షణ పొందారు. తార గురించి ప్రస్తావిస్తూ, 'తార, ఏదైనా చేయాలని నిర్ణయించుకుంటే ఆ పని అయ్యేదాకా వదిలిపెట్టదు. ఆమె మెదడు చురుగ్గా పని చేస్తుంది. ఆ వేగాన్ని అందుకుని, ఆమె మనసును అర్థం చేసుకోవడం చాలా కష్టం' అంటూ వివరించారు.

విమర్శకుల నోళ్లు మూయించి...భారత దేశానికి తిరిగొచ్చిన ప్రారంభంలో ఆమెకెలాంటి క్రీడా లక్ష్యాలూ లేవు. అప్పటివరకూ సరదా కోసమే స్కేటింగ్ చేసేది. కానీ అస్వస్థతతో దీర్ఘకాలం పాటు క్రీడకు దూరమైన తర్వాత, ఫిగర్ స్కేటింగ్ పట్ల ఆమెకు మక్కువ పెరిగింది. అప్పటికే భారత పౌరసత్వం పొందడంతో, రాబోయే ఒలింపిక్స్‌లో స్వదేశానికి ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకుంది. కానీ పౌరసత్వం పొంది, క్రీడాపరమైన విజయాలు సాధించడం మొదలుపెట్టిన తర్వాత, సామాజిక మాధ్యమాల్లో ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కోవలసి వచ్చింది. 'ఆసియ గేమ్స్‌తో పాటు నాలుగు ఖండాల పోటీల్లో పాల్గొన్న తర్వాత, ఆన్‌లైన్‌లో నా మీద నిందలు మొదలయ్యాయి. అయితే అవన్నీ వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగిస్తాయని నేను అనుకోవడం లేదు. వింటర్ స్పోర్ట్స్ పట్ల అందరి ఆసక్తినీ పెంచడానికి అవే విమర్శలు సహాయపడతాయని ఆశిస్తున్నాను. ఆన్‌లైన్‌లో నన్నెంతో మంది అవమానిస్తూ ఉంటారు. చంపుతామని బెదిరిస్తూ ఉంటారు. అయినా నేను బెదరను' అంటున్న తార 'సవాళ్లు ఉంటాయని తెలిసీ నేనీ దారిని ఎంచుకున్నాను. కాబట్టి చేతులెత్తేసే ప్రసక్తే లేదు' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో విమర్శకుల నోళ్లు మూయించింది.

అదే లక్ష్యం...ఫిగర్ స్కేటింగ్‌లో కొరియోగ్రఫీ, కాస్ట్యూమ్స్ కీలకమనీ, అవి రెండూ మ్యూజిక్ థీమ్‌తో సరితూగేలా చూసుకుంటూ ఉంటాననీ అంటున్న తార, గతంలో పద్మావతి సినిమా సౌండ్ ట్రాక్‌తో పాటు, ఎ.ఆర్.రెహమాన్ అధీరా పాటలకు ప్రదర్శనలిచ్చింది. 2022, 2023, 2025 జాతీయ ఛాంపియన్‌షిప్ విజేత అయిన తార, గత ఏడాది స్లొవేనియాలోని అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లో రెండు రజత పతకాలను కూడా గెలుచుకుంది. ప్రస్తుతం, వచ్చే ఏడాది వింటర్ ఒలింపిక్స్‌లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ పోటీలకు అర్హత సాధించే ఈవెంట్ ఈ సెప్టెంబరులో బీజింగ్‌లో జరగబోతోంది. అయితే అర్హత సాధించినా, సాధించకపోయినా, స్కేటింగ్ మాత్రం కచ్చితంగా కొనసాగిస్తాననీ, ఒలింపిక్స్‌తో సంబంధం లేని వ్యక్తిగత లక్ష్యాలు తనకెన్నో ఉన్నాయనీ, తాను అన్వేషించవలసినవి కూడా ఎన్నో ఉన్నాయనీ అంటోంది. ఒకవేళ తార వింటర్ ఒలింపిక్స్‌కు అర్హత పొందితే, ఈ పోటీల్లో పాల్గొనే అర్హత సాధించిన మొట్టమొదటి భారతీయ ఫిగర్ స్కేటర్‌గా గుర్తింపు పొందగలుగుతుంది.

భిన్నాభిరుచులు...యూనివర్శిటీ ఆఫ్ కొలరాడోలో కంప్యూటర్ సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విద్యార్థి అయిన తార, తన అభిరుచిని ఫిగర్ స్కేటింగ్‌కే పరిమితం చేయలేదు. ప్రపంచాన్ని చుట్టిరావడం, సొంత వ్యాపారాన్ని కలిగి ఉండడం, డైమండ్ ఫేస్ ఆఫ్ లాంగ్స్ పీక్‌ను అధిరోహించడం, భారతదేశంలో ఫిగర్ స్కేటింగ్ అభివృద్ధికి సహాయపడడాన్ని తన లక్ష్యాలుగా ప్రకటించుకుంటోంది. స్కేటింగ్ తర్వాత తానెక్కువగా ఇష్టపడే క్రీడ పర్వతారోహణ అనీ, అప్పుడప్పుడూ హైకింగ్‌కు కూడా వెళ్తూ ఉంటాననీ అంటోంది. అలాగే తార, స్కేటింగ్ కోసం తన దుస్తులను తానే డిజైన్ చేసుకుని, కుట్టుకుంటూ ఉంటుంది.



# సూపర్ ఉమన్
# లిల్లీసింగ్!



మూడో తరగతి చదివే చిన్నారికి 'ద రాక్ డ్వైన్' అంటే.. బెడ్‌రూంలో కటౌట్ పెట్టుకునేంత ఇష్టం. దీంతో అంతా తనని రాక్ సింగ్ అని పిలిచేవారు. డ్వైన్‌ను సూపర్‌మ్యాన్‌గా భావించిన ఆ చిన్నారి.. తనని సూపర్ ఉమన్‌గా ఊహించుకుంది. తన ఊహ అక్కడితో ఆగిపోలేదు. తనతోనే పెరిగి పెద్దై నేడు సూపర్ ఉమన్ లిల్లీసింగ్ గా ఎదిగింది. కామెడీ కంటెంట్ వీడియోలను యూట్యూబ్‌లో పోస్టు చేస్తూ సోషల్ మీడియా స్టార్‌గానే గాక, కోట్లమంది ఫాలోవర్స్‌తో ప్రపంచంలోనే పాపులర్ యాక్టర్, ర్యాపర్, వ్లాగర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది.

కెనడాలో స్థిరపడిన పంజాబీ దంపతులు సుఖ్విందర్ సింగ్, మల్విందర్ సింగ్‌ల రెండో సంతానంగా 1988 సెప్టెంబర్ 26న ఒంటారియాలోని స్కార్‌బరోలో లిల్లీ సైనీ సింగ్ పుట్టింది. లిల్లీకి నీనా అనే అక్క ఉంది. స్కార్‌బరోలోనే విద్యనభ్యసించిన లిల్లీ... యార్క్ యూనివర్సిటీలో సైకాలజీలో డిగ్రీ చదివింది. డిగ్రీలో ఉండగా లిల్లీ భాంగ్రా నృత్యాన్ని నేర్చుకుంది.

**సూపర్ ఉమన్..**డిగ్రీ పూర్తయ్యాక కలెక్షన్స్ ఏజెన్సీలో ఉద్యోగంలో చేరినప్పటికి, అది తనకి నచ్చకపోవడంతో.. జాబ్ వదిలేసి 2010లో 'సూపర్ ఉమన్' పేరిట యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించింది. కామెడీ, ఫన్నీ వీడియోలు రూపొందించి తన ఛానల్‌లో పోస్టుచేసేది. పురుషులపై ప్యారడీ, తన తల్లిదండ్రులు, ఇంకా ఇతర కుటుంబ సభ్యులను అనుకరిస్తూ లిల్లీ చేసే కామెడీని ఎక్కువమంది లైక్ చేసేవారు. లిల్లీ చేసిన తొలి వీడియో 'అఫీషియల్ గైడ్ టు బ్రౌన్ గార్ల్స్'లో భారతీయ సంప్రదాయ దుస్తులు వేసుకుని వ్యంగ్యం, కామెడీలతో హాస్యాన్ని రక్తికట్టించడంతో బాగా వైరల్ అయింది. దీంతో లిల్లీ ఛానల్‌ను ఫాలో అయ్యేవారి సంఖ్య కోటి దాటింది. ఈ ఉత్సాహంతో 'సూపర్ ఉమన్ వ్లాగ్స్' పేరిట రెండో యూట్యూబ్ ఛానల్‌ను క్రియేట్ చేసింది. ఈ ఛానల్‌లో తన డైలీ రొటీన్ యాక్టివిటీ వీడియోలు పోస్టు చేసేది.

**ఫోర్బ్స్ టాప్‌టెన్‌లో..**లాస్ ఏంజిల్స్‌కు మకాం మార్చి తన వీడియోలతో రాకెట్‌లా దూసుకుపోయి కోటిన్నరకు పైగా సబ్‌స్క్రైబర్స్‌తో 10.5 మిలియన్ డాలర్లను సంపాదించి 2017లో ఫోర్బ్స్ అత్యధిక ఆదాయం కలిగిన యూట్యూబ్ స్టార్స్ టాప్ టెన్‌లో లిల్లీ సింగ్ నిలిచింది. తన ప్రతిభతో అనేక అవార్డులు అందుకుంది.

మంచినటిగానూ...యూట్యూబర్‌గా బిజీగా ఉంటూనే హాలీవుడ్ బాలీవుడ్ సినిమాల్లో నటించింది. 'డాక్టర్ క్యాబీ', బాలీవుడ్ సినిమా'స్పీడీ సింగ్స్, థ్యాంక్యూలలో నటించగా, బబుల్స్ అండ్ మిస్టీ అనే యానిమేటెడ్ సినిమాకు గాత్రం అందించింది. తరువాత హాలీవుడ్ సినిమా ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్', 'బ్యాడ్ మామ్స్‌లో నటించింది. ఓ పంజాబీ సాంగ్‌ను ర్యాప్ చేసి పాడడంతో బాలీవుడ్ సినిమా గులాబ్ గ్యాంగ్‌లో పెట్టారు. కాగా అనేక సామాజిక అంశాలపై స్పందించే లిల్లీ సింగ్ ఈ ఏడాది జరిగిన గ్రామీ అవార్డ్స్ ఈవెంట్‌లో 'ఐ స్టాండ్ విత్ ఫార్మర్స్' అని రాసి ఉన్న మాస్క్ ధరించి ఇండియాలో రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు తెలిపింది.

**ఎ లిటిల్ లేట్ విత్ లిల్లీసింగ్...**నిర్విరామంగా వీడియోలతో అలరించిన లిల్లీసింగ్ 2018 నవంబర్‌లో "గత ఎనిమిదేళ్లుగా మానసికంగా, శారీరకంగా అలసిపోయాను. కొద్దిరోజులు వీడియోలు చేయలేను" అని చెప్పి కొద్దికాలం బ్రేక్ తీసుకుంది. తర్వాత 2019లో "నేను 'బైసెక్సువల్‌ని' అని ట్వీట్ చేసి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని కొందరు విమర్శిస్తే, మరికొందరు ఆమె నిజాయితీని మెచ్చుకున్నారు. ఇదే ఏడాది కార్సన్ నిర్వహించే ఎన్‌బీసీ షోను లిల్లీ సింగ్ చేపట్టి, అర్ధరాత్రి ఒంటిగంటకు ప్రసారమయ్యే 'ఎ లిటిల్ లేట్ విత్ లిల్లీసింగ్'కు వ్యాఖ్యాతగా మారింది. దీంతో లేట్ నైట్ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న తొలి మహిళగా లిల్లీసింగ్ నిలిచింది. కాగా ఈ షోను ఈ ఏడాది ముగిస్తున్నట్లు ఎన్‌బీసీ ప్రకటించింది.చివరి ఎపిసోడ్ జూన్ 3న ప్రసారం కానుంది.

**సహాయ మీడియా**

# బ్లౌజ్ మేనియా!



పండగ వచ్చిదంటే కొత్త ట్రెండ్స్ కోసం మహిళలందరూ ఎదురుచూస్తూ ఉంటారు. ఈ పండగకు రకరకాల బ్లౌజ్ డిజైన్లు మార్కెట్లోకి ప్రవేశించాయి. ఆ డిజైన్స్ ఏమిటో.. అవి ఎలాంటి చీరలపై ధరించటానికి పనికొస్తాయో చూద్దాం..

**మిర్రర్ వర్క్ బ్లౌజ్‌లు**

బ్లౌజ్‌లపై అద్దాలను కుట్టడం ఒకప్పటి ప్యాషన్. మళ్లీ అది ఒక ట్రెండ్‌గా మారింది. ఈ బ్లౌజ్‌లను చీరలపైనే కాకుండా లెహంగాలపై కూడా వేసుకోవచ్చు. ఈ బ్లౌజ్‌లు కుట్టించుకోవటానికి అనువైన బ్లైజ్ పీస్‌లు మార్కెట్లో అందుబాటులో లభిస్తున్నాయి.

**డోరీ బ్లౌజ్**

పార్టీలకు వెళ్లినప్పుడు- అందరిని ఆకర్షించటానికి వేసుకొనే బ్లౌజ్ ఇది. దీనిని ఏ చీర మీద ధరించినా బావుంటుంది.

**ఫుల్ స్లీవ్ బ్లౌజ్**

ఈ బ్లౌజ్ వేసుకుంటే హుందాతనం దానంతట అదే వచ్చేస్తుంది. వీటిని చీరలపైనే కాకుండా లెహంగాలపై కూడా ధరించవచ్చు. కొందరికి చేతులపై చిన్న చిన్న మచ్చలు ఉంటాయి. ఇలాంటి వారు ఈ బ్లౌజ్‌లను ధరిస్తే మచ్చలు బయటకు కనిపించవు. ""

**కటౌట్ బ్లౌజ్**


నైట్ పార్టీలకు ఎక్కువ మంది ఈ డిజైన్‌ను ఎంపిక చేసుకుంటారు. ఈ బ్లౌజ్ వేసుకుంటే శరీరాకృతి స్పష్టంగా కనిపిస్తుంది.'

**స్వీట్‌హార్ట్ బ్లౌజ్**

ప్రస్తుతం ట్రెండింగ్‌లో బ్లౌజ్ డిజైన్ ఇది. దీనిపై రకరకాల పూసలు వేసి కుట్టడం కూడా ఒక ప్యాషన్‌గా మారింది. ఇది వయస్సు పైబడిన వారికి కాకుండా అమ్మాయిలకు ఎక్కువగా నప్పుతుంది.

**స్పగాటీ స్ట్రాప్ బ్లౌజ్**

ఈ మధ్యకాలంలో చీరలను కూడా రకరకాల పద్ధతులు కడుతున్నారు. వీటికి కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను జోడిస్తున్నారు. ఇలాంటి చీరలకు ఈ స్పగాటీ స్ట్రాప్ బ్లౌజ్ నప్పుతుంది.



## మొక్కలకు ఎప్పుడు నీళ్లు పోయాలి



మనం ఇంటి చుట్టూరా లేదంటే బాల్కనీల్లో మొక్కలను పెంచుతూ ఉంటాం. వాటి స్వభావాన్ని అనుసరించి రోజూ నీళ్లు పోస్తూ ఉంటే మొక్కలు చక్కగా పెరుగుతాయి. మొక్కలకు ఏ సమయంలో నీళు పోస్తే మంచిదో తెలుసుకుందాం...

సూర్యోదయానికి ముందే మొక్కలకు నీళ్లు పోయాలి. ఈ సమయంలో నేల లేదా కుండీలోని మట్టి చల్లగా ఉంటుంది. దీంతో మొక్కలు మెల్లగా నీటిని పీల్చుకుంటాయి. ఫలితంగా వేర్లు, కాండం, ఆకులు పూర్తిగా తేమతో నిండుతాయి. రోజంతా ప్రసరించే సూర్యరశ్మిని, వేడిని తట్టుకుని నిలబడతాయి. సూర్యోదయం తరవాత, మధ్యాహ్న సమయాల్లో మొక్కలకు నీళ్లు పోయకూడదు. అలా పోస్తే ఆకులు, వేర్లు దెబ్బతిని మొక్కలు త్వరగా ఎండిపోతాయి.సాయంత్రం సూర్యాస్తమయం వెంటనే మొక్కలకు నీళ్లు పోయకూడదు. మొక్క భాగాలు, మట్టి చల్లబడే వరకూ ఆగాలి. చీకటి పడకుండా వెలుగు ఉన్నప్పుడే నీళ్లు పోయాలి.రాత్రి వేళల్లో కూడా మొక్కలకు నీళ్లు పోయకూడదు. అలా చేస్తే హానికారక ఫంగ్‌సలు, క్రిమి కీటకాలు చేరి మొక్కలకు నష్టం కలిగిస్తాయి.వర్షాకాలంలో అయితే రోజూ కాకుండా రెండు రోజులకు ఒకసారి నీళ్లు పోస్తే చాలు. శీతాకాలంలో మట్టిని గమనించి అవసరం మేరకు ఉదయమే నీటిని చిలకరించాలి.కొన్ని మొక్కలకు నీళ్లు ఎక్కువగా అవసరమవుతాయి. కొన్నింటికి మట్టి తేమగా ఉంటే చాలు. వాటి స్వభావం గురించి పూర్తిగా తెలుసుకుని ఆ ప్రకారమే నీళ్లు అందిస్తే మొక్కలు ఏపుగా పెరుగుతాయి.

# ఆ బాధ నుంచి బయటపడితే..
# బ్రేకప్ అయినా బేఫికర్‌గా బతికేయొచ్చు!



ప్రేమలో ఉన్నప్పుడు.. సమయమంతా సంతోషంగా సాగిపోతుంది. చాటింగులు-డేటింగులు, ముద్దులు-ముచ్చట్లు, సినిమాలు-షికార్లు అంటూ.. ఆకాశమే హద్దుగా పరుగులు పెడుతుంది. మరి బ్రేకప్ అయితే.. కాలం ఒక్కసారిగా ఆగిపోతుంది. మనసు ముక్కలై.. కుంగుబాటు ఆవహిస్తుంది. అయితే, ఆ బాధ నుంచి బయటపడితే.. తర్వాతి జీవితం మరింత మధురంగా ఉంటుంది. బ్రేకప్ అయినా.. బేఫికర్‌గా బతికే ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది.

కొందరంతే.. భాగస్వామిని ఆంక్షల వలలో బంధిస్తారు. మీ పార్ట్‌నర్ కూడా అంతేనా! అయితే, మీకు బ్రేకప్‌తో స్వాతంత్ర్యం వచ్చేసినట్టే! అప్పటివరకూ మీ భాగస్వామికి నచ్చినట్టుగానే నడుచుకొని ఉంటారు. ఇక వారి ఇష్టాయిష్టాలతో పనిలేదు. స్వేచ్ఛగా జీవించే అవకాశం దొరుకుతుంది. ఏ విషయంలోనైనా సొంత నిర్ణయాలు తీసుకుంటారు.

భాగస్వామితో విడిపోయినప్పుడు కొందరు ఒంటరిగా ఉండిపోతారు. ఎవ్వరినీ కలవరు.. మాట్లాడరు. అలాంటి సమయంలోనే వారిలో 'సెల్ఫ్ లవ్' పెరుగుతుంది. అంటే.. వారిపై వారికే ప్రేమ పుడుతుంది. జీవితంలో మరింతగా ఎదగాలన్న ఆకాంక్ష, తనను వదిలేసిన వ్యక్తికి తానేంటో చూపించాలన్న కసి మొదలవుతుంది. ఇలాంటి సమయంలో ఏదైనా లక్ష్యాన్ని ఎంచుకుని ప్రయత్నిస్తే.. తప్పకుండా విజయం సాధిస్తారు.

అందుకే.. బ్రేకప్ అయ్యిందని బాధలో మునిగిపోకండి. గోడకు కొట్టిన బంతిలా.. తిరిగి పుంజుకోండి. బంగారంలాంటి భవిష్యత్తును నిర్మించుకోండి.




## ఒడుదుడుకుల్లోనూ లాభాలొచ్చాయ్..

**ముంబై-నవభూమి:** స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వారాంతం ట్రేడింగ్‌లో ఆద్యంతం తీవ్ర ఊగిసలాటలకు లోనైనప్పటికీ, చివర్లో బ్యాంకింగ్ సహా ఇతర బ్లూచిప్ షేర్లలో కొనుగోళ్లతో లాభాల్లో ముగిశాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 193.42 పాయింట్ల వృద్ధితో 83,432.89 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 83,477.86 వద్ద గరిష్ఠాన్ని, 83,015.83 వద్ద కనిష్ఠ స్థాయిని నమోదు చేసిన సూచీ.. రోజంతా 462 పాయింట్ల శ్రేణిలో ఊగిసలాడింది. నిఫ్టీ విషయానికొస్తే, 55.70 పాయింట్ల లాభం తో



25,461 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 20 రాణించగా.. బజాజ్ ఫైనాన్స్ 1.60 శాతం పెరిగి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. జేన్ స్ట్రీట్ వివాదం నేపథ్యంలో స్టాక్ బ్రోకింగ్, ఎక్స్ఛేంజ్‌లు, డిపాజిటరీ సంస్థల షేర్లు నష్టాల్లో ముగిశాయి. బ్రోకరేజీ సేవల కంపెనీల్లో నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ స్టాక్ 11.26 శాతం క్షీణించగా.. ఏంజిల్ వన్ 5.94 శాతం నష్టపోయింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ బీఎస్ఈ షేరు సైతం 6.42 శాతం పతనమైంది. సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సీడీఎస్ఎల్) స్టాక్ 2.29 శాతం నష్టపోయింది.

## పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్.. తగ్గిన బంగారం ధరలు..



**న్యూదిల్లీ-నవభూమి:** భారత స్త్రీలకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎంత బంగారం ఉన్నా.. ఇంకా కావాలనే అంటారు. ఇక, శుభకార్యాల్లో కూడా బంగారం కీలక పాత్ర పోషిస్తూ ఉంటుంది. జనం పెట్టుబడులకు కూడా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటు చేసుకున్న పరిణామాలతో గత కొద్ది రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోయాయి. నేడు మాత్రం బంగారం కొనాలనుకునే వారికి ఊరట లభించింది. బంగారం ధరలు తగ్గాయి. హైదరాబాద్‌లో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,730 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,500 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,050 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,720 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,490 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,050 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

వెండి ధరలు..మొన్నటి వరకు బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత పెరుగుతూ పోయాయి. కానీ, ఈ రోజు వెండి ధరలు కూడా తగ్గాయి. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 12,000 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,20,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 11,990 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,19,900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## వచ్చే రెండేళ్లలోరూ.75 కోట్ల పెట్టుబడులు




**న్యూదిల్లీ-నవభూమి:** వచ్చే రెండేళ్లలో తెలంగాణలో రూ.75 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు పీవీఆర్ ఐనాక్స్ ప్రకటించింది. శుక్రవారం నాడిక్కడ హఫీజ్ పేట్‌లో సరికొత్త 4 స్క్రీన్స్ మల్టీప్లెక్స్ థియేటర్‌ను ప్రారంభించిన సందర్భంగా కంపెనీ సీఓఓ రోహన్ సాబ్లే మాట్లాడుతూ.. కార్యకలాపాల విస్తరణలో భాగంగా రానున్న రెండేళ్లలో ప్రతిపాదిత పెట్టుబడులతో మరో ఐదు మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మల్టీప్లెక్స్‌తో 20 కొత్త స్క్రీన్స్ అందుబాటులోకి రానున్నాయన్నారు. అంతేకాకుండా కొత్తగా 400 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దీంతో తెలంగాణలో మొత్తం ఉద్యోగాల సంఖ్య 1,700కు చేరుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం దక్షిణాది రీజియన్‌లో పీవీఆర్ ఐనాక్స్ 565 స్క్రీన్స్‌ను నిర్వహిస్తుండగా అందులో 106 స్క్రీన్స్ హైదరాబాద్‌లోనే ఉన్నాయన్నారు.


## డెట్ కన్సాలిడేషన్ -

### లోన్ రీస్ట్రక్చరింగ్ వీటిలో ఏది మంచిది..




**న్యూదిల్లీ-నవభూమి:** ప్రస్తుతం భారత్‌లో లక్షలాది మంది మధ్య తరగతి కుటుంబాలు అధిక రుణభారంతో ఇబ్బంది పడుతున్నాయి. ఖర్చులు పెరగడం, ఉద్యోగ భద్రత లేకపోవడం, క్రెడిట్ సులభంగా లభించడం వంటి అనేక అంశాల వల్ల చాలా మంది నెలకు ఒకటి కంటే ఎక్కువ EMIలు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో రుణాలను తీర్చలేక డిఫాల్ట్ అవుతున్నారు కూడా.ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ప్రకారం 2024లో క్రెడిట్ కార్డులపై నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్28 శాతం పెరిగి రూ. 6,742 కోట్లకు చేరింది. ఇలాంటి పరిస్థితుల్లో రెండు ప్రధాన ఆర్థిక వ్యూహాలను పాటించడం ద్వారా ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వాటిలో ఒకటి డెట్ కన్సాలిడేషన్ రెండోది లోన్ రీస్ట్రక్చరింగ్ ఇవి రెండూ రుణ భారం తగ్గించేందుకు ఉపయోగపడ తాయి. అది ఎలా అనేది ఇక్కడ తెలుసుకుందాం.డెట్ కన్సాలిడేషన్ అనేది మీరు తీసుకున్న వివిధ రకాల రుణాలను ఒకే రుణంగా కలిపుకునే ప్రక్రియ. ఉదాహరణకు క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్లు, ఇతర చిన్న రుణాలు కలిపి ఒక పెద్ద లోన్ తీసుకుని వాటన్నింటినీ క్లియర్ చేస్తారు. తద్వారా మిగతా అన్ని %జువీ×%లు తొలగిపోయి ఒక్కటి మాత్రమే ఉండటం వల్ల మీకు గందరగోళం తక్కువగా ఉంటుంది. ఈ విధంగా తీసుకునే కొత్త లోన్ చాలా సందర్భాల్లో తక్కువ వడ్డీ రేటుతో లేదా ఎక్కువ కాలపరిమితితో ఉంటుంది.

## కారును అమ్మకుండానే ఇలా లోన్ తీసుకోండి..




**న్యూదిల్లీ-నవభూమి:** జీవితంలో అప్పుడప్పుడు ఊహించని ఆర్థిక సమస్యలు, అత్యవసర పరిస్థితులు వస్తుంటాయి. అలాంటి సమయంలో చాలామంది తమ ఆస్తులను, ప్రధానంగా కారును అమ్మి డబ్బు సమకూర్చుకోవాలని ఆలోచిస్తారు. కానీ, కారును అమ్మకుండానే దానిని ఉపయోగించి అప్పు తీసుకోవచ్చు. అవును మీరు చదివింది నిజమే. మీ కారు మీకు ఆర్థిక సహాయం అందించగల సాధనంగా మారుతుంది.వ్యక్తిగత రుణాల కంటే..కారు అనేది కాలక్రమేణా విలువ తగ్గే ఆస్తి అయినప్పటికీ, అత్యవసర సమయంలో ఇది మీకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దేశంలో అనేక బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు కారును తాకట్టుగా ఉంచి అప్పులను అందిస్తాయి. ఇది సెక్యూర్డ్ లోన్ కాబట్టి, సాధారణ వ్యక్తిగత రుణాల కంటే త్వరగా లభిస్తుంది.కానీ మీ కారుతో అప్పు తీసుకోవాలంటే కొన్ని షరతులు పాటించాల్సి ఉంటుంది. సాధారణంగా కారు మీ పేరుపై నమోదై పని చేస్తూ ఉండాలి. అలాగే దాని రుణం పూర్తిగా తీర్చి ఉండాలి. వాణిజ్య వాహనాలు, ఉత్పత్తి ఆగిపోయిన కార్లు లేదా వివాదంలో ఉన్న వాహనాలు అప్పుకు అర్హత పొందవు. ఉదాహరణకు యాక్సిస్ బ్యాంక్, మహీంద్రా ఫైనాన్స్ వంటివి 10 సంవత్సరాల వరకూ పాత కార్లను అంగీకరిస్తాయి. అయితే బ్యాంక్ 12 సంవత్సరాల వరకు అనుమతిస్తుంది.

# 2ఏళ్లలో రూ. 36,671 కోట్ల అక్రమార్జన




**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన జేన్ స్ట్రీట్ గ్రూప్ మన మార్కెట్ వ్యవస్థను తెలివిగా బురిడీ కొట్టించి వేల కోట్ల రూపాయలు అక్రమంగా ఆర్జించిందని క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గుర్తించింది. అందుకుగాను, జేన్ స్ట్రీట్ గ్రూప్‌ను సెక్యూరిటీ మార్కెట్ నుంచి నిషేధించిన సెబీ.. రూ.4,843 కోట్ల అక్రమ లాభాలను తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఇప్పటివరకు మార్కెట్ సంస్థ నుంచి సెబీ జప్తు చేసుకోనున్న అతిపెద్ద మొత్తమిదే.అధిక లావాదేవీలు జరిగే బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ సూచీల స్థాయిలను కృత్రిమంగా పెంచడం లేదా తగ్గించడం ద్వారా జేన్ స్ట్రీట్ గ్రూప్ ఈ భారీ మోసానికి పాల్పడిందని సెబీ గుర్తించింది. ప్రధానంగా ఈ రెండు సూచీ ఆప్షన్స్ ట్రేడింగ్ ద్వారా రూ.36,671 కోట్లు పోగేసింది. 2023 జనవరి నుంచి 2025 మార్చి మధ్య కాలంలో డెరివేటివ్ కాంట్రాక్టులకు సంబంధించి 21 ఎక్స్‌పైరీ (గడువు) తేదీల్లో ఈ గ్రూప్ తన చేతివాటాన్ని ప్రదర్శించిందని నియంత్రణ మండలి దర్యాప్తులో వెల్లడైంది. ఆ గడువు తేదీల్లో సూచీల గమనాన్ని ప్రభావితం చేసి ఆప్షన్స్ మార్కెట్లో పొజిషన్ల ద్వారా భారీగా గడించేందుకు ఈ గ్రూప్ కంపెనీలు క్యాష్, ఫ్యూచర్స్ మార్కెట్లో భారీ ఎత్తున లావాదేవీలు నెరిపాయంటోంది. ఇందుకోసం జేన్ స్ట్రీట్ రెండు వ్యూహాలను ఎంచుకుంది. 1. ఇంట్రాడే ఇండెక్స్ మ్యానిపులేషన్ స్ట్రాటజీ. 2. మార్కింగ్ ది క్లోజింగ్ స్ట్రాటజీ.

**ఇంట్రాడే ఇండెక్స్ మ్యానిపులేషన్ స్ట్రాటజీ**

ఉదయం సెషన్‌లో బ్యాంక్ నిఫ్టీ సూచీ నమోదిత షేర్లు, వాటి ఫ్యూచర్స్‌లో పెద్దఎత్తున కొనుగోళ్లు జరపడం ద్వారా కృత్రిమంగా వాటి ధరలతోపాటు వాటికి గిరాకీ పెంచడం. ఉద యం కొనుగోలు చేసిన షేర్లు, ఫ్యూచర్స్‌లో మధ్యాహ్నం సెషన్ నుంచి ఉన్నఫళంగా అమ్మకాలకు పాల్పడటం ద్వారా వాటి ధరలను ఒక్కసారిగా తగ్గించడం చేసింది. తద్వారా జేన్ స్ట్రీట్ అప్పటికే తీసుకున్న ఇండెక్స్ ఆప్షన్స్ పొజిషన్ల ద్వారా భారీగా లాభం గడించింది.

**మార్కింగ్ ది క్లోజింగ్ స్ట్రాటజీ**

డెరివేటివ్ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ తేదీ నాడు చివరి రెండు గంటల ట్రేడింగ్‌లో పెద్దఎత్తున కొనుగోలు లేదా విక్రయం ద్వారా సూచీల గమనాన్ని ఒక్కసారిగా మార్చడం ద్వారా జేన్ స్ట్రీట్ షార్ట్ కాల్ లేదా లాంగ్ పుట్ పొజిషన్ల ద్వారా లబ్ధి పొందినట్లు సెబీ గుర్తించింది.

**ఇండెక్స్ ఆప్షన్స్‌లో రూ.44,358 కోట్ల లాభం**

పై రెండు వ్యూహాలను అనుసరించి జేన్ స్ట్రీట్.. ఇండెక్స్ ఆప్షన్ ట్రేడింగ్ ద్వారా రెండేళ్లకు పైగా కాలంలో రూ.44,358 కోట్లు ఆర్జించింది. ఇంత భారీ స్థాయిలో గడించేందుకు స్టాక్స్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, క్యాష్ మార్కెట్లో రూ.288 కోట్లు నష్టపోవాల్సి వచ్చింది. అంటే, నికరంగా రూ.36,671 కోట్లు గడించింది.

**సెబీ చేపట్టిన చర్యలివి..**

శుక్రవారం జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వుల ప్రకారం.. జేన్‌స్ట్రీట్ గ్రూప్‌నకు చెందిన జేఎస్ఐ (జేన్ స్ట్రీట్ ఇండియా) ఇన్వెస్ట్‌మెంట్స్, జేఎసఐ2 ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ సింగపూర్ పీటీఈ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ ఏషియా ట్రేడింగ్ సంస్థలను సెక్యూరిటీస్ మార్కెట్ లావాదేవీల నుంచి తదుపరి ఆదేశాలిచ్చే వరకు నిషేధం విధించింది. అలాగే, ఈ కంపెనీలపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ నిషేధ కాలంలో జేన్ స్ట్రీట్ కంపెనీలు మన మార్కెట్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా షేర్ల కొనుగోలు, విక్రయాలు లేదా ఇతర కార్యకలాపాలకు నెరిపేందుకు వీలుండదు.

డెరివేటివ్ ట్రేడింగ్‌లో వ్యవస్థాగత అక్రమాలకు పాల్పడటం ద్వారా ఆర్జించిన రూ.4,843.57 కోట్ల అయాచిత లాభాలను తిరిగి చెల్లించాలని ఆదేశం. జేన్ స్ట్రీట్ ఈ మొత్తాన్ని సెబీ ఎస్క్రో ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. అప్పటివరకు కంపెనీలు భారత్‌లోని తమ ఆస్తులను విక్రయించేందుకు కూడా వీల్లేకుండా సెబీ ఆంక్షలు విధించింది.

జేన్ స్ట్రీట్ కంపెనీల బ్యాంక్ ఖాతాలు, డీమ్యాట్ అకౌంట్లు, కస్టోడియల్ అకౌంట్లను సెబీ స్తంభింపజేసింది. అంటే, సెబీ అనుమతి లేకుండా ఈ ఖాతాల్లోంచి సొమ్ము ఉపసంహరణకు వీలుండదు.

భవిష్యత్‌లో జేన్ స్ట్రీట్ కంపెనీల కార్యకలాపాలను నిశితంగా గమనించాలని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను నియంత్రణ మండలి నిర్దేశించింది.

**ఇలా బయటపడింది..**

మిలీనియం మేనేజ్‌మెంట్‌తో జేన్ స్ట్రీట్ వివాదంపై 2024 ఏప్రిల్‌లో మీడియాలో కథనాలు వచ్చాయి. అనైతిక ట్రేడింగ్ వ్యూహం ద్వారా జేన్ స్ట్రీట్ భారత డెరివేటివ్ మార్కెట్ నుంచి 100 కోట్ల డాలర్లు ఆర్జించిందని మిలీనియం మేనేజ్‌మెంట్ ఆరోపించింది. ఆ కథనం ఆధారంగానే సెబీ జేన్‌స్ట్రీట్ గ్రూప్‌పై దర్యాప్తు ప్రారంభించింది.

**ఒక్కరోజే రూ.735 కోట్ల లాభం**


గత ఏడాది జనవరి 17న జేన్ స్ట్రీట్ ఇంట్రాడేలో సూచీ గతిని ఒక్కసారిగా మార్చడం ద్వారా ఏకంగా రూ.750 కోట్ల లాభం ఆర్జించిందట. దలాల్‌స్ట్రీట్‌లో ఈ గ్రూప్‌నకు ఇదే అతిపెద్ద ఒక్కరోజు లాభమని సెబీ దర్యాప్తులో తేలింది.

4 కంపెనీల ద్వారా భారత్‌లో ట్రేడింగ్ కార్యకలాపాలు అంతర్జాతీయ ట్రేడింగ్ కంపెనీ అయిన జేన్ స్ట్రీట్ గ్రూప్ ఎల్ఎల్‌సీ 2000 సంవత్సరంలో ఏర్పాటైంది. ఆల్గో ట్రేడింగ్, హై ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ సామర్థ్యాలను కలిగి ఉన్న ఈ గ్రూప్‌నకు చెందిన అమెరికా, యూరప్, ఆసియాలోని ఐదు కార్యాలయాల్లో 2,600 మందికి పైగా పనిచేస్తున్నారు. 45 దేశాల్లో ట్రేడింగ్ కార్యకలాపాలు నెరుపుతోందీ గ్రూప్. గ్రూప్‌నకు చెందిన 4 కంపెనీలు భారత మార్కెట్లో ట్రేడింగ్ కార్యకలాపాలు జరుపుతున్నాయి. అందులో జేఎసఐ ఇన్వెస్ట్‌మెంట్స్ ముంబై కేంద్రంగా 2020 డిసెంబరులో ఏర్పాటైంది. జేఎసఐ ఇన్వెస్ట్‌మెంట్స్ అనుబంధ విభాగమైన జేఎస్ఐ2 ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా ముంబై కేంద్రంగా 2024 సెప్టెంబరులో ప్రారంభమైంది. జేన్ స్ట్రీట్ సింగపూర్, జేన్ స్ట్రీట్ ఏషియా సింగపూర్, హాంకాంగ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. మన మార్కెట్లో సెబీ నమోదిత విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ)గా ట్రేడింగ్ సాగిస్తున్నాయి.

**కొనసాగుతున్న సెబీ దర్యాప్తు**

జేన్ స్ట్రీట్‌పై దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సెబీకి ఇప్పటివరకు 18 గడువు రోజుల్లో బ్యాంక్ నిఫ్టీ, 3 గడువు రోజుల్లో నిఫ్టీ సూచీలో గ్రూప్ కంపెనీలు అనైతిక ట్రేడింగ్ కార్యకలాపాలకు పాల్పడినట్లు ఆధారాలు లభించాయి. ఇతర గడువు రోజుల్లో, ఇతర సూచీల్లో, ఇతర ఎక్స్ఛేంజ్‌ల్లోనూ జేన్ స్ట్రీట్ అనైతిక ట్రేడింగ్‌కు పాల్పడిందా అన్న కోణంలోనూ సెబీ దర్యాప్తు సాగించనుందన్నారు. ఇప్పటివరకు గుర్తించిన రెండింటితోపాటు ఇంకేమైనా ట్రేడింగ్ వ్యూహాలను అనుసరించిందా అని కూడా నియంత్రణ మండలి విచారించనుందన్నారు.

## నెలకు రూ.25 వేలు.. 10 ఏళ్లు ఇన్వెస్ట్ చేస్తే ఎంతొస్తుంది?



**ముంబై-నవభూమి:** భవిష్యత్తు అవసరాల కోసం ఎంతో కొంత పెట్టుబడి పెట్టాలని ఆర్థిక నిపుణులు సూచిస్తుంటారు. వచ్చే ఆదాయం ఆధారంగా అందులో కొంత ఇన్వెస్ట్ చేసి మిగిలిన డబ్బులను ఖర్చుల కోసం వెచ్చించాలి. అయితే, పెట్టుబడి పెట్టేందుక ఎన్నో మార్గాలు అందుబాటులో ఉంటాయి. ఏది ఎంచుకోవాలి అనేది కీలకంగా మారుతుంది. భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలు, పెట్టుబడి సామర్థ్యం, రిస్క్ సామర్థ్యం, పెట్టుబడి ఎంత అనే అంశాల ఆధారంగా ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. రిస్క్ తీసుకునే వారు స్టాక్ మార్కెట్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లను ఎంచుకుంటుంటారు. సాంప్రదాయ పొదుపు పథకాలతో పోలిస్తే మ్యూచువల్ ఫండ్స్‌లో హైరిస్క్ ఉన్నా హైరిటర్న్స్ వస్తాయి. అయితే, పూర్తి అవగాహన అవసరం.

ఆర్థిక నిపుణుల ప్రకారం.. పెట్టుబడి పెట్టేందుకు పదేళ్ల కాల వ్యవధి ఉంటుంది కాబట్టి ఈక్విటీ ఆధారిత పెట్టుబడులు మంచి రాబడి ఇస్తుంటాయి. మీరు డైవర్సిఫైడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా మదుపు చేయాలి. సిప్ పెట్టుబడి ద్వారా మీరు నెలకు రూ. 25 వేల చొప్పున 10 సంవత్సరాల పాటు ఇన్వెస్ట్ చేస్తే హైరిటర్న్స్ వస్తాయి. మ్యూచువల్ ఫండ్స్‌లో సగటు వార్షిక రాబడి 12 శాతం మేర వస్తుందని అంచనా వేస్తే 10 సంవత్సరాల్లో రూ. 52.64 లక్షలు అయ్యేందుకు అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం చాలా రకాల ఫండ్స్ సగటున వార్షిక రాబడి 11 శాతం నుంచి 17 శాతం వరకు ఇస్తున్నాయి. సగటు రాబడి 12 శాతం వస్తుందని అనుకుంటే రూ. 25 వేల సిప్ పెట్టుబడితో చేతికి రూ. 52.64 లక్షలు అవుతుంది. అయితే, మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది. మార్కెట్ ఒడుదొడుకులకు లోనవుతుంటాయి. పెట్టుబడి పెట్టాలనుకునే వారు అన్ని వివరాలు ముందే తెలుసుకోవాలి. భవిష్యత్తు అవసరాలు, ఆర్థిక లక్ష్యాలు రిస్క్ సామర్థ్యం ఎంత ఉంది అనేది బేరీజు వేసుకుని సరైన ఫండ్ ఎంచుకోవాలి.

## భారత స్టాక్ మార్కెట్‌లో భారీ కుంభకోణం..జేన్ స్ట్రీట్‌పై సెబీ కఠిన చర్యలు




**ముంబై-నవభూమి:** భారత స్టాక్ మార్కెట్లో 1992 స్కాం గురించి వినే ఉంటారు. అప్పట్లో దాదాపు 5 వేల కోట్లకు పైగా స్కాం జరిగింది. ఈ క్రమంలో తాజాగా భారత స్టాక్ మార్కెట్‌లో మరో స్కాం జరిగినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద క్వాంటిటేటివ్ ట్రేడింగ్ సంస్థల్లో ఒకటైన జేన్ స్ట్రీట్ భారత ఇన్వెస్టర్లను మోసం చేసి మార్కెట్‌ను మానిప్యులేషన్ చేసిందని సెబీ ఆరోపించింది. ఆ క్రమంలో రూ. 36,671 కోట్ల భారీ లాభాలను ఆర్జించిందని సెబీ తెలిపింది. దీంతో ఈ సంస్థను ప్రస్తుతం మార్కెట్ నుంచి నిషేధించారు. జేన్ స్ట్రీట్ అనేది 3,000 మందికి పైగా ఉద్యోగులతో, 45 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఒక గ్లోబల్ ట్రేడింగ్ సంస్థ. గత ఏడాది, భారత మార్కెట్‌లో అత్యంత లాభదాయకమైన ఆప్షన్స్ ట్రేడింగ్ వ్యూహాన్ని రూపొందించినట్లు ఈ సంస్థ గురించి వార్తలు వచ్చాయి. కానీ, ఇప్పుడు ఈ సంస్థపై సెబీ గుర్తించిన అక్రమాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సెబీ దర్యాప్తులో జేన్ స్ట్రీట్ రెండు ప్రధాన వ్యూహాలను ఉపయోగించినట్లు తేలింది.రెండు విధాలుగా..మార్నింగ్ పంప్, ఆఫ్టర్ నూన్ డంప్ వ్యూహం. ఆ క్రమంలో ఉదయం స్టాక్స్, ఫ్యూచర్స్‌ను భారీగా కొనుగోలు చేసి నిఫ్టీ, బ్యాంక్ నిఫ్టీ సూచీలను పెంచేవారు. మధ్యాహ్నం తర్వాత, వాటిని భారీగా విక్రయించేవారు. దీనివల్ల మార్కెట్ బలంగా ఉన్నట్లు సామాన్య ఇన్వెస్టర్లు భావించి పెట్టుబడులు పెట్టేవారు. కానీ చివరకు మార్కెట్ పడిపోవడంతో వారు నష్టపోయేవారు. మరో విధానంలో ఆప్షన్స్ ఎక్స్‌పైరీ రోజుల్లో మానిప్యులేషన్. ఆప్షన్స్ కాంట్రాక్ట్‌ల చివరి రోజున మార్కెట్ ముగిసే సమయంలో భారీ ట్రేడ్‌లు చేసి సూచీలను తమకు అనుకూలంగా మార్చేవారు. దీనివల్ల వారి ఆప్షన్స్ పొజిషన్స్ నుంచి భారీ లాభాలు పొందేవారు.ఈ క్రమంలో జేన్ స్ట్రీట్‌కు సంబంధించిన నాలుగు సంస్థలైన ఇన్వెస్ట్‌మెంట్స్, ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ సింగపూర్ జేన్ స్ట్రీట్ ఆసియా ట్రేడింగ్ భారత మార్కెట్‌లో ట్రేడింగ్ చేయకుండా నిషేధించబడ్డాయి. వీటి బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బు ఉపసంహరణకు కూడా అనుమతి నిషేధించారు. ఫిబ్రవరిలో సెబీ హెచ్చరించినప్పటికీ, జేన్ స్ట్రీట్ ఈ అక్రమ ట్రేడింగ్‌ను కొనసాగించింది. దీంతో సెబీ చర్యలు తీసుకుంది. జేన్ స్ట్రీట్ ఈ ఆరోపణలను ఖండించినప్పటికీ, ఈ కేసు భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద మానిప్యులేషన్ కేసుల్లో ఒకటిగా నిలుస్తోంది.

## సుకన్య సమృద్ధి ఖాతా.. ఇక ఇంట్లోంచే తెరవొచ్చు



**ముంబై-నవభూమి:** ఆడ పిల్లల తల్లిదండ్రులకు గుడ్‌న్యూస్. మీరు మీ పాప పేరుపై సుకన్య సమృద్ధి యోజనలో డిపాజిట్ చేసేందుకు ఇక ఎక్కడికి తిరగాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో కూర్చునే సుకన్య యోజన అకౌంట్ తెరవవచ్చు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్ పీఎన్‌బీ వన్ యాప్‌తో సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ తెరిచేందుకు కొత్త సదుపాయాన్ని తీసుకొచ్చింది. ఈ ఫీచర్ ద్వారా బ్యాంకు ఖాతాదారులు ఇంటి నుంచే సులభంగా సుకన్య యోజన ఖాతా తెరవవచ్చు. ఇకపై బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్‌గా ఉంటుందని బ్యాంక్ తెలిపింది.పది సంవత్సరాల లోపు ఆడ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. విద్య, వివాహ ఖర్చుల కోసం ఆడపిల్లల తల్లిదండ్రులు పొదుపు చేసేందుకు ఈ స్కీమ్ ప్రోత్సహిస్తుంది. ఇందులో ఆకర్షణీయమైన వడ్డీ రేటు 8.2 శాతం అందిస్తోంది. ఇందులో చక్రవడ్డీ లభిస్తుంది. దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పాటు అవుతుంది. అలాగే సెక్షన్ 80సీ ద్వారా పన్ను మినహాయింపు పొందవచ్చు. ఆడ పిల్లలున్న ఉన్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చు.

సుకన్య సమృద్ధి ఖాతాను తెరవడానికి పీఎన్‌బీ వన్ యాప్ తమ మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి.

పీఎన్‌బీ వన్ యాప్‌లోకి తమ వివరాలతో లాగిన్ కావాలి.

మెయిన్ మెనూలో సర్వీసెస్ ఆప్షన్‌లోకి వెళ్లాలి. గవర్నమెంట్ ఇనీషియేటివ్ ఆప్షన్ పై క్లిక్ చేయాలి.

అందులో కనిపించే ఆప్షన్లలో సుకన్య సమృద్ధి ఖాతా ఓపెన్ చేయాలి.

స్క్రీన్‌పై కన్పించే సూచనల ప్రకారం వివరాలు సమర్పించాలి.ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలి.

సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ తెరవడం ఆన్‌లైన్‌లో సాధ్యమవుతుంది. అయితే ఖాతా తెరిచిన తర్వాత, పార్శియల్ విత్ డ్రా, అకౌంట్ క్లోజ్ లేదా ప్రీ క్లోజర్ వంటి కార్యకలాపాలు ఇప్పటికీ బ్యాంక్ బ్రాంచ్‌కి వెళ్లాలి. ఇవన్నీ ఆఫ్‌లైన్ ప్రక్రియ ప్రకారం చేయాల్సి ఉంటుంది.

## క్రెడిట్ కార్డ్ కొత్త రూల్స్.. ఎస్బీఐ కీలక ప్రకటనతో కస్టమర్లపై ఎఫెక్ట్ ఇదే.. 15 నుంచే అమల్లోకి

**ముంబై-నవభూమి:** మీరు ఎస్‌బీఐక్రెడిట్ కార్డులను వినియోగి స్తున్నారా? అయితే మీకోసం ఒక ముఖ్యమైన అలర్ట్! ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ తన క్రెడిట్ కార్డ్ నిబంధనలలో కొన్ని కీలక మార్పులు చేసింది. ఈ కొత్త నియమాలు జులై 15 నుంచి అమలులోకి రానున్నాయి. దీని వల్ల బిల్లు చెల్లింపుల విధానంలో మార్పులు రావడమే కాకుండా, కొన్ని ప్రయోజనాల్లోనూ కోత పడనుంది. ఈ మార్పులు మీ ఆర్థిక ప్రణాళికపై ప్రభావం చూపించే అవకాశం ఉంది, కాబట్టి వాటి గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడం తప్పనిసరి.మారనున్న కనీస చెల్లింపు మొత్తం లెక్క..క్రెడిట్ కార్డ్ వినియోగదారుల్లో చాలా మంది ఆలస్య రుసుములను తప్పించుకునేందుకు, బిల్లులో కొంత మొత్తాన్ని మాత్రమే చెల్లిస్తుంటారు. దీన్నే కనీస చెల్లింపు మొత్తం అంటారు. అయితే, జులై 15 నుంచి ఈ కనీస మొత్తం లెక్కించే విధానం పూర్తిగా మారనుంది. ఇకపై కనీస చెల్లింపు మొత్తాన్ని లెక్కించేటప్పుడు, జీఎస్టీ ఈఎంఐలు ఫీజులు , ఇతర ఛార్జీలతో పాటు, మిగతా అవుట్‌స్టాండింగ్ బ్యాలెన్స్‌పై అదనంగా 2 శాతం మొత్తాన్ని కూడా కలపనున్నారు.దీని అర్థం, మీరు చెల్లించాల్సిన కనీస మొత్తం గతంలో కంటే ఎక్కువగా ఉంటుంది. మీరు పెరిగిన ఈ మొత్తాన్ని చెల్లించకపోతే, మీ బకాయిలు మరింత పెరుగుతాయి. దీని వల్ల మీరు చెల్లించాల్సిన వడ్డీ భారం గణనీయంగా పెరుగుతుంది. కాబట్టి, ఈ కొత్త నిబంధనపై జాగ్రత్త వహించడం తప్పనిసరి.చెల్లింపు సర్దుబాటు విధానంలో మార్పులు..కార్డు వినియోగదారులు చేసే చెల్లింపు మొత్తాన్ని బ్యాంక్ సర్దుబాటు చేసే విధానం కూడా జులై 15 నుంచి మారనుంది. ఈ కొత్త విధానం ప్రకారం.. ఇక నుంచి మీరు చేసే ఏ చెల్లిం పులైనా, మొదట జీఎస్టీ కింద జమ అవుతాయి. ఆ తర్వాత, ఈఎంఐ బకాయిలు సర్దుబాటు చేస్తారు. అనంతరం, ఛార్జీలు, ఫైనాన్స్ ఛార్జీలు, బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ కింద చెల్లింపులు జరుగుతాయి. చివరగా, రిటైల్ షాపింగ్ కోసం చేసిన ఖర్చులు లేదా నగదు విత్‌డ్రా చేసుకున్న మొత్తానికి సర్దుబాటు చేస్తారు.దీని అర్థం ఏమిటంటే, మీరు ఛార్జీలు గానీ, వడ్డీ గానీ చెల్లించకుండా ఉన్నట్లయితే, ముందుగా మీరు చేసే చెల్లింపుల్లో నుంచి వాటిని కట్ చేసుకుంటారు. అప్పుడు మీరు బిల్లులో కొంత మొత్తమే చెల్లించినట్లయితే, మీపై అదనంగా వడ్డీ భారం పడుతుంది. ఇది మీ ఆర్థిక ప్రణాళికను ప్రభావితం చేయగలదు కాబట్టి, సకాలంలో పూర్తి బిల్లును చెల్లించడం శ్రేయస్కరం.ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల్లో రానున్న మరో పెద్ద మార్పు ఆగస్టు 11 నుంచి అమల్లోకి రానుంది. ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులపై అందించే కాంప్లిమెంటరీ ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ఎస్‌బీఐ ఎత్తివేయనుంది. ప్రస్తుతం కొన్ని కార్డులపై ఈ బీమా రూ. 50 లక్షల నుంచి రూ. 1 కోటి వరకు ఉండగా, త్వరలోనే దీన్ని బ్యాంక్ నిలిపివేయనుంది.ఈ సదుపాయాన్ని ఎత్తివేయనున్న కార్డుల జాబితాలో యూకో బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్ ,పీఎస్‌బీ ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, కేవీబీ ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, కేవీబీ ఎస్‌బీఐ సిగ్నేచర్ కార్డ్, అలహాబాద్ బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, యూకో బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్, పీఎస్‌బీ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్, సౌత్ ఇండియన్ బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్ , కర్ణాటక బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్ ఉన్నాయి.

## హెల్త్‌కేర్ రంగం కోసం నియంత్రణ మండలి

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రైవేట్ ఆస్పత్రుల దందాలకు చెక్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం మార్కెట్ నియంత్రణ మండలి సెబీ, బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి ఐఆర్‌డీఏఐ, టెలికాం నియంత్రణ మండలి ట్రాయ్ తరహాలోనే హెల్త్‌కేర్ రంగం కోసం స్వతంత్రంగా పనిచేసే ఒక రెగ్యులేటరీ సంస్థను ఏర్పాటు చేసేందుకు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ (జీఐసీ), ఐఆర్‌డీఏఐ.. ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాయని జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండీ రామస్వామి నారాయణన్ వెల్లడించారు. ఈ రెగ్యులేటరీ సంస్థ అమల్లోకి వస్తే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య బీమా ఉన్న పేషెంట్ల నుంచి వసూలు చేసే విచక్షణాపూరిత భారీ బిల్లులకు చెక్ పడుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరైనా ఏదైనా అనారోగ్య సమస్యతో హాస్పిటల్‌కు వెళితే, ఆస్పత్రి ఉద్యోగులు అడిగే మొదటి ప్రశ్న 'మీకు ఆరోగ్య బీమా పాలసీ ఉందా? అని.. ఉంది అంటే ఇక వారి పంట పండినట్టే. సమస్య చిన్నదైనా వారి నుంచి నగదు చెల్లింపు రోగి కంటే రెండు మూడు రెట్లు ఎక్కువ బిల్లు చేసి పంపిస్తున్నారని రామస్వామి అన్నారు. అన్ని ఆస్పత్రులు కాకపోయినా, ఎక్కువ ఆస్పత్రుల్లో జరుగుతున్న దందా ఇదే. ఈ క్లెయిమ్‌లు చెల్లించలేక బీమా కంపెనీలు కిందా మీద పడుతున్నాయి. దీంతో ఆ భారాన్ని తట్టుకునేందుకు ప్రీమియం రేట్లు పెంచేసి, ఆ మొత్తాన్ని పాలసీదారుడి నుంచే బీమా కంపెనీలు వసూలు చేస్తున్నాయి. ఇది అటు బీమా కంపెనీలకు, ఇటు పాలసీదారులకు ఇద్దరికీ భారంగానే మారుతోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | ఆదివారం | 06 । జులై । 2025

# ఫిష్ వెంకట్‌కి ప్రభాస్ ఆర్థిక సాయంలో వాస్తవం!



టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ తీవ్ర అనారోగ్యంతో ఐసియు-వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడని కథనాలొచ్చాయి. అతడి కుమార్తె, కుటుంబ సభ్యులు ఇంతకుముందు సహాయం కోసం అర్థించారు. ఫిష్ వెంకట్ కి కిడ్నీ సంబంధిత సమస్యలకు చికిత్స జరుగుతోందని అయితే దీనికి 50లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు సూచించినట్టు వెల్లడించారు. అంతేకాదు కిడ్నీని వేరొక ధాత నుంచి సేకరించాల్సి ఉంది. అయితే కుటుంబ సభ్యులు ఎంతగా అభ్యర్థించినా సినీపరిశ్రమ నుంచి ఆర్థిక సాయానికి ఎవరూ స్పందించలేదని కూడా వారు ఆందోళన చెందినట్టు కథనాలొచ్చాయి. ఒక్కో సాంగ్ కు మూడు రిఫరెన్సులు అయితే ఈ ప్రచారం ఇలా ఉండగానే మరో కొత్త ప్రచారం ఇండస్ట్రీలో హీట్ పుట్టించింది. ఫిష్ వెంకట్ కిడ్నీ మార్పిడి చికిత్స కోసం ప్రభాస్ 50లక్షలు సాయం చేసారని స్థానిక మీడియాలతో పాటు, జాతీయ స్థాయిలో మీడియాలన్నీ అత్యుత్సాహంగా కవర్ చేసాయి. అయితే ఇప్పటికే ప్రభాస్ 50 లక్షల ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబానికి అందించారా? అంటే ఇంకా ఏ సాయం అందలేదని తెలుస్తోంది. ఫిష్ వెంకట్‌కి ఆర్థిక సాయం అందిస్తామంటూ ప్రభాస్ అసిస్టెంట్ నుంచి కాల్ వచ్చిందని, అయితే కిడ్నీ ధాత దొరికిన తర్వాత సంప్రదించాల్సిందిగా వారు చెప్పినట్టు కథనాలొచ్చాయి. అయితే ఫిష్ వెంకట్‌కి సాయం చేసేందుకు గబ్బర్ సింగ్ గ్యాంగ్(సహనటులు) మాత్రమే ముందుకు వచ్చారని, పరిశ్రమ నుంచి ఇతరులు ఎవరూ ఎలాంటి సాయానికి ముందుకు రాలేదని ఒక సెక్షన్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

నవచిత్ర



# ఆన్ లైన్‌లో అయినా నాకేం పర్వాలేదన్నాడు!



బాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ అంశం నిత్యం చర్చకొచ్చేది. లైంగిక వేధింపులపై చాలా మంది నటీమణులు బహిరంగంగానే మాట్లాడారు. దీనిపై మీటూ ఉద్యమానికి తెర తీసారు. ఆ తర్వాత ఇతర పరిశ్రమల్లో కూడా ఇలాంటి బాగోతాలెన్నో బయటకొచ్చాయి. ఆ మధ్య మాలీవుడ్ కూడా ఇలాంటి కోరల్లో చిక్కుకుందన్న విషయం దేశ వ్యాప్తంగా ఎంత సంచలనమైందో తెలిసిందే. చెప్పుకొవడానికి చిన్న పరిశ్రమైనా లైంగిక దోపీడీ ఆ స్థాయిలో జరిగిందా? అని దేశమే ఆశ్చర్యపోయింది. ఇలాంటి పరిస్థితులు ఓటీటీలో అవ కాశాల కోసం వస్తోన్న వారికి ఎదురవుతున్నాయని తెలుస్తోంది. తాజాగా నటి హెల్లీషాకు ఓ వెబ్ సిరీస్‌లో అవకాశం రావడంతో వెళ్లి కలిసిందిట. కానీ తాము పెట్టిన కండీషన్లు అన్నింటికి ఒకే అంటేనే ఛాన్స్ లేకపోతే లేదన్నారుట. తాము చెప్పిన ప్రదేశానికి రావాలని అడిగారుట. వచ్చిన తర్వాత తాము చెప్పినట్లు చేయాలన్నారుట. అందుకు ఒకే అయితే ఈ అవకాశం మీదే అని చెప్పారుట. దీంతో విషయం అర్ద మైన హెల్లీ షా ఈ అవకాశం నా కొద్దు మరో నటిని వెతుక్కోమని చెప్పిం దిట. ఒక్కో సాంగ్ కు మూడు రిఫరెన్సులు దీంతో హెల్లీషా కు మరో ఆఫర్ ఇచ్చారుట. మీరు చెప్పిన ప్రదేశానికి రాకపోయినా పర్వా లేదు. తాము చెప్పింది చేస్తే చాలు. అది ఆన్ లైన్ లో అయినా పర్వాలేదన్నారుట. ఆ సమయంలో వాళ్లు అన్న మాటలను నోటితో చెప్పలేకపోతున్నానని వాపోయింది. దీంతో అక్కడ నుంచి వెళ్లిపోయి వాళ్ల కాంటాక్ట్ నెంబర్లన్నీ బ్లాక్ లిస్ట్ లో పెట్టినట్లు తెలిపింది. అవకాశం పేరుతో ఇలాంటి దాడులకు తెగ బడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని మండిపడింది. ప్రస్తుతం హెల్లీ షా గుజరాతీలో దడే అనే సినిమా చేస్తోంది. ఇందులో అమ్మడు గర్భవతి పాత్రలో కనిపించనుంది. హెల్లీ షా హ్యాపీ బర్త్ డే చిత్రంతో బాలీవుడ్‌లో లాంచ్ అయింది. అటుపై అవకాశాలు రాకపోవడంతో గుజరాతీకి వెళ్లిపోయింది. మూడేళ్లగా అక్కడే సినిమాలు చేస్తోంది. రీసెంట్‌గా మళ్లీ బాలీవుడ్‌లో క్యా పలత్ అనే సినిమాలో ఛాన్స్ వచ్చింది. ఇటీవలే ఆ సినిమా షూటింగ్ కూడా పూర్తి చేసింది.

# 'రామాయణ' లక్ష్మణుడి గురించి తెలుసా...?




ఇండియన్ సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో 'రామాయణ' ఒకటి. రాము డిగా బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ నటిస్తుండగా, సీత పాత్రలో సాయి పల్లవి నటిస్తున్న విషయం తెల్సిందే. రెండు పార్ట్‌లుగా రాబోతున్న ఈ సినిమా మొదటి పార్ట్‌ను వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్న విషయం తెల్సిం దే. ఇటీవలే ఈ సినిమా టైటిల్ గ్లిమ్స్‌ను షేర్ చేశారు. నితీష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ బడ్జెట్ సినిమాలో అత్యంత కీలకమైన లక్ష్మణుడి పాత్రను బాలీవుడ్ నటుడు రవి దూబే పోషిస్తున్నాడు. ప్రస్తుతం ఈయన గురించి సోషల్ మీడియాలో ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. రవి దూబే బాలీవుడ్‌లో కాలా షా కాలా సినిమాతో నిర్మాతగా ఎంట్రీ ఇచ్చాడు. అంతుకు ముందు ఈయన బుల్లి తెరపై సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ వస్తున్నాడు. ఈ 41 ఏళ్ల నటుడు 2006లో స్త్రీ తేరీ కహానీ అనే సీరియల్‌లో రవి పాత్రలో నటించి నటుడిగా ప్రస్థానంను మొదలు పెట్టాడు. కెరీర్ ఆరంభం నుంచే బుల్లి తెరపై తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్నాడు. నటుడిగా తన స్థాయిని పెంచుకుంటూ వచ్చిన రవి దూబే బాలీవుడ్‌లోనూ ఆఫర్లు సొంతం చేసుకున్నాడు. బుల్లి తెర నుంచి వెండి తెరపై ఎంట్రీ ఇవ్వాలంటే మంచి పాత్ర కోసం ఎదురు చూశాడు. నటుడిగా తనకు మరింతగా గుర్తింపు తెచ్చి పెట్టే విధంగా లక్ష్మణుడి పాత్రకు ఓకే చెప్పాడు. తిండి తినడానికి కూడా డబ్బుల్లేవన్నారు బుల్లి తెరపై సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈ నటుడు వెండి తెరపై మొదటి సారి లక్ష్మణుడి పాత్రలో కనిపించబోతున్న నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇతడు నిర్మాతగా మంచి విజయాలను సొంతం చేసుకున్నాడు. ఈ మధ్య కాలంలో రవి దూబే ఆస్తుల గురించి కూడా ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ప్రముఖ జాతీయ మీడియా సంస్థ కథనం అనుసారం రవి దూబే, ఆయన భార్య సర్గున్ మెహతాలకు ఏకంగా రూ.150 కోట్ల నికర ఆస్తులు ఉన్నాయట. ఎంటర్‌టైన్మెంట్ రంగంలోనే కాకుండా వీరిద్దరూ వివిధ వ్యాపారాల్లోనూ భాగస్వామ్యులుగా ఉన్నారని బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. దాంతో వీరి ఆస్తులు అనధికారికంగా వెయ్యి కోట్లు ఉంటాయని కూడా కొందరు అంటున్నారు. చిన్మయి భారీ కౌంటర్ ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్ పూర్‌లో జన్మించిన రవి దూబే ఢిల్లీలో పెరిగాడు.

# తనపై వచ్చిన వార్తలని ఖండించిన రకుల్ భర్త.. ఆఫీసుని మళ్లీ నేనే కొనుగోలు చేశా..



బాలీవుడ్ ప్రొడ్యూసర్, నటి రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ తన ఆర్థిక పరిస్థితి గురించి వస్తున్న రూమర్లని ఖండించారు. అతని తాజా చిత్రం 'బడే మియా ఛోటే మియా' బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమవడంతో, జాకీ దివాలా తీశారనే ప్రచారం జోరుగా సాగింది. తినడానికి డబ్బుల్లేవని, జూహులోని తన ఆఫీస్‌ను అమ్మేశారంటూ సోషల్ మీడియాలో వార్తలు షికార్లు చేస్తున్నాయి. ఈ ప్రచారాలపై స్పందించిన జాకీ, నేను దివాలా తీశానని, దేశం వదిలి పారిపోయానని, తినడానికి డబ్బుల్లేవంటూ ప్రచారం చేశారు. ఈ రూమర్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో నాకు తెలియదు. కానీ, నా ఆఫీసును నేను అమ్మినట్టు ప్రచారం జరిగింది. నిజానికి నేను అదే ఆఫీసును మళ్లీ కొనుగోలు చేశాను అని చెప్పారు.'బడే మియా ఛోటే మియా' విషయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలపై జాకీ ఓపెన్‌గా మాట్లాడారు. ఈ సినిమా విషయంలో అలీ అబ్బాస్ జాఫర్‌కి డైరెక్షన్ ఇవ్వడమే ఒక పొరపాటు అని నేను భావిస్తున్నాను అంటూ చెప్పుకొచ్చారు. రూ. 350 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా కేవలం రూ. 102 కోట్లు మాత్రమే వసూలు చేయడం వల్ల, జాకీ ఆర్థికంగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా కోసం తన ఆస్తులు తాకట్టు పెట్టాల్సి వచ్చిందని కూడా ఆయన గతంలో పేర్కొన్నారు.ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్‌లతో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా వంటి ప్రముఖులు నటించినా, చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది.అయితే ఈ పరిస్థితుల్లో ఎవరినీ నిందించాలని అనుకోవడం లేదు. ఇది కూడా జీవితంలో ఓ పాఠమే అని జాకీ స్పష్టం చేశారు. సినిమా వసూళ్ల గురించి గతంలో మాట్లాడిన ఆయన, బాక్సాఫీస్ వద్ద మా చిత్రం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కంటే తక్కువే రాబట్టింది. ఈ క్రమంలో మేము పడిన బాధ ఎవరికీ అర్థం కాదు. ఈ చిత్రాన్ని నిర్మించడానికి మా ఆస్తులను కూడా తాకట్టు పెట్టాం అని చెప్పుకొచ్చారు. అయితే, ఇప్పుడు ఈ విషయాలు చెప్పడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని కూడా జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతోనే సినిమా తీశామని, కానీ ఆ లక్ష్యాన్ని చేరుకోలేకపోయామంటూ చాలా బాధపడ్డారు.

# పవన్ కోసం వెనక్కి తగ్గిన బాలయ్య.. అఖండ-2తో ఎప్పుడు వస్తాడు?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నందమూరి నటసింహం బాలయ్య.. ఇద్దరు ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటులే. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు రాజకీయాలలో యాక్టివ్‌గా ఉన్నారు. అయితే వీరి సినిమాలపై అభిమానుల లో ఏ రేంజ్ ఎక్స్‌పెక్టేషన్స్ ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నందమూరి బాలకృష్ణ నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ అఖండకి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న అఖండ-2 విడుదలపై ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి.ఇంతకముందు ప్లాన్ ప్రకారం ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయాలనుకోగా, ఇప్పుడు వాయిదా వేసే ఆలోచనలో ఉన్నారట బాలయ్య.అందుకు కారణం అదే రోజున పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హై-ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఓజీ కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఇద్దరు మాస్ హీరోల సినిమాల మధ్య బాక్సాఫీస్ క్లాష్ రావడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. పవన్ కళ్యాణ్ సినిమాపై ఉన్న హైప్, ఫ్యాన్స్‌లో నెలకొన్న క్రేజ్ దృష్టిలో పెట్టుకుని బాలయ్య తన అఖండ 2 రిలీజ్‌ను అక్టోబర్ 2 (దసరా సెలవులు)కి వాయిదా వేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ ఇద్దరూ హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ కలిగిన నేతలు, హీరోలు. వారి సినిమాల కోసం ప్రేక్షకులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తుంటారు.అయితే పవన్ కళ్యాణ్ సినిమా కోసం బాలయ్య చేసిన త్యాగం పట్ల కొందరు నెటిజన్స్ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అయితే ఇప్పటివరకు అఖండ 2 రిలీజ్ డేట్ వాయిదాపై అధికారిక ప్రకటన విడుదల కాలేదు. అయితే ఇటీవల పరిస్థితులని బట్టి చూస్తే ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదనే అభిప్రాయం కలుగుతుంది. డైరెక్టర్ సుజీత్ తెరకెక్కిస్తున్న ఓజీ సినిమా టీజర్, పోస్టర్లు భారీ బజ్ సృష్టించిన విషయం తెలిసిందే. ఇందులో పవన్ లుక్, యాక్షన్ ఎలిమెంట్స్‌పై ఫ్యాన్స్‌లో మంచి ఎగ్జైట్‌మెంట్ ఉంది. బాలయ్య ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద పూర్తి స్పేస్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే వెనక్కి తగ్గినట్లు టాక్ వినిపిస్తోంది.

# పూజా హెగ్డేకి అదృష్టం పట్టినట్టేనా..?



బుట్ట బొమ్మ పూజా హెగ్డేకి సౌత్ లో అవకాశాలు లేవు లేవు అనుకుంటూ ఉన్నారు. తెలుగులో ఆమెకు ఆఫర్లు లేవు కానీ అమ్మడికి తమిళంలో మాత్రం వరుస ఛాన్స్ లు వస్తున్నాయి.

పూజా హెగ్డే ప్రస్తుతం దళపతి విజయ్‌తో జన నాయగన్ సినిమా చేస్తుంది. విజయ్ తో ఆల్రెడీ బీస్ట్ సినిమాలో నటించింది పూజా హెగ్దే. మళ్లీ జన నాయగన్ తో ఆ ఛాన్స్ అందుకుంది. విజయ్ సినిమా తర్వాత ధనుష్ నెక్స్ట్ సినిమాలో కూడా బుట్ట బొమ్మ లక్కీ ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది. విఘ్నేష్ రాజా డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ కి జతగా పూజా బేబీ నటిస్తుంది. విజయ్ తో సినిమా ఆ నెక్స్ట్ ధనుష్ తో ఛాన్స్ పూజా హెగ్డేకి కోలీవుడ్ లక్కీగా మారింది. ఇక ఇదే కాదు కాంచన 4 లో కూడా పూజా హెగ్డే చేస్తుంది. అది ఆల్రెడీ సెట్స్ మీద ఉంది. ఆల్రెడీ సూపర్ స్టార్ రజినీకాంత్ చేస్తున్న కూలీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది పూజా హెగ్దే. ఆ సాంగ్ తోనే పూజా క్రేజ్ పెరుగుతుం దని భావిస్తుండగా ఇప్పుడు వరుస అవకా శాలు ఆమెను మరింత చర్చల్లో ఉంచేలా చేసింది. పూజా హెగ్డేకి తప్పకుండా ఈ అవకాశాలు మళ్లీ ఆమె కెరీర్ ని సరైన ట్రాక్ లోకి పెట్టేలా చేస్తాయని చెప్పొచ్చు. తెలుగులో స్టార్ రేంజ్ సంపాధించిన టైంలో తమిళ్ లో పెద్దగా అవకాశాలు రాబట్టలేని తెలుగులో ఛాన్స్ లు రాకపోయినా సరే తమిళ్ లో మాత్రం ఆమె బీభత్సమైన ఫాంలో ఉంది. రీసెంట్ గా అమ్మడు సూర్య హీరోగా నటించిన రెట్రో లో నటించింది. ఆ సినిమాలో పూజా బేబ్ డీ గ్లామర్ లుక్ తో కనిపించింది. ఐతే ఆ సినిమా ఆశించిన ఫలితం అందుకోలేకపోయినా పూజాకి మాత్రం కోలీవుడ్ లో వరుస ఆఫర్లు వచ్చేలా చేస్తున్నాయి. పూజా హెగ్దే గ్లామర్ షో చేస్తే ఆ సినిమాకు చాలా ప్లస్ అవుతుంది. ఐతే స్కిన్ షో తో ఎంతోకాలం కెరీర్ నిలబడదని కనిపెట్టిన పూజా హెగ్దే ఫైనల్ గా నటనా ప్రాధాన్యత ఉన్న సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యింది. ప్రస్తుతం ఆమె చేస్తున్న సినిమాలన్నీ కూడా అదే తరహాలో వస్తున్నట్టు తెలుస్తుంది. ఐతే వీటిలో ఏ సినిమా సూపర్ హిట్ అయినా పూజా హెగ్డేకి తమిళ్‌లో మళ్లీ మళ్లీ అవకాశాలు తెచ్చేలా చేస్తాయని చెప్పొచ్చు.

# డేటింగులు పరిణతితో ఆలోచించేలా చేసాయి: సారా



బోయ్ ఫ్రెండ్‌ని ఎలా ఎంపిక చేసుకోవాలో నేటితరం అమ్మాయిలకు తెలిసింది తక్కువే. అయితే అలాంటి వారికి సారా అలీఖాన్ ఇచ్చిన సలహాలు చాలా రకాలుగా సహకరిస్తాయి. ఇంతకీ సారా ఏం చెప్పింది? అంటే.. తన గతానుభవాల నుంచి అసలు బోయ్ ఫ్రెండ్ ని అమ్మాయిలు ఎలా అర్థం చేసుకోవాలో చక్కగా చెప్పింది. కొంత విరామం తర్వాత అనురాగ్ బసు మెట్రో ఇన్ డినోతో సారా తిరిగి తెరపైకి వచ్చింది. ప్రజాదరణ పొందిన లైఫ్ ఇన్ ఎ మెట్రోకు ఇది సీక్వెల్. ఈ సీక్వెల్ లో సారా నటనకు ప్రశంసలు కురుస్తున్నాయి. తాజా ఇంటర్వ్యూలో తాను ప్రస్తుతం ఒంటరిగా ఉన్నానని సారా చెప్పింది. మోడ్రన్ లవ్ అనేక సమస్యలతో కూడకున్నదని సారా చెప్పింది. నేడు ప్రేమకు కొరత ఉందని కూడా అంది. తన గత సంబంధాలు తనను పరిణతి ఉన్న అమ్మాయిగా తయారు చేసాయని చెప్పింది. అలాగే ప్రేమ భాష గురించి సారా ఆసక్తికరంగా వివరించింది. నిజానికి ప్రేయసి- ప్రియుడు వారి భావాలను వ్యక్తపరిచే విధానం వేరుగా ఉంటుంది. ప్రతి ఒక్కరికి వారి సొంత మార్గాలు ఉంటాయి. మీ ప్రేమ భాష మీ భాగస్వామి సరిపోలకపోవచ్చు. కానీ ఎవరికి వారు తమకు తెలిసిన మార్గంలో తమ వంతు కృషి చేస్తున్నారని అర్థం చేసుకోవాలి అని సారా అన్నారు. అయితే తన పాత బోయ్ ఫ్రెండ్స్ ని పోలి ఉండని వ్యక్తి కోసం వెతుకుతానని సారా చెప్పింది. ఒక్కో సాంగ్ కు మూడు రిఫరెన్సులు భాగస్వాములు ఆర్థికంగా ఖర్చు విషయంలో షేర్ చేసుకోవాలని కూడా సారా తెలిపింది. ఏదైనా డేటింగ్ యాప్‌లలో ఉన్నారా? అని ప్రశ్నించగా, తాను ఎప్పుడూ డేటింగ్ యాప్‌ను ఉపయోగించలేదని కొందరు ఉపయోగించడం బాగానే ఉన్నా కానీ ప్రతిదీ డిజిటల్‌గా మారిన ప్రపంచంలో, భాగస్వామిని కలవడం కూడా డిజిటల్‌గా మారితే అది నాకు సరదా ఇవ్వదు! అని సారా చెప్పింది. సారా చెబుతున్న దానిని బట్టి తనతో డేటింగ్ చేసిన సుశాంత్ సింగ్ రాజ్ పుత్, కార్తీక్ ఆర్యన్ గురించి రాంగ్ సైడ్ చెబుతున్నట్టే అనిపిస్తోంది.

# 25 వేలు కొట్టు..న్యూడ్ వీడియో కాల్ చేస్తా..

అడ్డంగా దొరికిపోయిన స్టార్ హీరోయిన్



ఓ హీరోయిన్ న్యూడ్ కాల్ చేస్తుందనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒక్కో న్యూడ్ కాల్‌కు ఏకంగా రూ.25000 వసూలు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇలా తన అందాలను ఎరగా వేసి,డబ్బులు వసూలు చేస్తోన్న హీరోయిన్ మరెవ్వరో కాదు.. ఖుషీ ముఖర్జీ. తెలుగు ప్రేక్షకులకు ఈ భామ పెద్దగా తెలియకపోవచ్చు.. కానీ, బాలీవుడ్ జనాలకు ఖుషీ ముఖర్జీ సుపరిచితమే. ఖుషీ ముఖర్జీ ఇటీవలే తన డ్రెస్సింగ్ స్టైల్‌తో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఖుషీ ముఖర్జీ ఓ కేఫ్‌కు వెళ్లగా, ఆమె డ్రెసింగ్ చూసి చాలా మంది షాకయ్యారు. లోపల ఇన్నర్స్ లేకుండా, కేవలం టీ-షర్ట్ డ్రెస్ మాత్రమే ధరించి కనిపించింది. ఈ డ్రెస్ పై భాగం వరకు కట్ ఉండటంతో, కారు దిగగానే వీస్తున్న గాలికి డ్రెస్ పైకి లేచి ప్రైవేట్ పార్ట్స్‌ను చేతితో కవర్ చేసుకోవాల్సి వచ్చింది. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, నెటిజన్లు ఆమెను తీవ్రంగా ట్రోల్ చేశారు.

# భారీ ఆధిక్యం దిశగా.. భారత్ లీడ్ 244



**బర్మింగ్‌హామ్-నవభూమి:** ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భారత్ భారీ ఆధిక్యం దిశగా సాగుతున్నది. ఆట మూడో రోజు ఇంగ్లండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులకు ఆలౌట్ చేసిన గిల్ సేన.. 180 పరుగుల భారీ ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్‌ఇండియా.. ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టపోయి 64 రన్స్ చేయడంతో గిల్ సేన ఆధిక్యం 244కు చేరింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ యువ బ్యాటర్లు జెమీ స్మిత్ (207 బంతుల్లో 184 నాటౌట్, 21 ఫోర్లు, 4 సిక్సర్లు), హ్యారీ బ్రూక్ (234 బంతుల్లో 158, 17 ఫోర్లు, 1 సిక్స్) రికార్డుస్థాయిలో త్రిశతక భాగస్వామ్యంతో వీరవిహారం చేసి ఆ జట్టును ఆదుకున్నారు.భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ (6/70) ఆరు వికెట్లతో విజృంభించగా ఆకాశ్ దీప్ (4/88) నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ (28) త్వరగానే నిష్క్రమించినా రాహుల్ (28 నాటౌట్), కరుణ్ (7 నాటౌట్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. నాలుగో రోజు భారత బ్యాటర్లు.. స్టోక్స్ సేన ఎదుట ఏ మేరకు లక్ష్యాన్ని నిర్దేశిస్తారనేదానిపై మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది.84/5.. మూడో రోజు ఉదయం ఆట ఆరంభమయ్యాక ఈ స్థితిలో ఉన్న ఇంగ్లండ్.. రెండు సెషన్ల పూర్తి ఆట ముగిసేసరికి 385/5కి చేరిందంటే అది అద్భుతమే! జీవం లేని బర్మింగ్‌హామ్ పిచ్‌పై యువ బ్యాటర్లు స్మిత్, బ్రూక్ ద్వయం భారత బౌలర్ల సహనానికి పరీక్షపెడుతూ ఏకంగా త్రిశతక భాగస్వామ్యంతో అదరగొట్టింది. మూడో రోజు సిరాజ్ వేసిన రెండో ఓవర్లోనే ఇంగ్లండ్.. వరుస బంతుల్లో రూట్ (22), స్టోక్స్ (0) వికెట్లను కోల్పోయినా ఆ జట్టు దూకుడు ఏమాత్రం తగ్గలేదు. కీలక బ్యాటర్లను ఔట్ చేసిన ఆనందం గిల్ సేనకు ఎంతోసేపు మిగల్లేదు. ఆరో స్థానంలో వచ్చిన స్మిత్.. బ్రూక్‌తో కలిసి భారత బౌలర్లను ఆటాడుకున్నాడు.

# స్టన్నింగ్ క్యాచ్ పట్టిన ప్యాట్ కమ్మిన్స్..



**సెయింట్ జార్జ్-నవభూమి:** ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న రెండో టెస్టులో ప్యాట్ కమ్మిన్స్ అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. రెండో రోజు విండీస్ బ్యాటర్ కేసీ కార్టీని కాటన్ బోల్డ్ చేశాడు. విండీస్ తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 253 రన్స్‌కు ఆలౌట్ అయ్యింది. వెస్టిండీస్ తన ఇన్నింగ్స్ 9వ ఓవర్‌లో కార్టీ వికెట్‌ను కోల్పోయింది. కమ్మిన్స్ బౌలింగ్‌లో కేసీ కార్టీ డిఫెన్స్ షాట్ ఆడాడు. అయితే ఆ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని .. ప్యాడ్స్‌కు తగిలింది. ఆ తర్వాత చాలా ఎత్తుకు ఎగిరింది. ఈ సమయంలోనే కమ్మిన్స్ .. బౌలింగ్ రనప్‌తోనే ముందుకు దూసుకెళ్లాడు. అద్భుతమైన రీతిలో ముందుకు దూకుతూ.. ఆ క్యాచ్‌ను ఒకే చేయితో పట్టేశాడు. ఆ క్యాచ్ చూసి అందరూ స్టన్ అయ్యారు. ఫీల్డ్ అంపైర్లు నిర్ణయాన్ని టీవీ అంపైర్‌కు వదిలేశారు. కొంత సమయం తీసుకున్న టీవీ అంపైర్ ఆ తర్వాత కార్టీ ఔటైనట్లు డిక్లేర్ చేశాడు.

నవక్రీడ

# టచ్ చేయలేని రికార్డులు.. సిరాజ్ అంటే



**న్యూఢిల్లీ-నవభూమి:** మహ్మద్ సిరాజ్.. టీమిండియా పేస్ యూనిట్‌లో కీలక బౌలర్. కొన్నేళ్లుగా భారత జట్టు విజయాల్లో ముఖ్య భూమిక పోషిస్తూ వస్తున్నాడీ హైదరాబాదీ. మూడు ఫార్మాట్లలోనూ టీమ్‌కు తురుపుముక్కగా మారిన సిరాజ్.. గెలుపు కోసం ఏం చేసేందుకైనా వెనుకాడడు. అత్యుత్తమ ప్రదర్శనతో జట్టుకు ఎన్నో విజయాలు అందించినా సిరాజ్‌కు ఎందుకో తోపు పేసర్ అనే గుర్తింపు రావడం లేదు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి వంటి సీనియర్ల నీడలో ఎదుగుతూ వచ్చిన సిరాజ్.. ఇప్పుడు లెక్కలు మార్చే పనిలో పడ్డాడు. ఇంగ్లండ్ టూర్‌ను అందుకోసం వాడుకుంటున్నాడు. టచ్ చేయలేని రికార్డులను సృష్టిస్తూ తాను మామూలోడ్ని కాదని నిరూపిస్తున్నాడు. తిరుగులేని ఫిట్‌నెస్‌తో ఉన్న సిరాజ్.. దాన్ని ఇంగ్లండ్ పర్యటనలో వాడుకుంటున్నాడు. భారీ స్పెల్స్ వేస్తూ ప్రత్యర్థి జట్టును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. అదే సమయంలో బుమ్రా లేకపోయినా పేస్ యూనిట్‌ను తాను నడపగలనని, వికెట్లు తీస్తూ టీమ్‌కు విజయాలు అందించగలనని నిరూపిస్తున్నాడు. అందుకు ఎడ్జ్‌బాస్టన్ టెస్టే ఉదాహరణ. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడుతున్న ఇంగ్లండ్‌ను సైంధవుడిలా అడ్డుకున్నాడు సిరాజ్. 6 వికెట్లతో ప్రత్యర్థి వెన్ను విరిచాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**